



THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Thursday, the 2nd February 1956.

The House met in the Assembly Chamber, Kurnool, at One of the Clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

QUESTIONS AND ANSWERS.

Starred Questions.

Public Relations Officers for each taluk.

266—

*132 Q.—SRI L. LAKSHMANA DAS:—Will the Hon. the Chief Minister be pleased to state—

(*a*) whether the Government have any proposals for appointing Public Relations Officer for each taluk, to function as Liasion Officer between the public and the Government; and

(*b*) if so, the additional expenditure involved?

THE HON. DR. B. GOPALA REDDI:—

(*a*) No, Sir.

(*b*) Does not arise.

SRI L. LAKSHMANA DAS:— అధ్యక్ష, ఈ Public Relation Officer లను appoint చేయడమువల్ల ప్రజలకు చాలా సౌకర్యము కలుగుతుంది. కాబట్టి జిల్లాకు ఒక్కొక్కరినిగాని, తాలూకాకు ఒక్కొక్కరినిగాని appoint చేస్తారా? చేస్తే ఏంత ఖర్చు అవుతుంది?

THE HON. DR. B. GOPALA REDDI:—ఇది చాలా ఖర్చుకు సంబంధించిన విషయము. చాలా అవసరము అయినప్పటికీ ఆర్థిక అభావమువల్ల విరమించుకోవలసివచ్చింది.

SRI L. LAKSHMANA DAS:— ఇప్పుడు ఆర్థికంగా కొంత నష్టం వస్తుందని ఉన్నప్పటికి, ఈ ఆఫీసరులకు ప్రజల వద్దనుంచి వచ్చే petition ల మీద రు 0-12-0, 1-0-0 లు stamp duty పెట్టినప్పుడు ఆ డబ్బు దాంట్లో కలసి వస్తుంది. ప్రజలకు కూడా సౌకర్యముగా ఉంటుంది. ఆ విషయం గమనిస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI:— ప్రజల ఇబ్బందులు గమనించడానికి ప్రత్యేకమైన ఆఫీసరులు లేకుండానే ఇప్పుడు ఉన్నటువంటి తహశీల్దారులు, డిప్యూటి కలెక్టర్లు, కలెక్టర్లు ఇవన్నీ గమనించవలసిందని కావలయునంటే ఉత్తరువులు జారీ చేస్తాము. ఇప్పటికి చేస్తూనే వున్నాము.

SRI CH. SUBBARAYUDU:—Experimental గా 1, 2 జిల్లాల్లో అయినా ప్రయత్నించుతారా?

THE HON. DR. B. GOPALA REDDI:— Experimental గా ఐనప్పటికి డబ్బు ఖర్చు అవుతుంది.

SRI C. P. THIMMA REDDI:— అధ్యక్ష, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఎప్పుడుకూడా ధర్మ సంస్థలు ఉండేవి. ఎక్కువ ఆధ్యాత్మికం ఉన్నవారు అందులో జోక్యము కల్గించుకుంటూ ఉండే సంస్థలు ఏవైనా ఉంటే వాటికి ప్రభుత్వము ఎక్కువ అవకాశం ఇస్తుందా?

THE HON. DR. B. GOPALA REDDI:— ఈ ధర్మ సంస్థలు అన్నీ చూడడానికి Honorary Director గా మన తిమ్మారెడ్డి గారిని appoint చేయడానికి మాకు అభ్యంతరము లేదు. వారు దీనిని అంగీకరించి శ్రద్ధగా తాలూకాలు, జిల్లాలు తిరిగి ధర్మ సంస్థలు అన్నీ పునరుద్ధరింపజేస్తే మాకు చాలా సంతోషము.

SRI B. SANKARAYYA:— అధ్యక్ష, జాతీయ విస్తరణ కేంద్రాలు పెట్టినచోట ఈ విధమైన relations కు అవకాశము ఉన్నది. దాని క్రింద ఎట్లాగో ఖర్చు పెడుతున్నారు. వచ్చే 5 సంవత్సరములలో ప్రభుత్వం వీటిని ఏట్లాగో తీసుకుంటుంది. కాబట్టి ఆ విధంగా ఆలోచిస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI:— వికాస కేంద్రాలు వచ్చేటప్పుడు వాటితోపాటు ఈ Public Relation Officers వుంటారు. అది లేనిచోట ఇప్పుడు పెట్టడానికి వీలులేదు.

SRI P. SREERAMULU:—ప్రతి దానికి ఆర్థిక అభావము ఉన్నదని చెప్పే ప్రభుత్వ స్వభావము ఎప్పుడు మారుతుంది?

2nd February 1956]

THE HON. DR. B. GOPALA REDDI:— బడ్జెటు లోటు లేన ప్పుడు.

Bifurcating the Krishna Eastern (Public Works Department) Division.

267—

* 248 *Q.*—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(*a*) whether the Government propose to bifurcate the Krishna Eastern Division (Public Works Department) into two divisions; and

(*b*) if not, why not ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(*a*) The answer is in the negative.

లేదు.

(*b*) The need for such bifurcation has not arisen.

. అట్లు విభజించుట అవసరమని ఎంచలేదు.

SRI V. VISWESWARA RAO:– అధ్యక్ష, ఈ Krishna Eastern division లో ఆనాటికానాడు పని ఎక్కువ అయిపోతోంది. అది చాలా పెద్ద division. దాంట్లో ఎల్లప్పుడు 40, 50 వేల petitions రావడము వాటిని పరిశీలించాల్సిన అవసరము ఏర్పడుతున్నదని కూడా తెలుస్తున్నది. ఇవన్నీ చూస్తే పని వెంటనే కావలసిన అవసరము ఉన్నదని చెప్పి దానిని bifurcate చేయడముగాని లేకపోతే ఒక sub-division ను ఇంకో sub-division లోకి మార్చడం అవసరము అని చెప్పి, అనేక పర్యాయాలు అభిప్రాయ పడటముకూడా జరుగుతున్నది. దానిని పరిశీలిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— అ ్డ పని ఎక్కువగా ఉంటుంది, చాలా కష్టంగా ఉన్నది అని మాకు ఉద్యోగస్తులనుండి reports ఏమీ రాలేదు. ఉన్న పని సక్రమంగానే చేయగలిగినంతవరకు చేస్తున్నారు. అలాంటి ఇబ్బందులు ఉద్యోగస్తులలో కలిగినాయని వారు చెబితే పరిశీలిస్తాము.

[2nd February 1956

Upgrading of Jaggayyahpet sub-taluk into a separate taluk.

268—

*256 Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) whether the Government are considering the proposal of upgrading Jaggayyahpet sub-taluk (in Krishna district) into a separate taluk with a sub-treasury; and

(b) if so when?

THE HON. SRI K. CHANDRAMOULI:—

(a) and (b) The Government have already issued orders upgrading the Jaggayyapeta sub-taluk into a separate taluk with a sub-treasury. The necessary formalities involved in giving effect to these orders are being observed now and the changes may take effect soon.

Malaria zones in Anantapur district.

269—

*30 Q.—SRI N. C. SESHADRI:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) the number of taluks in Anantapur district which are declared as malarial zones with their names;

(b) whether the Government are aware of the fact that Rayadrug taluk is a malarial area; and

(c) if so, why it is not declared as such?

THE HON. SRI K. VENKATA RAO:—

(a) Kadiri and Kalyandrug taluks in Anantapur district have been declared as malarial zones.

(b) and (c) Rayadrug taluk has not been declared as a malarial zone since the

malarial surveys previously conducted revealed that the area is not endemic for malaria.

(అ) అనంతపురం జిల్లాలో ఉన్న కదిరి, కళ్యాణదుర్గం తాలూకాలు మలేరియా ప్రదేశాలక్రింద ప్రచురించబడ్డాయి.

(అ) (ఇ) ఇదివరకు ఆ ప్రదేశంలో జరిగినటువంటి మలేరియా సర్వేలో ఆ ప్రదేశంలో హెచ్చుగా మలేరియా లేదని చెప్పడంవల్ల. రాయదుర్గం తాలూకా అలా ప్రచురించబడి ఉండలేదు.

Installed capacity of electric power in the State.

270—

*474 Q.—SRI N. C. SESHADRI:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(*a*) the total installed capacity of electric power in the Andhra State as on 31st March; and

(*b*) the actual power generated during the year ending 31st March 1955 through (1) Diesel power, (2) Hydro-power and (3) Thermal power?

THE HON. SRI G. LATCHANNA:—

(*a*) 43,245 KW. (కిలోవాట్లు)

(*b*) (1) Diesel Power—10.749 million of units.

(2) Hydro Power—Nil.

(3) Thermal Power—97.520 million of units.

1. డీశల్ పవర్—10.749 మిలియన్ల యూనిట్లు.
2. హైడ్రో పవర్—ఏమీలేదు.
3. థర్మల్ పవర్—97·520 మిలియన్ల యూనిట్లు.

Conversion of Wholesale Co-operative Stores into Marketing Agencies.

271—

*511 Q.—SRI P. VENKATASUBBAIAH:—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state whether the Wholesale Co-operative Stores in the State have been converted into

Marketing Agencies and, if so, the work turned out by them so far ?

THE HON. SRI D. SANJIVAYYA:—Out of the eight Co-operative Wholesale Stores working in the State, only two Co-operative Wholesale Stores, namely, the Vizianagaram Central Co-operative Stores, Limited, Vizianagaram, and the Chittoor District Co-operative Wholesale Stores, Limited, Chittoor, have so far been converted into District Co-operative Marketing Societies and they have begun to work in their new role with effect from 1st January 1956. It is, therefore, too soon now to assess the work turned out by them as District Marketing Societies.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—ఇతర stores సంగతి ఏమయింది ? అవి ఏస్థితిలో ఉన్నవి ?

THE HON. SRI D. SANJIVAYYA:—గుంటూరు, కృష్ణాలో ఉండే వాళ్లుకూడా ఈ మధ్యనే co-operative marketing societies ఏర్పాటు చేసుకోవడానికి అంగీకరించారు. ఇంకా మిగతావిషయాలుకూడా త్వరలోనే అవుతాయి.

SRI P. SURYANARAYANA:—అధ్యక్షా! ఇప్పుడు విజయనగరములో marketing societies పెట్టారుగదా, శ్రీకాకుళం కూడా అందులో కలుస్తుందా ? దానికి వేరే యిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA:—ప్రత్యేకముగా శ్రీకాకుళంలో లేదు; విశాఖపట్టణంలోనే కలుస్తుంది.

SRI VIJAYABHASKARA REDDI:—అధ్యక్షా! ఇతరులందరూకూడా market society గా convert అయ్యేందుకు అంగీకరించారన్నారు. మిగత wholesale marketing society వారందరూ ఈ మధ్య meet అయి liquidate చేయడానికి తీర్మానము చేసినట్లు తెలుస్తుంది. అది ఎంతవరకు నిజమో మంత్రిగారికి తెలుసునా ?

THE HON. SRI D. SANJIVAYYA:—అంతా నిజమే,

2nd February 1956]

SRI S. VEMAYYA:—ఈwhole sale co-operative societies లో audit జరగకుండా ఉండడమువల్ల ప్రభుత్వమునకు నష్టము వస్తున్నది. వీటిని గురించి audit up-to date గా చేసిన తరువాత convert చేస్తున్నారు. లేకపోతే ఆ accounts అన్నీ సరిచూచి convert చేయడానికి ప్రయత్నిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA:—అన్నీ చూచే చేస్తున్నాము.

SRI K. SUBBA RAO:—ఈ సొసైటీలు పనిచేయకుండా మూలధనము ఊరికే మూలుగుతున్నది. దానిని Rural Banks ఇవ్వడానికి అనుమతిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA:—మామూలుగా credit society వాళ్లు అడిగితే ఇస్తాముగాని, stores యొక్క మూలధనము మార్కెటింగు సొసైటీలకు ఇవ్వటమే న్యాయము అని ప్రభుత్వమువారు భావిస్తున్నారు.

SRI B. APPA RAO:—విజయనగరముది District society గా convert చేశారని మంత్రిగారు అన్నారు. అనకాపల్లిలోవున్న Jaggery Purchasing and sales society గూడ దాంట్లోకి వస్తుందా ?

THE HON. SRI D. SANJIVAYYA:- Primary societies ఆంధ్ర రాష్ట్రానికంతా కలిసి వంద సొసైటీలు చేయాలని అనుకొంటున్నాము. వాటన్నిటికి మరల District level లోను State level లోను కూడ చేయాలని అనుకొంటున్నాము.

SRI RAJARAM:—అనంతపురం జిల్లా, wholesale co-operative society ని marketing bank గా మార్చే ఆలోచన ఉన్నది అన్నారు; నిజమేనా ?

THE HON. SRI D. SANJIVAYYA:—అనంతపురము, కడప కూడా ఆలోచిస్తున్నాము.

SRI PRAGADA KOTAIAH:—ఇప్పుడు District level లో ఉన్న co-operative society ని marketing bank గా మార్చేరుగదా! Primary societies ను marketing societies గా convert చేసి ఈ District marketing societies కు affiliate చేసి మరల దానిమీద State level లో ఏదైనా నిర్మాణం చేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA:—నేను ఇప్పుడేచెప్పాను. వారు వినలేదను కొంటాను.

SRI P. VENKATASUBBIAH:—ఎర్రగడ్డలు, మిరపకాయలు permits అన్నికూడ ఈ marketing societies ద్వారానే యిస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:—ఇంతకు పూర్వము ఇస్తున్నాము. ఇకమీదట ఆలోచించాలి.

SRI P. BAPAYYA:—ఈ wholesale co-operative societies, marketing societiesగా మారినప్పుడు directorsను ఎన్నుకోడానికి అవకాశం ఇస్తున్నారా? లేక nominate చేస్తున్నారా?

THE HON. SRI D. SANJIVAYYA:—ప్రస్తుతము Registrar ను nominate చేయాలని అనుకొంటున్నాము.

SRI L. LAKSHMANA DAS:—మంత్రిగారు శ్రీకాకుళం జిల్లాకూడా విజయనగరం marketing agency క్రిందనే వస్తుందన్నారు. అది చాలా పెద్దది అవుతుంది. అందుచేత శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేకమైన marketing society గురించి orders జారీచేస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:—ఆలోచిస్తాము.

SRI VIJAYABHASKARA REDDI:—కర్నూలు wholesale co-operative society ని liquidate చేయడానికి నిర్ణయించినట్లైతే ప్రభుత్వము కొత్త marketing federation ను open చేయడానికి ఏమైనా ప్రయత్నం చేస్తుందా? Wholesale co-operative society ని liquidate చేస్తే చాలా ఇబ్బంది అవుతుంది.

THE HON. SRI D. SANJIVAYYA:—liquidate చేయాలని వారు కోరారు—voluntary liquidation. అది చేయడం మంచిదా, కాదా? అనేది ఆలోచనలో ఉన్నది.

SRI G. SURYANARAYANA:—అధ్యక్షా! శ్రీకాకుళం marketing society ని విజయనగరంనుంచి మార్చివేశారనే సంగతి బహుశః మంత్రిగారికి తెలియదేమో, దానికికూడ ఏర్పాటు చేస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA:—నాకు తెలియదు. ఇప్పుడు సభ్యులవల్ల వింటున్నాను. దాని విషయము చర్య తీసుకొంటాను.

2nd February 1956]

SRI V. VISWESWARA RAO:— అధ్యక్ష, ఈ జిల్లా co-operative storesనుmarke ting societies గా మార్చేటప్పుడుఇదివరకు ఉన్నటువంటి కార్యవర్గమునే ఉంచవచ్చుకదా! అట్లుచేయకుండా మరల ఇప్పుడు ప్రత్యేకించివారిని nominate చేయవలసిన అవసరమేమి ఏర్పడింది.

THE HON. SRI D. SANJIVAYYA:—ఇప్పుడు కొత్త సొసైటీలు ఏర్పాటు చేస్తున్నాము. ప్రభుత్వ డబ్బుకూడ ఇందులో వినియోగించవలసిన అగత్యమున్నది. ఆ కారణంచేత nominate చేస్తే మంచిదని అనుకొంటున్నాము.

Alleged misappropriation by the President of the Panchayat Board, Kankipadu.

272—

*259 *Q.*—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state—

(*a*) whether the Government have received any petition from the people and Panchayat Board members of Kankipadu Panchayat regarding the misappropriation of the funds by President; and

(*b*) if so, the action taken thereon?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—

(*a*) The answer is in the affirmative.

(*b*) The matter is under consideration.

SRI V. VISWESWARA RAO:— అధ్యక్ష! ఈ కంకిపాడు ప్రెసిడెంటు పైన అక్కడ ఉన్నటువంటి ప్రజలు ఎంతో కాలము క్రితము petition పెట్టారు. దానిపై జిల్లా Additional Panchayat Officerఎంతో కాలము క్రితము report కూడ పంపించారు. ప్రభుత్వము దాన్ని గురించి ఆలోచించడానికి ఎంత కాలము తీసుకొంటుందో శెలవిస్తారా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—గ్రామస్థులు 11—10—55 వ తేదీన అర్జీ ఇచ్చారు. దీనిని విచారణ చేయడానికి Inspector- General of Local Administration కు అధికారమున్నది. వారికి ఇది ఒకటే పనికాదు. విచారణలు చాలా ఉన్నాయి. ఇంకా యితర పనులు కూడా ఉన్నాయి. దానిమీద విచారణ జరిపి చర్య తీసుకొని గవర్నమెంటుకు రిపోర్టుపంపించ

వలసిందిగా ప్రార్థిస్తాము. Reminders కూడ ఇచ్చాము. అడివచ్చిన తరువాత కావాలంటే వచ్చే సమావేశములో విశ్వేశ్వర రావుగారికి సమాధానం చెబుతాము.

SRI PILLALAMARRI VENKATESWARLU:—ఆక్కడ స్థానికంగా ఉండేటటువంటు పంచాయతీ ఆఫీసర్ల దగ్గరనుంచి కూడ యించుమించు ఇదేరకమైనటువంటి reports వచ్చినప్పుడు యితర పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్లను తొలిగించినటు యీ పంచాయతీ బోర్డు విషయము ఎందువల్ల ఆలోచించలేదు?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—జిల్లాపంచాయతీ ఆఫీసరునుంచి రిపోర్టు ప్రభుత్వానికి సరాసరిరాదు. Inspector-General of Local Administration కు వెళ్లుతుంది వారు చర్యతీసుకొని తరువాత గవర్నమెంటుకు appeal చేసినప్పుడు గవర్నమెంటు దాంట్లో కలుగజేసుకొంటుంది.

SRI M. NAGI REDDI:—ఈ misappropriation ఏ సంవత్సరం తాలూకు funds నుంచి జరిగింది? దానిపైన వెంటనే ఎందుకు చర్య తీసుకోలేదు?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—Misappropriation అవునో కాదో ఇప్పుడు చెప్పడం; Public interet లో మంచిదికాదు.

SRI PILLALAMARRI VENKATESWARLU:—జిల్లా పంచాయతీ ఆఫీసర్ల నుంచి అలాంటి complaints వచ్చినప్పుడు అనేక చోట్ల పంచాయతీబోర్డు ప్రెసిడెంట్లను తొలిగించినారు. అలాంటప్పుడు ఒక బాధ్యతగల ఆఫీసరు complaint పంపించినప్పుడు, ఇతనిని తొలగించడానికి ప్రభుత్వము ఎందుకు ఆలోచించలేదు?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— ముందే మనవి చేశాను; రిపోర్టు సరాసరి ప్రభుత్వానికి రాదని. Inspector General of Local administration కే తీసివేసే అధికారమున్నది. గవర్నమెంటుకు Appellate powers ఉన్నాయని మనవి చేశాను.

SRI P. BAPAYYA:—అసలు Misappropriation లేకపోయినప్పటికి, ఆక్కడ ఉన్నటువంటి పార్టి దృక్పథములో, ఇటువంటి పిటీషను, పార్టీలు పెట్టిస్తున్నారని ప్రభుత్వానికేమైనా తెలుసునా?

2nd February 1956]

THE HON. SRI A. B. NAGESWARA RAO:— అప్పుడప్పుడు విచారణలు జరిపినటువంటివికూడ baseless గా కనిపిస్తున్నాయి.

SRI V. VISWESWARA RAO:—అధ్యక్ష! ఈ గ్రామ పంచాయతీ బోర్డు విషయంలో జిల్లా Additional Panchayat Officer 1954 లోనే తమ Enquiry పూర్తిచేసి Report పంపించినట్లుగా తెలిసింది. అది అసలు పంపించారా! లేదా? ఇదివరకు ఇటువంటి petition వచ్చినప్పుడు జిల్లా పంచాయతీ ఆఫీసరుకు అసలు refer చేశారా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— అసలు మాకు petition వచ్చిందే 11—10—55 వ తేదీన అని మనవి చేశాను. అటువంటప్పుడు 1954 వ సంవత్సరం సమాచారం అడిగితే సమాధానం చెప్పడానికి సావకాశం లేదు.

Departmental auditors in the Education Department.

273—

*294 *Q.*—SRI S. RANGANATHA MUDALIAR:—Will the Hon. the Chief Minister be pleased to state—

(*a*) the number of departmental auditors appointed for the purpose of auditing the Aided, Secondary and Training schools;

(*b*) the number of districts in which departmental audit is introduced;

(*c*) whether the auditors are specially qualified for the purpose and whether the Government consider that the audit of the institutions is being conducted more efficiently by the departmental auditors than the Chartered Accountants who are specially qualified for the purpose; and

(*d*) whether the Government propose to appoint departmental auditors only when they have passed the audit test?

THE HON. DR. B. GOPALA REDDI:—

(*a*) There are six departmental auditors in the Educational Department.

(b) All the districts in the State.

(*c*) They are given certain training in audit work before they are posted as auditors. It is more appropriate and helpful to have Departmental auditors than Chartered Accountants who are not conversant with the departmental rules.

(*d*) Under the rules the departmental auditors need not pass any audit test.

SRI S. VEMAYYA:—ఈ ఆరుగురికి Headquarters ఎక్కడెక్కడ ఉన్నవి?

THE HON. DR. B. GOPALA REDDI:— వేరే ప్రశ్న వేయవలసి యుంటుంది.

Roads under District Board to be taken under Highways in Srikakulam district.

274—

* 367-*b* *Q.*—SRI P. GUNNAYYA:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state the roads now under District Board that are proposed to be taken under Highways in the year 1956-57 in Srikakulam district?

THE HON. SRI N. SANJEEVA REDDI:—The matter is under consideration ఈ విషయాన్ని గురించి ఆలోచిస్తున్నాము. సాధ్యమైనంత ఎక్కువ రోడ్లు తీసుకోవాలనిఉన్నది. కాని ఇప్పుడు మన ఆర్థిక పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉన్నదనే విషయము మీకు తెలుసు. కాబట్టి కొద్ది భాగాన్నిమాత్రం తీసుకోగలుగుతామేమో అని అనుకొంటున్నాము. మేము ఏరుకొన్నరోడ్లు చాలా ఉన్నాయి. అందులో ఎన్నితగ్గించాలో ఇంకా ఆలోచిస్తున్నాము.

SRI P. GUNNAYYA:— శ్రీకాకుళంజిల్లా వెనుకబడి నటువంటిదని మంత్రిగారికి తెలుసును. కనుక, కనీసం 4, 5 important రోడ్లైనా ఈ సంవత్సరం తీసుకొనే ఏర్పాటు చేస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— రాష్ట్రం మొత్తముమీద అంతమట్టుకు తీసుకోగలుగుతామేమో అది కూడా ఆలోచించ వలసిన విషయమే.

2nd February 1956]

SRI SHEIK MOULA SAHEB:— అధ్యక్ష, జిల్లాబోర్డురోడ్లు Highways లో తీసుకొనేటప్పుడు State level లో ఏవి తీసుకొంటారు? జిల్లా level లో యేవి తీసుకొంటారు?

THE HON. SRI N. SANJEEVA REDDI:— State level లోను district level లోను అన్ని levels లోను తీసుకొంటాము. తీసుకొనేటపుడు కదా ఆ ప్రశ్న వుదయిస్తుంది.

SRI S. VEMAYYA:— ఏ basis పురస్కరించుకొని district board నుంచి highways కు తీసుకోవడం జరుగుతుంది.

THE HON. SRI N. SANJEEVA REDDI:— డబ్బు ఎక్కువగావుంటే State Highways కు తీసుకొంటాము. ఇప్పుడు ఏదో ప్లాను వేసుకొన్నాము. కొన్ని కోట్లకు తీసుకొందామనుకొన్నాము. కాని finances లేవు. కాబట్టి state Highways క్రిందతీసుకోడానికిలేదు. ఈ ప్రశ్నకు ఎన్నో పర్యాయాలు answer చేశాను. Village roads ఉన్నాయి, district board roads ఉన్నాయి, State Highways ఉన్నాయి, major district roadsఉన్నాయి ఎన్నోరకాలున్నాయి. village నుంచి district board కు తీసుకొంటారు. తరువాత State highways క్రింద district roads క్రింద important roads తీసుకొంటాము. It depends upon the finances.

SRI C. V. SURYANARAYANA RAJU:—District Board Roads గురించి ఆలోచిస్తామని అన్నారు. కాని famine roads, rural development roads గురించి ఏమి చేస్తారో చెప్పతారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— అది మీకు తోచలేదు. ఈ roads ఎక్కడా సంబంధంలేకుండా ఉన్నాయి. మళ్ళీ famine వచ్చేవరకు వాటికి అస్కారం కన్పడేటట్లులేదు.

SRI L. LAKSHMANA DAS:— ఇప్పుడు జిల్లాబోర్డు రోడ్లు ఏవేవో తీసుకోవాలని ఆలోచిస్తున్నారు. అందుకు సంతోషమే. కాని శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం తాలూకు estate roads జిల్లాబోర్డు క్రిందనే ఉన్నాయి, జిల్లాబోర్డుకేమో డబ్బులేదు. ఇప్పటికి 20, 30 సంవత్సరాలుగా ఆ రోడ్లు repairs లేకుండా ఉన్నాయి. ప్రభుత్వము కనీసము ఆ 45 మైళ్ళైనా తీసుకొంటుందా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— తక్కిన జిల్లాలలో జిల్లా బోర్డులు insolvent గా ఉన్నాయి. కాని thanks to the speaker, మీ జిల్లాలో మాత్రము జిల్లాబోర్డు

solvent గా ఉన్నది. కాబట్టి జిల్లాబోర్డులు ఏమైన చేయగలిగితే, మీ జిల్లాలోనే చేయాలి. మీజిల్లాలో మీరుకూడ బాధపడితే, మిగిలిన జిల్లాలలో ఏమాత్రము పని జరుగదు.

Temporary Sub-Registrars' Offices in the State.

275—

*429 Q.—SRI S. VEMAYYA:—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(*a*) the number of temporary Sub-Registrars' offices; and

(*b*) when they will be made permanent in the State?

THE HON. SRI K. CHANDRAMOULI:—

(*a*) There are 15 temporary Sub-Registrars' Offices in the State.

(*b*) These offices can be made permanent only after they are in existence for a continuous period of 5 years. The oldest of these offices has been in existence only from 2nd July 1951 and the permanent retention of such offices will be considered after 2nd July 1956 having regard to the work transacted in those offices.

SRI S. VEMAYYA:— ఈ 15 ఆఫీసులున్నూ ఆయిదు సంవత్సరాలకు పైగా వుండినవి, పర్మినెంటుకాకుండా ఉన్నవి లేవా? ఉంటే అటువంటివి ఎన్ని వున్నవి?

THE HON. SRI K. CHANDRAMOULI:— చెప్పాను గదండి. ఈ 15 లో ఏవీ లేవు.

Diamond mines in Mallavaram, Guntur district.

276—

*169 Q.—SRI M. NAGI REDDY:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(*a*) whether the State or Union Government have arranged to investigate the diamond mines, along the eastern edge of Mallavaram in Palnad taluk, Guntur district; and

(*b*) if so, the result thereof?

2nd February 1956]

THE HON. SRI K. VENKATA RAO:—

(*a*) No, Sir.

(*b*) Does not arise.

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉదయించదు.

SRI M. NAGI REDDI:—పల్నాడు తాలూకా మల్లవరం, కాట్రపాడు దగ్గరగావున్న ప్రదేశములలో, యిదివరకు బ్రిటిషువారు వుండగా investigate చేసినట్లు, అక్కడ కొన్ని దొరికినట్లు ఈ Diamond mines ను గురించి వ్రాసిన రిపోర్టులో వున్నది. అందువల్ల యిప్పుడైనా, యీ విషయము మరల investigate చేయిస్తారా?

THE HON. SRI K. VENKATA RAO:—ఆంధ్ర దేశములో వజ్రకరూరులోను యిక్కడ, ఎక్కడో కోహినూరు దగ్గర, యింకా ఎక్కడో అక్కడక్కడ దొరికినవనే ప్రతీతితప్ప, Geological Survey వారు వజ్రకరూరులోకూడ ప్రయత్నము చేసినప్పటికిని, ఎక్కడకూడ యీ Diamond fields దొరకదనిన్నీ, యింకా దీని విషయము ఎక్కువగా పరిశీలించాలంటే లక్షల కొద్ది డబ్బు ఖర్చు పెట్టవలసిన పరిస్థితి ఏర్పడుతుంది గనుక, యీ విషయములో ఏ విధమైన సలహాగూడ యివ్వటానికి వారు సిద్ధముగా లేమని వ్రాశారు.

SRI N. P. CHENGALRAYA NAIDU:—అధ్యక్షా, వజ్రాలు అనేవి చాలా ఖరీదు చేసేవి కాబట్టి, మన ప్లానింగు మంత్రిగారు యిటువంటి వజ్రాలను సంపాదించి, అమ్మించి మనకువున్న బడ్జటులోటును పూర్తిచేయటానికి ప్రయత్నిస్తారా? లేకపోతే Planning ప్రకారము రైతులవెత్తిన పన్నులువేసి రుద్ది వారిని చంపేదానికి ప్రయత్నిస్తారా?

THE HON. SRI K. VENKATA RAO:— రైతుల నెత్తిన పన్నులు వేయడము వారిని చంపటానికి కాదు. వారియొక్క కుమారులను చాలా వృద్ధిలోనికి తీసుకొనివచ్చి, అభ్యుదయ పంథాలో పెట్టటానికే అందుచేత దానిని గురించి నా మిత్రుడికి అటువంటి దురభిప్రాయము వున్నందుకు నాకు ఎంతయూ విచారము కలుగుతున్నది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—కోహినూరు దగ్గరవున్నవని, వజ్రకరూరు దగ్గరవున్నవని, అంటారు. వీటిని గురించి కలెక్టరుగారు తనయొక్క personal inspection లో వీటికి

scope వున్నదని వ్రాసినట్లుగా తెలిసింది. ఆ విషయము పరిశోధన చేయిస్తారా? సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాశారుగదా!

THE HON. SRI K. VENKATA RAO:—అసలు అమ్ముడు పోవటానికి సిద్ధముగావున్న coal ను గురించి అక్కడ వారికి డబ్బు లేకుండ, యిక్కడ మనకు డబ్బు లేకుండా బాధపడుతున్నాము. Coal ను సంపాదించుకొని ఆ డబ్బుతో industries ను అభివృద్ధి పరచుకున్న తరువాత, Mrs. Gopalakrishnayya గారిని ఆలంకారము చేయటానికి ప్రభుత్వము వజ్రాలపేరు సంపాదించి యిస్తుంది.

SRI M. NAGI REDDI:— మంత్రిగారు యీ Diamond mines ను గురించి investigation అవసరములేదని అంటున్నారు. కాని యిప్పటికి 15 రోజుల క్రింద యీ విషయము investigate చేయటానికి ఒక ఆఫీసరుకూడ వచ్చారు. వారిని కేంద్ర ప్రభుత్వమువారు పంపించిన దిన్నీ తెలియదు, రాష్ట్ర ప్రభుత్వమువారు పంపించినది తెలియదు. ఆ వచ్చిన ఆఫీసరు ఎందుకు వచ్చారు? ప్రభుత్వానికి యిటువంటి ఆలోచన లేకపోతే, అయన అక్కడికి ఎందుకు రావలసివచ్చింది?

THE HON. SRI K. VENKATA RAO:— Geological Survey కేంద్ర ప్రభుత్వము వారిది. అది యీ ప్రభుత్వము క్రింద లేదు. ఇది గాకుండా ఆంధ్ర యూనివర్సిటీలో ఉత్సాహవంతులైన ఆంధ్ర యువకులు దేశములోవున్న ఖనిజములను పట్టి యివ్వటానికి యీ Geological Survey చేస్తున్నారు. వారికి సంబంధించినవారు ఎవరైనా వచ్చారేమోకాని, ఆ సంగతి యీ ప్రభుత్వానికి మాత్రము తెలియదు.

Night shift in Adoni Cotton Mills, Ltd., and Andhra Co-operative Spinning Mills, Ltd.

277—

* 538 Q.—SRI C. V. SOMAYAJULU:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state the working hours of the second shift or the night shift in the Rayalaseema Mills, Ltd., the Adoni Cotton Mills, Ltd., at Adoni, and the Andhra Co-operative Spinning Mills, Ltd., at Guntakal?

THE HON. SRI G. LATCHANNA:—

(1) Rayalaseema Mills, Ltd., Adoni, from 10 p.m. to 2 a.m. and from 2-45 a.m. to 6-45 a.m.

2nd February 1956]

(2) Adoni Cotton Mills, Ltd., Adoni, from 3-30 p.m. to 7-30 p m. and from 8-00 p.m. to 12-00 Midnight.

(3) Andhra Co-operative Spinning Mills, Ltd., Guntakal, from 11 p.m. to 3 a.m. and from 3-30 a.m. to 7-30 a.m.

SRI P. SATYANARAYANA:— ఇప్పుడు నూలు ధరలు విపరీతముగా పెరిగి పోతున్నందువల్ల ఆంధ్ర దేశములో Spinning Mills లో 3rd shift కూడ work చేయించటానికి ప్రభుత్వము చర్య తీసుకుంటుందా ?

THE HON. SRI G. LATCHANNA:— ఈ ప్రశ్న నాదిగాదు.

SRI K. V. S. PADMANABHA RAJU:—మిల్లులలో రాత్రి షిప్టులో పనిచేసేవారికి ఎక్కువగా remuneration యిచ్చేటట్లుగా ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

THE HON. SRI G. LATCHANNA:—రాత్రి షిప్టులో పని చేయించడమనేది, ఆయా కంపెనీలలో వీవీ రూల్సు వున్నవో, వాటి ప్రకారము అమలుపరుస్తూ వుంటారు. ఈ రాత్రి షిప్టులకు నాకు ఎలాంటి సంబంధములేదు. మిల్లులలో విద్యుచ్ఛక్తి సప్లయిచేసే విషయమువరకే నాకు సంబంధము. యీ ప్రశ్నకు జవాబు దానికి సంబంధించిన మంత్రిగారిని అడిగి తెలుసుకోవచ్చును.

River pumping schemes in the State.

278—

*295 Q.—SRI P. RANGA REDDI:—Will the Hon. the Chief Minister be pleased to state—

(*a*) the number and names of the river pumping schemes in the State;

(*b*) how many acres are being irrigated under each of these schemes; and

(*c*) what are the schemes included in the First Five-Year Plan and those recommended for inclusion in the Second Five-Year Plan ?

THE HON. DR. B. GOPALA REDDI:—

(*a*) There are no river pumping schemes now working in the Andhra State.

(*b*) Does not arise.

(*c*) Two river pumping schemes—One at Kuppam and another at Karimbedu were sanctioned during the First Five-Year Plan, but in fact only one was started in 1952 and even that was discontinued after an year, obviously for want of demand for water for irrigation from the ryots. No river pumping schemes have been included in the Second Five-Year Plan.

SRI S. VEMAYYA:— నెల్లూరు జిల్లాలోవున్న కుల్లూరు అనే చోట river pumping scheme పెట్టాలని గత అయిదారు సంవత్సరాలుగా ఆందోళన జరుగుమున్నది. దాని విషయము ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే, అది ఏ stage లో వున్నది?

THE HON. DR. B. GOPALA REDDI:— ఈ విషయము Irrigation department కు సంబంధించినది. వేరే ప్రశ్న వేస్తే దానికి సమాధానము వస్తుంది.

SRI P. BAPAYYA:— కృష్ణా జిల్లాలో గుంటుపల్లివద్ద ఒక River pumping scheme వున్నది. ఇది చాలా పెద్దది కావడముచేత దీనిని ప్రభుత్వం తీసుకొని నడుపవలసినదిగా అక్కడనుంచి పిటిషనులు వచ్చాయి. ఆ విషయము ఏదైనా ప్రభుత్వము ఆలోచిస్తున్నదా?

THE HON. DR. B. GOPALA REDDI:— ప్రభుత్వానికి ఉంటున్న అన్ని స్కీములనుగురించి, ఆలోచిస్తూనే వుంటుంది.

SRI P. KOTHANDARAMAYYA:— గూటాల పంపింగు స్కీము ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిందేమో తెలియజేస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI:— "No river pumping schemes have been sanctioned in the Second Five Year Plan" అని నేను మొదటిలోనే నా సమాధానములో చెప్పాను.

SRI G. YELLAMANDA REDDI:— అధ్యక్షా! కుప్పం పంపింగు స్కీముద్వారా రైతులు నీరు తీసుకోకపోవడంవల్ల, దాన్ని ఆపుదల

చేశారని తెలుస్తున్నది. కాని అక్కడి పరిస్థితులనుబట్టి, రైతులు ఆ పంపింగు స్కీము కావాలనే అంటున్నారు. నీటిసప్లయికిరేటు జాస్తికావడము వల్ల రైతులు నీరు తీసుకోలేక పోతున్నారా ? లేకపోతే ఏదైనా వేరే కారణము వున్నదా ? రైతులు నీరు కావాలని అంటున్నప్పుడు, వారు నీరు ఎందుకు వాడుకోలేకపోయారు ?

THE HON. DR. B. GOPALA REDDI:— బహుశ ఆ సంవత్సరము మంచి వర్షాలు కురిసి వుండవచ్చు, ఆ కారణముచేత ఆ సంవత్సరము రైతులు నీరు వాడుకోకుండా వుండివుండవచ్చు ననుకుంటాను.

SRI S. KASI REDDI:— అధ్యక్షా ! గుండ్లకమ్మ నీరు చాలా భాగము సముద్రములోకి పోతున్నది. చాలా గ్రామాల ప్రజలు ఈ నీరును పంపింగు స్కీముద్వారా అందజేయమని మహజర్లు పంపించియున్నారు. ఆ మహజర్లు ప్రభుత్వానికి వచ్చాయా ? ఆ విషయములో ప్రభుత్వము ఎన్ని షరతులు పెట్టినప్పటికిని, వాటిని ప్రజలు ఒప్పుకున్నారు. అందువల్ల ఆ విషయములో ప్రభుత్వము ఏదైనా చర్య ఆలోచిస్తున్నదా ?

THE HON. DR. B. GOPALA REDDI:— అ ! ఆలోచిస్తుంది.

SRI C. V. SURYANARAYANA RAJU:— కొంతమంది private individuals యీ పంపింగు స్కీములకొరకు apply చేశారు. వాటిని శాంక్షను చేయటానికి వీలులేదని ప్రభుత్వము జవాబులు యిచ్చింది. ఏ పరిస్థితులలో ప్రభుత్వము ఆవిధంగా జవాబులు యిచ్చిందో చెబుతారా ?

MR. SPEAKER:—సభ్యులువేసిన ప్రశ్నకు జవాబు యీ స్కీము లనుగురించి వచ్చిన ప్రశ్నమూలంగా తెలియదు.

THE HON. DR. B. GOPALA REDDI:— ఏ పరిస్థితులలో ఆవిధంగా జవాబు ప్రభుత్వం యిచ్చిందో పరిశీలించాల్సి వున్నది వేరే ప్రశ్నవేస్తే విచారించి సమాధానము చెబుతాను.

SRI V. VISWESWARA RAO:— అధ్యక్షా! కుప్పం పంపింగు స్కీముక్రింద, ఒక్కొక్కరినుంచి ఎంత రేటు వసూలు చేస్తున్నారు ?

THE HON. DR. B. GOPALA REDDI:— పంపింగు స్కీముల విషయములో irrigation rates ఎట్లా ఉన్నవో చెప్పటానికి వీలులేదే. ఇప్పుడు యీ పంపింగుస్కీముక్రింద యీ irrigation క్రింద 15 రూపాయలవరకు వేయటానికి కొన్ని కొత్త స్కీముల

ప్రకారము నిశ్చయించి వేస్తున్నారు. అందుచేత యీ పంపింగు స్కీములచార్జీలు క్రింద water charges to be recovered from the ryot were fixed at Rs. 40-2-0 per acre per crop for the scheme at Kuppam and at Rs.46 per acre per crop on the second scheme at Karimbedu.

MR. SPEAKER:—It is impossible for anybody to take up.

SRI V. VISWESWARA RAO:— రేట్లు దేనిని ఆధారముగా చేసికొని నిర్ణయించారు? పంపింగు స్కీములకు రేటు రూ. 15,16లు నిర్ణయించారు. గుండుపల్లి కో-ఆపరేటివు పంపింగు స్కీముక్రింద రూ 15 లు ఉన్నది. మా జిల్లాలో 12-8-0, 15-8-0 ఉండగా అక్కడ పడమట పంపింగు స్కీములో రూ 18 లు ఎంతో ఉంది. అలాంటప్పుడు అక్కడ రూ 40, 46 లు ఎందుకు నిర్ణయించవలసి వచ్చింది?

THE HON. DR. B. GOPALA REDDI:— It depends on acreage. ఖర్చు ఎంత కౌతుందో, ఎన్ని ఎకరాలమీద భాగించవలసి ఉంటుందో లెక్కలప్రకారం చేసుకోవచ్చు. ఎక్కువ ఎకరాలు ఉంటే రేటు తగ్గుతుంది.

Committee or Special Officer for Industries in Andhra State.

279—

*461 Q.—SRI N. C. SESHADRI:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) whether the Government have appointed any Committee or Special Officer to collect data regarding the availability of raw materials for industries in Andhra State;

(b) if so, whether there is any report with the Government; and

(c) if the report is ready whether it will be placed on the Table of the House ?

THE HON. SRI K. VENKATA RAO:—

(a) No, Sir.

2nd February 1956]

(b) and (c) Do not arise.

తమకు ఒకటి మనవి చెయ్యాలి. సర్ నేను ఇంగ్లీషును తెలుగులో చెబితే అంతా నవ్వుతున్నారు. మీరు ఏదైనా తెలుగు స్టాండర్డైజు చేసినట్లయితే బాగా ఉంటుంది. అలా చేయిస్తే ఉపయోగించడానికి వీలుకావుతుంది. అది ఆలోచించవలసినదని కోరుచున్నాను.

(అ) లేదండి.

(భా) లేవదండి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— ఎన్నాళ్ళనుంచి జబ్బుగా ఉన్నారండి, లేవడంటున్నారు?

(No answer.)

SRI N. C. SESHADRI:— కమిటీని, స్పెషల్ ఆఫీసరును appoint చెయ్యలేదన్నారు. భూగర్భశాస్త్ర పరిశోధన అయినా జరిగిందా? జరిగితే detailed survey జరిగిందా లేక preliminary survey జరిగిందా? ఎంతమట్టుకు జరిగింది?

THE HON. SRI K. VENKATA RAO:— సాధారణముగా ఈ raw materials అనే పదార్థములు ఎక్కువగా భూమి మీద తయారై వ్యవసాయ రూపకముగా వచ్చేవాటికి ఉపయోగిస్తారు. అందుచేత భూగర్భంలో ఉన్నదానికి ఇంకో పేరు ఉంది. భూగర్భంలో ఉన్నది మనస్సులో పెట్టుకొని ఈ ప్రశ్న వేశారనుకోను. అది వారి దృష్టిలో ఉంటే దానిని గురించి రిపోర్టులు చాలా ఉన్నవి. మా Industries department లో ఉన్నవి. Seshadri గారు చదివి సలహాలు ఇస్తే సంతోషిస్తాను. ఇక భూమి మీద, చేలలో ఎదిగే ముడి పదార్థముల గురించి చెప్పవలసివస్తే మన ఆంధ్రలో ఉన్నట్టు నాలుగు ముడిపదార్థాలు మనకు తెలుసు. వాటినిగురించికూడా crop report లలో ఉన్నవి.

Appropriate sites for location of State Warehousing Company.

280—

*518 Q.—SRI P. VENKATASUBBAIAH:—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state whether it is a fact—

(1) that the Union Government have written to the State Government that, in view of the

proposed warehousing legislation, to suggest appropriate sites for the location of State Warehousing Company; and

(2) also to suggest the commodities the warehouses would be handling in the State?

THE HON. SRI D. SANJIVAYYA:—

(1) and (2) Yes Sir. The Government of India invited the views of this Government in regard to the centres at which warehouses should be constructed by the Central and State Warehousing Corporations and the commodities that should be handled by them.

SRI P. VENKATASUBBAYYA:—ఈ Ware houses ఎక్కడెక్కడ పెట్టవలెనో స్థలాలు నిర్ణయించారా ?

THE HON. SRI D. SANJIVAYYA:— స్థలాల నిర్ణయము భారత ప్రభుత్వానికి పంపినాము. తరువాత Hyderabad conference లో ఇంకా కొన్ని వివరాలు అడిగినారు. అవి కూడా పంపుతున్నాము

Whale at Etimoga of Divi taluk, Krishna district.

281—

*312 Q.—SRI S. R. Y. SIVARAMA PRASADA BAHADUR:—Will the Hon. the Chief Minister be pleased to state—

(*a*) whether it is a fact that a very big "whale" was drifted to shore at Etimoga of Divi taluk, Krishna district;

(*b*) if so, whether any action was taken by the Government to preserve and keep it in a museum ?

THE HON. DR. B. GOPALA REDDI:—

(*a*) Yes, Sir. A big whale measuring 70'-10" drifted ashore at Elicheti Dibba, in Divi taluk, Krishna district.

2nd February 1956]

(*b*) The skeleton has been cleaned and it is kept in the Andhra Polytechnic, Kakinada for exhibition in the Fisheries Museum of that Institute.

Decree against ex-cashier of Kurnool Wholesale Co-operative Stores, Nandyal Branch.

282—

* 586 Q.—SRI G. RAMI REDDI:—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state—

(*a*) whether it is a fact that the Deputy Registrar of Co-operative Societies, Kurnool, issued a decree against the ex-cashier of Kurnool Wholesale Co-operative Stores, Nandyal branch, Sri A. Venkateswarlu, on 27th April 1955, for misappropriating a sum of Rs. 8,000 of Kurnool Wholesale Co-operative Stores, in the Imperial Bank of India, Nandyal, on 4th October 1951;

(*b*) whether it is a fact that the ex-cashier (defendant) applied to the Deputy Registrar, Kurnool, on 16th May 1955 for copies of judgment, decree, etc., for filing an appeal to higher authorities;

(*c*) whether it is a fact that the Deputy Registrar has not furnished the copies in spite of several requisitions; and

(*d*) if so, the reasons therefor?

THE HON. SRI D. SANJIVAYYA:—

(*a*) With reference to an arbitration reference filed against Sri A. Venkateswarlu, ex-cashier, and Sri S. Venkataiah, ex-peon, of the Nandyal branch of the Wholesale Co-operative Stores, Kurnool, for recovery of Rs. 8,000, being the amount alleged to have been stolen while remitting the cash balance on 4th October 1951 into the Imperial Bank of India, Nandyal, the Deputy Registrar of Co-operative Societies, Kurnool, held the

ex-cashier, Sri A. Venkateswarlu, responsible for the loss caused to the Stores and passed an award against him for Rs. 8,000 on 27th April 1955.

(*b*), (*c*) and (*d*) The ex-cashier applied to the Deputy Registrar, Kurnool, on 16th May 1955, through his Advocate, for copies of judgment, decree and deposition of witness in the above arbitration reference but, as the application was defective, it was returned to him on 2nd June 1955 with instructions to affix necessary court-fee stamps and to remit the necessary copying fees into the Treasury and to send the application along with the duplicate chalan. The application was re-presented to the Deputy Registrar on 15th June 1955 after compliance with the above instructions and the copies of documents were furnished to the applicant on 3rd November 1955. The delay in furnishing copies of the documents was due to administrative reasons. The Deputy Registrar has, however, been instructed to avoid such delays in future.

Formation of road from Kamalakur to Sidhout via Chenduvia.

283—

* 271 *Q.*—SRI B. RATNASABHAPATHI SETTY:—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state whether there is a proposal with the Government to take up the formation of road from Kamalakur to Sidhout *via* Chenduvia in Sidhout taluk?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—The answer is in the negative.

SRI B. RATNASABHAPATHI SETTY:— సిద్ధవట్టం నుంచి కమలకూరు నుంచి చెండువాయిన వరకు ఒక ఫిర్కా ఉన్నది. ఇదివరకు రోడ్డు లేదు. ఎన్నిసార్లు చెప్పినా జిల్లా బోర్డు ఏమీ చర్య తీసుకోనలేదు. ఉత్తర్వులు చేస్తారా?

2nd February 1956]

THE HON. SRI A. B. NAGESWARA RAO:— రోడ్లు వెయ్యవలసినది జిల్లా బోర్డులుకనుక estimatesకు Technica Sanctions పొంది ప్రభుత్వం దగ్గరకు Subsidy కోసము వస్తే అది 2nd plan లో ఉన్నట్లైతే ప్రభుత్వం ఆలోచిస్తుంది.

SRI B. RATNASABHAPATHI SETTY:— రెండవ ప్లానులో చేర్చమని చెప్పేము. Representation చేసుకున్నాము. ఇంత వరకు ఏ చర్యా తీసుకొనలేదు. ఉత్తర్వులు జారీ చేస్తారా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— ప్రభుత్వ లెక్కలలో రెండవ ప్లానులో లేదు.

Telugu translation of the Constitution of India.

284—

*342 Q.—SRI A. VENKATARAMA RAJU:—Will the Hon. the Chief Minister be pleased to state—

(*a*) whether the Government are aware that the Telugu translation of the Constitution of India supplied to M.L.As. is very difficult and not understandable;

(*b*) whether the Government propose to supply M.L.As. with a translation in easily understandable Telugu; and

(*c*) if so, how long it will take ?

THE HON. DR. B. GOPALA REDDI:—

(*a*) No, Sir.
(*b*) There is no such proposal at present.
(*c*) Does not arise.

SRI A. VENKATARAMA RAJU: ఇదివరలో తెలిగించినట్టు భారత రాజ్యాంగ చట్టములోని తెలుగు ఎవరికి తెలియడములేదు అనేది ప్రధాన మంత్రిగారికి తెలియవచ్చిందా ? దానిని మనము వాడుకునే భాషలో మనకు అర్థమయ్యే భాషలో తెలిగించడానికి యెందుకు ఆలోచించలేదో తెలియచేస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI:—మళ్ళీ అనువాదం చేసినప్పటికి యింతకంటే బాగా వుంటుందని నాకు నమ్మకంలేదు. కాబట్టి అట్లానే వుండనీయండి.

SRI PILLALAMARRI VENKATESWARLU:— ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని తెలుగు పండితులకు పంపించి వాటిని సరిగా తర్జుమా చేయించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI:— వారికి వేరే పని వున్నది. ఆనర్సు క్లాసులకు teach చెయ్యాలి. ఈ పని వారు చెయ్యలేరు.

SRI V. VISWESWARA RAO:—Constitution తెనిగించినపుడు ప్రభుత్వమే వారిని నియమించిందా లేకపోతే వారంతట వారే నియమించబడ్డారా? కమిటీ పరిశీలన చేసిందా?

THE HON. DR. B. GOPALA REDDI:— బహుశః Constituent అసెంబ్లీయో, లేక గవర్నమెంటు ఆఫ్ ఇండియావారో ఈకమిటీనివేసినారు. ఆ కమిటీవారే ఈ అనువాదం చేసినది. దానిలో రామకోటేశ్వరరావు, రఘురామయ్య యింకా యెవరెవరో నలుగు రైదుగురు వున్నారు. వారందరు కలసి చేసిన ట్రాన్స్‌లేషను యిది.

SRI S. VEMAYYA:— ఉదహరణకు యిప్పుడు మనకు యిచ్చిన ఇంగ్లీషు రాజ్యాంగ విధానము అయినా మనకు అర్థము అవుతుంది గాని అనువదించబడిన తెలుగు అర్థము చేసుకొనడానికి సాధ్యము కాదు. సరైన అనువాదం చేసేదానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

THE HON. DR. B. GOPALA REDDI:— అటువంటి కారణాలను బట్టే అనేకమంది దక్షిణదేశంలో ఇంగ్లీషు కొంతకాలం వుంటే బాగుంటుంది అంటున్నారు. మొన్న Language కమిషను వారికి ఆ విధముగా సాక్ష్యము చెప్పినారు. తరువాత యిది గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు చేయించవలసిన పని. కాన్‌స్టిట్యూషనును వివిధ భాషలలోకి తర్జుమా చేయించడము వారియొక్క విధి.

SRI RAJA V. V. KRISHNAMRAJU BAHADUR:— అధ్యక్ష! ఇది చాలకష్టముగా వుంది అనునంగతి, ప్రాసంగిక అనే పదాలకు అర్థం కాకుండా వున్నవి. ఇట్టి పరిస్థితులలో సామాన్య భాషలో యెందుకు తర్జుమా చేయించకూడదని అడుగుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI:— గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు చేయించవలసిన పని, అది.

2nd February 1956]

SRI S. K. V. KRISHNAVATARAM:—చూడండి, ఇప్పుడు తెలుగులోకి తర్జుమా చేసిన రాజ్యాంగ చట్టము అనే దానిలో S. K. Patil గారు చెప్పిన రెండు తెలుగులలో ఏ తెలుగులోనుంచి యీ తర్జుమా జరిగింది ?

Mr. Speaker.— Ask Mr. Patil వారినే అడగండి.

THE HON. DR. B. GOPALA REDDI:—మూడవ తెలుగు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—ఇప్పుడు వుండే రాజ్యాంగ సంవిధానము తెలుగులో యెవరికి అర్థం కావడము లేదు. ఇండియా కాన్‌స్టిట్యూషను ప్రతివారికి అర్థము కావలెనని, ప్రతివారు అది ఒక పవిత్ర గ్రంథముగా పరిగణించాలనే అభిప్రాయము సెంట్రలు గవర్నమెంటువారికి వున్నది. దానిని అనువదించిన పుస్తకాలు అనేకము వున్నవి. కొన్ని సులువుగా వున్నవి. వాటన్నింటినీ పరిశోధించి కేంద్ర ప్రభుత్వానికి తెలిపితే డబ్బు వారే పెట్టుకుంటారు. కాబట్టి కేంద్రాన్ని అడిగి మళ్ళీ మంచి తెలుగులో ట్రాన్స్‌లేటు చేయిస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI:— వారికి మేము వ్రాస్తాము.

SRI K. SUBBA RAO:— ప్రభుత్వంవారు అందరికీ సరఫరా చేసిన పుస్తకంకంటె పూర్ణ మల్లికార్జునుడు గారు తెలుగు దేశంలో చేసినటువంటి తెలుగు కాపీలైనా supply చేస్తారా? అవి చక్కని తెలుగులో వున్నవి.

THE HON. DR. B. GOPALA REDDI:— అదికూడా అర్థం కాలేదని చాలమంది నాకు complaint చేసినారు.

Bus service from Macherla to Nagarjunasagar Project site.

285—

*612 Q.—SRI M. NAGI REDDI:—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state whether there is any proposal with the Government to run a bus service from Macherla to Nagarjunasagar Project site ?

THE HON. SRI D. SANJIVAYYA:—The question of extending the existing bus routes and affording transport facilities to Nagarjunasagar Dam Site is under the consideration of the Regional Transport Authority, Guntur and further action will be taken after the road is made fit for bus traffic.

SHORT NOTICE STARRED QUESTION.

Provisions of section 173 (4), *Criminal Procedure Code.* 265-A—

*768 *Q.*—SRI P. BASI REDDI:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(*a*) the arrangements made by the Government for complying with the provisions of section 173 (4), Criminal Procedure Code as amended by Act XXVI of 1955; and

(*b*) the estimate of the additional cost involved in the implementation of the said provisions ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(*a*) Government have sanctioned tentatively the employment of a temporary additional staff of 34 Typists, 34 Head Constables and 224 Station Writer Police Constable Copyists in the Police Circle Headquarters in the State and 1 Lower Division Clerk-*cum*-Typist in the Crime Branch, C.I.D., Kurnool for furnishing copies of the relevant documents to the accused as required by section 173 (4) of the Code of Criminal Procedure (Amendment) Act, 1955.

(*b*) The additional cost on account of the additional staff sanctioned for the purpose was estimated to be about Rs. 2,51,900 per annum recurring and about Rs. 33,100 non-recurring.

SRI P. BASI REDDI:—Sir, as the Section reads, it looks as if that in cases where there are more than one accused, every one of them could demand separate

set of free copies. So what are the instructions, if any, the Government have issued to the concerned police authorities ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—We have issued instructions to supply free copies to the accused. Further clarification can only be made only when we gain some experience, because this is a new Act and it is going to cost heavily to the State, in spite of our friends complaining yesterday that we are making money through justice. These are the additional expenses which we will have to bear without any remuneration. We have to supply all the copies free, and whether we have to supply one copy in the whole case or copies to all the accused is a matter which we will have to clarify. By experience we will know.

SRI S. RANGANATHA MUDALIAR:—Sir, from experience it is found that most of the Head-constables that are set on this work are not doing satisfactorily. Would the Government consider, in the interest of economy, appointment of a qualified typist for each Circle office. That would save enormous cost to the Government. Will the Government consider this suggestion ?

THE HON. SRI SANJEEVA REDDI:—That is exactly what I have said, Sir. Evidently, Mr. Mudaliar did not hear. 34 Typists were newly appointed in the Police Circle Headquarters in the State. Whether this staff will be enough, or we will have to increase the staff, will be known only after some experience.

SRI M. BAPAIAH CHOWDARY:— అధ్యక్షా! ప్రతి Sub-magistrate కచేరీలోనూ వున్న Copyists typists ను దీనికి ఉపయోగించి వారిని Permanent Staff గా చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఈ Typists కోర్టులలో వుంటారు. Police Department కు యెక్కడనో వున్నవారిని ఉపయోగించుకొనుట సాధ్యం కాదు.

[2nd February 1956

STARRED QUESTIONS POSTPONED FROM THE LIST FOR 1ST FEBRUARY 1956.

Report on the economic status of ex-tappers.

335—

*556 Q.—SRI ANAGANI BHAGAVANTHA RAO:—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state—

(a) the department to which the work of conducting the survey and preparing the report on the economic status of the ex-tappers is entrusted;

(b) the instructions, if any, issued in connection with the preparation of the report;

(c) whether the survey on the Socio-economic conditions of the ex-tappers is complete; and

(d) if so, whether the same will be placed on the Table of the House.

THE HON. SRI A. B. NAGESWARA RAO:—

(a) This work has been entrusted to the Board of Revenue (Revenue Department).

(b) The terms of reference of the survey are to collect information, among others, on—

(i) the total number of tappers who have been thrown out of employment as a result of the introduction of prohibition;

(ii) the extent to which they have found employment in various vocations;

(iii) the extent to which such employment is found to be inadequate compared to the general level of employment in rural areas.

(c) Yes.

(d) The Government have released a summary of the Report to the Press on 13th, 14th, 15th and 16th of January 1956. They do

not therefore consider it necessary to place a copy of the Report on the Table of the House.

SRI A. BHAGAVANTHA RAO:—Press వార్త release అయినటువంటి copy ను బట్టిచూస్తే ఈ survey inaccurate, inadequate, defective గా వున్నదనీ, యీ survey bogus గా చేసినటువంటిదని మా అభిప్రాయం. ఆ అభిప్రాయంతో మంత్రిగారు ఏకీభవిస్తారా ? లేక సత్యాగ్రహ ఉద్యమాన్ని నడిపినటువంటి లచ్చన్నగారికి యీ విషయం తెలుసునా ? ఇందులో వారి అభిప్రాయం చెప్పగలరా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—3,865 మంది కార్మికుల విషయంలో survery జరిగింది. ఈ sample survey 2 percent చొప్పున ఊర్లు తీసుకొని 79 ఊర్లలో జరిగింది.

With a view to assess the nature and extent of unemployment prevailing among the ex-tappers, in April 1955, the Government ordered a sample survey of the ex-tappers to be conducted. The survey was conducted by a statistician attached to the Board of Revenue. The field staff consisted of Senior Co-operative Inspectors, Palm Jaggery Instructors, Economic Investigators. Three District Agricultural Officers were placed in charge of the field work. The staff were trained for the short period in the method of sampling by the Statistician of the Board of Revenue. The inquiry was commenced on 15th September 1955 and completed on 12th October 1955. A complete enumeration by the district staff of the Revenue Department preceded the survey. A brief summary of the report was released to the Press. The survey revealed that practically all the able-bodied tappers have been able to secure employment in some vocation or other, that there is acute under-employment to the extent of 63 per cent; that this is double the level of under-employment amongst the non-tapper classes of the rural population. Proposals are under consideration of the Government.

SRI V. VISWESWARA RAO:—అధ్యక్షా! మంత్రిగారుసమాధానంచెబుతూ 14, 15, 16 తారీఖు పత్రికలలో summary release చేశాంఅన్నారు. ఇది Revenue Board survery చేసిన ముఖ్యమైన report కనుక మొత్తం report అందచేస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— ప్రభుత్వం ఆలోచిస్తుంది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— ఇందులో ఎంతమంది unemployed గా వున్నారు? వారికి ఏవిధమైన పనియైనా చూపించారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:- Unemployed గా ఎవరూలేరు. Unemployment వున్నదనే survey యొక్క result.

SRI N. SREENIVASA RAO:—East Godavari, West Godavari districts లో Harijans కూడా చాలామంది tap చేస్తున్నారు. వారినికూడా tappers గానే నమోదుచేశారా లేక tapper అనేది ఒక communal basis మీదచేశారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—Prohibition కు ముందు ఎవరయితే tapping చేసేవారో వారిని మాత్రము లెక్కలోనికి తీసుకున్నారు.

SRI G. YELLAMANDA REDDY:—అధ్యక్షా! గ్రామసీమలలో నిరుద్యోగం వున్నది అనుకునేటప్పుడు మొత్తం ex-tappers కు వారికి అదివరకువున్న వృత్తిపోయినందున నిరుద్యోగులయినప్పుడు నిరుద్యోగం లేదనే report సరైనదని ప్రభుత్వం అనుకుంటుందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:- ప్రభుత్వం సరైనదనే అనుకుంటుంది.

SRI PRAGADA KOTAIAH:— ఈ నివేదికను ప్రభుత్వం మొత్తంగా అంగీకరించిందా ? ఇందులో ఏదయినా dissent వున్నదా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—ఈ విషయంలో ప్రభుత్వం వారి under-employment ను ఏలా తీసివేయాలనే ఆలోచిస్తున్నదని యిదివరకే మనవిచేశాను.

2nd February 1956]

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—The number of unemployed, re-employed tappers 44 వేల మందివున్నారని చెబుతున్నారు. వాళ్లకు ఏమి పని చూపించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నారో చెబుతారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—Director of Industries, Registrar of Co-operative Societies, Revenue Board Member, వీరు ముగ్గురు కలసి స్కీములు పంపించమని తాఖీదు పంపించింది ప్రభుత్వం. వారు స్కీములు పంపించినతరువాత ప్రభుత్వం ఆలోచిస్తుంది.

SRI S. VEMAYYA:— మాజికల్లుగీతగాండ్లకు రాష్ట్ర మొత్తముపైన పనికల్పించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వమువారు మన వెంకటయ్యగారి scheme ను మంజూరు చేసినట్లు ఇదివరలో ప్రభుత్వము ప్రకటించినది. ఆ scheme విషయము ఏమైంది? ఏమైనా చర్య తీసుకున్నారా?

THE HON. SRI A. B. NAGESWARA RAO:— వెంకటయ్యగారి scheme experimental గా ప్రయత్నములోనే వుంది. రేపు ఉదయము మళ్లీ వెంకటయ్యగారు తక్కిన Departmental Officers అంతా కలసికొని మాట్లాడుతున్నాము.

SRI P. NARASIMHAPPA RAO:— వెంకటయ్య గారు scheme యిచ్చారు. అది అమలు పరుస్తామని గత ప్రభుత్వమే ప్రజలకు చెప్పియున్నది. ఇప్పటి ప్రభుత్వము వెంకటయ్యగారి scheme ఆలోచనలో వున్నదని అనడములో దానిమీద తగిన శ్రద్ధ తీసుకోలేదని విదితమౌతుంది. ప్రభుత్వము దీనికి గడవు నిర్ణయము పెట్టి వెంటనే ఆచరణలో పెట్టుతారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—Experimental గా దానిని ప్రయత్నము చేస్తున్నాము.

Levy of penalties on lands under Grow More Food Scheme.

336—

*264 Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether it is a fact that the Government have issued instructions to Jamabandi Officers to levy penalties in the case of lands given under the Grow More Food Scheme; and

(b) if so, the reasons therefor?

THE HON. DR. B. GOPALA REDDI:—

(*a*) No, Sir.

(*b*) Does not arise.

SRI V. VISWESWARA RAO:— అధ్యక్ష, grow more food scheme క్రింద సాగుచేసే భూమిపైన penalties వేస్తే వాటిపైన వేయవద్దని ఏమైనా instruction పంపిస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI:—అది ఏదో మీరు Revenue Minister గారిని అడగండి.

SRI B. SANKARAIAH:—ఇప్పుడు యీ grow more food schemes క్రింద యిచ్చినటువంటివాటికి penalties లేవని యీ సంవత్సరము ఎకరానికి 100 రూపాయల వరకు penalties వేస్తే ముందుకట్టితేనే గాని అసలు పైరు కోసుకపోకూడదని నెల్లూరు జిల్లాలో ఉత్తరవులుయిచ్చారు. దీనిని గురించి ప్రభుత్వానికి కూడా ఇదివరకే తెలియజేశాము. అందువల్ల ఇప్పుడైనా ప్రభుత్వము యీ grow more food scheme క్రింద యిచ్చినటువంటి వాటికి penalties మానివేయమని చెప్పి ఉత్తరువు చేస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI:— విశ్వేశ్వరరావు గారు శంకరయ్యగారు చెప్పినటువంటి విషయాలన్నీ ఆలోచిస్తాము.

Badinegadda Project, Vegetikona Project and repairs to Pullampet tank.

337—

* 508 Q.—SRI P. VENKATASUBBAIAH:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether it is a fact that the Members of Legislative Assembly of Cuddapah district have presented a memorandum on 28th October 1955 with regard to the Badinegadda Project, Vagetikona Project and repairs to Pullampet tank, and if so, the action taken thereon?

THE HON. SRI N. SANJEEVA REDDI:—The Badinegadda and Vagetikona schemes are under preliminary investigation by the Public Works Department. దీనికి చాలా చరిత్ర ఉంది. అంతా investigate చేస్తూవున్నాము. యీ రెండు scheme లకుకూడా ఎంత

ఖర్చు కౌతుందో preliminary investigation జరుగుతుంది. మిగిలిన విషయాలను గురించి final reports ను తెప్పించుకోడానికి కృషిచేస్తాము.

SRI P. VENKATASUBBAYYA:- బాదినగడ్డ scheme యొక్క estimate value ఎంతో సెలవు యిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— మొదలు investigation చేసిన బాదిన గడ్డ ప్రాజెక్టు ఒక కోటి 40 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది అనిచెప్పారు. ఇంకా దాని particulars వగైరాలు సరిగా తయారుకాలేదు. 10 వేల ఎకరాలకు దాదాపు నీరు యివ్వడానికి వీలు కౌతుందని చెప్పినారు. వేగేటికోన ప్రాజక్టు మాత్రము 14 లక్షల రూపాయలు దాదాపు కావచ్చునని వేయి ఎకరాలకు నీరు సరఫరా చేయడానికి వీలు కౌతుందని చెప్పారు. ఈ రెండు స్కీములకు 18% గిట్టడానికి అవకాశాలు వున్నాయని చెప్పినారు. ఇవి ఇంకా final estimates కాదు. ఖర్చులు ఎక్కువ కావచ్చును. Average ఎక్కువ కావచ్చును. ఇంకా final investigation లో వుంది. Rough estimates మాత్రము తయారు కౌతున్నాయి.

SRI B. RATHNASABHAPATHI SETTY:— యీ ప్రాజెక్టుకు ఒంటిమిట్ట కాల్వకు ఏమైనా సంబంధముందేమండి? వేగేటి కాల్వ అన్నారు గదా!

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఒంటిమిట్ట కాల్వకు తప్పకుండా వుందండి. దీనికిగానే left side channel తీయాలని ఇందులోవుంది. నా దగ్గర details అన్ని వున్నాయి. కాని right side channel feeds on its way several tanks like మండ్లపల్లి, దేవనంపురం, గుండ్లూరు, బాలిరెడ్డిపల్లి. ఆకిపాను వగైరాలు Left side channel is only for ఒంటిమిట్ట Tank.

SRI P. PARTHASARATHI:— అధ్యక్షా! యీ సంవత్సరములోనే దానికి Foundation వేసే ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వమువారి దగ్గర వున్నదా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— దీనికి తగిన డబ్బు సేకరించడానికి పార్థసారథిగారు తోడ్పడితే తప్పకుండా యిలాంటివి చాలా కట్టించాలనే మా ఆశ.

[2nd February 1956

SRI P. VENKATASUBBAYYA:—My question about Pullampet tank is not answered Sir.

THE HON. SRI N. SANJEEVA REDDI:—Original గా చెప్పానండి పులంపేట project investigation ప్రారంభ మైందని. అన్ని నదులను కలిపి బాహుదా ఇంకా చెయ్యేరు వీటినన్నిటిని కలిపి ఒక పెద్ద ప్రాజెక్టు 70 వేల ఎకరాలకు నీరు పారే ప్రాజెక్టును investigate చేశారు. కాని వీటినన్నిటిని ఇక్కడనే bound up చేస్తే నెల్లూరు జిల్లాకు నీళ్లు రాకుండా నష్టము వస్తుందనే కారణముచేత ఆ major scheme ను bits, bits గా తయారుచేసి దీనిని small schemes క్రింద investigate చేస్తున్నారు.

SRI P. VENKATASUBBAYYA:—పుల్లంపేట Tank కు పుల్లంగేజి కాల్వ ఒక్కటే దాని supply channel క్రింద వుంది. యీ supply channel చెడిపోయివుంది. దీనికి repairs చేస్తారా అనే అడిగింది.

THE HON. SRI N. SANJEEVA REDDI:— దీనిని Pullampet Project అంటూ వుండినారు. మరి ఇంకా పుల్లంపేట Tank కు ఇది వస్తుందో రాదో నేను చెప్పలేను

Harijan Hostel run by Government in Vajayawada.

338—

*263 Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(*a*) whether a building has been rented in Vijayawada for locating the Harijan Hostel run by the Government; and

(*b*) if so, the rent agreed upon, and the name of the owner?

THE HON. SRI G. LATCHANNA:—

(*a*) Yes, Sir.

(*b*) The House of Sri V. Kurmaiah, M.L.A., has been taken on an agreed rent of Rs. 340 per mensem.

(ఎ) అవునండి.

(బి) శ్రీ వేముల కూర్మయ్య M.L.A. గారి యింటికి నెలకు 340 రూపాయల చొప్పున కట్టుకోవడమైంది.

Cumbli Weavers' Co-operative Societies in the State.

339—

*467 Q.—SRI N. C. SESHADRI:—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state—

(*a*) whether there are any Cumbli Weavers' Co-operative Societies in the State now; and

(*b*) if so, the number of them and where they are situated ?

THE HON. SRI D. SANJIVAYYA:—

(*a*) There are 7 Cumbli Weavers' Co-operative Societies in the Andhra State.

(*b*) They are situated in West Godavari, Krishna, Anantapur and Kurnool districts as shown below:—

Name of the cumbli weavers' co-operative society.		*Name of the district.*
1. Dharmajigudem Cumbly Weaver's Co-operative Society'		West Godavari.
2. Pedathummidi	do.	Krishna
3. Doddagatta	do.	Anantapur
4. Beluguppa	do.	Anantadur
5. Salkapuram	do.	Kurnool
6. Nitravati	do.	Kurnool
7. Pamulapadu	do.	Kurnool

Gunderu bridge over Srikakulam-Masulipatnam Road.

340—

*254 Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state whether the Government

consider the question of completing this year the Gunderu bridge of which all the pillars have been completed two years ago, over the Srikakulam-Masulipatnam Road?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—The bridge work will be completed in 1956. అధ్యక్ష! steel rods వచ్చాయి. మురుగుకాల్వల నీటిమట్టము తక్కువైన తర్వాత యీ పని ప్రారంభించి 1956 June ఆఖరులోపుగా పని పూర్తి ఆవుతుంది.

Tourist centres in the State.

341—

*476 Q.—SRI N. C. SESHADRI:—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) the number of tourist centres in the State now;

(b) the names of those tourist centres; and

(c) the steps taken by this Government to attract tourists?

THE HON. DR. B. GOPALA REDDI:—

(a) and (b) The Government do not maintain any official list of tourist centres in the State.

(c) The Government have suggested to the Government of India 16 places in the State for development as tourist centres at a cost of Rs. 33 lakhs during the Second Five-Year Plan. A list of the names of places suggested is placed on the Table of the House separately.

Tripartite Enquiry Committee Report.

342—

*266 Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

2nd February 1956]

(*a*) whether the Government have received Tripartite Enquiry Committee Report regarding Motor Transport; and

(*b*) if so, whether it will be placed on the Table of the House?

THE HON. SRI G. LATCHANNA:—

(*a*) Yes, Sir.

(*b*) Copies of the report with orders so far issued on some of the recommendations are placed on the Table of the House.*

(ఎ) అవునండి. Report వచ్చింది.

(బి) ఆ report లోని అన్ని సలహాలపై ప్రభుత్వము జారీచేసిన ఉత్తరువులతో బాటు ఆ ప్రతులను సభ్యుల మేజాపై వుంచబడినాయి.

Special Assistant Commercial Tax Officers in the State.

343—

*467 *Q.*—SRI N. C. SESHADRI:—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state—

(*a*) the number of Special Assistant Commercial Tax Officers in the State now;

(*b*) the number of cases of tax evasion detected by them for the year ending 1955; and

(*c*) the additional revenue secured by such detection by way of—

(1) Compound.

(2) Actual Tax?

THE HON. SRI D. SANJIVAYYA:—

(*a*) 15.

(*b*) 856.

(*c*) (1) Compounding fee—Rs. 19,508.

(2) Actual Tax—Rs. 2,09,339-15-3.

---

* *Vide* G.O No. 2383, dated 29th November 1955, Industries Co-operation and Labour Department.

[2nd February 1956

Appointment of peons, clerks, etc., in Panchayats.

344—

*275 Q.—SRI B. RATHNASABHAPATHI SETTY:—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state—

(a) whether it is a fact that the District Panchayat Officer has no power to appoint peons and clerks and scavengers; and

(b) if so, why?

THE HON. SRI A. B. NAGESWARA RAO:—

(a) and (b) The Honourable Member presumably refers to the Panchayat Establishment (peons, clerks and scavengers). Under section 34 (6) of the Madras Village Panchayats Act, 1950, the power to appoint the staff is vested in the executive authority of the panchayat, but not in the District Panchayat Officer.

II. MOTION UNDER RULE 24 OF THE ASSEMBLY RULES.

THE HON. DR. B. GOPALA REDDI:—Sir, I beg to move—

"That rule 24 of the Assembly Rules be suspended and the House do resolve to transact the official business on Thursday, the 2nd February 1956".ఇటీవల మనం non-official days ఎక్కువగా యివ్వడం లేదని ప్రతిపక్ష సభ్యులు చెప్పుతూవుండినారు. అయితే యిటీవల చాలా non-official days కూడా యిచ్చాము. ఇంకా యివ్వాలన్న వుద్దేశంకూడా వున్నది. కాని యిప్పుడు అత్యవసరమైనటువంటి సర్కారు పని వున్నది కాబట్టి యీ దినం దయచేసి సర్కారుపనిచేసి తరువాత 4వ తేదీనగానితరువాతగానిnonofficial day కేటాయించడానికి తప్పకుండా ఆలోచిస్తాం.

MR. SPEAKER:—The motion is that rule 24 of Assembly Rules be suspended.

SRI PILLALAMARRI VENKATESWARULU:—అధ్యక్ష! సర్కారుపని జరూరుగా కావాలని, పూర్తి కావాలని మేమ్కూడా కోరుతాము. కాని వారుఒక్కరోజులోనే అంతాకూడా పూర్తి చేసేస్తాము అని

[SRI PILLALAMARRI VENKATESWARLU

అంతగా చెప్పడంవల్ల ఒకవేళ చెప్పకుండామన్నప్పటికి 4 వ తారీకుదాకా non-official day postpone చెయ్యడం మంచిదికాదు. చివరిరోజున సాధారణంగా non-offiicial day పెట్టడంకూడా సరిఅయినదికాదు. అది పూర్తి లేకుండా చెయ్యటమే అవుతుంది. ఆఖరు రోజున మంత్రులుకూడా వుండరట. అందువల్ల తప్పకుండా రేపుమాత్రం non-official day గా fix చేసి, యెల్లుండి మిగిలిన business చేస్తే బాగుంటుంది.

MR. SPEAKER:—We shall have it on the 4th.

SRI PILLALAMARRI VENKATESWARULU:—Excuse me, Sir. మేము కోరేదేమిటంటే రేపు మాత్రం non-official day గా పెట్టమని.

THE HON. DR. B. GOPALA REDDI: 3 వ తేదికి నాలుగవ తేదీకి పెద్దదూరం లేదు. నాలుగోతేదీనాడు non-official business ఏర్పాటు చేసుకోవడం మంచిదీ.

SRI PILLALAMARRI VENKATESWARULU:—ఒక విజ్ఞప్తి Cabinet members కు తప్ప మిగిలిన వారందరికి సంబంధించిన విషయము యీ non-official day అనేది. అందు వలన యీ non-official day ని చిట్ట చివరిరోజున పెట్టడం యే మాత్రం సబబుకాదు. సాధారణంగా యే session లోను చిట్టచివరరోజు non-official day గా పెట్టుకోలేదు. దానికి seriousness వుండదు. చాలామంది మంత్రులుండరు. సభ్యులు వుండరు. Non-official day అని వెళ్లిపోవడం జరుగుతుంది. అలాకాక official day అయితే అంతావుంటారు. దాని seriousness ను maintain చేయవచ్చు. 3 వ తారీకుకు 4 వ తారీకుకు భేదం లేదని మంత్రిగారే ఒప్పుకొన్నారు. అందువల్ల 3 వ తారీకే పెట్టుకుందాము అని నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI:—Non-official resolutions లో కూడా అత్యవసరమైన వేమీలేవు.

SRI PILLALAMARRI VENKATESWARULU:—Estates Abolition Act ను amend చెయ్యాలనేటటువంటి ఒక ముఖ్యమైన తీర్మానం ఉన్నదే సభ్యులందరు దానిని ఆమోదించినట్లైతే ప్రభుత్వానికి డబ్బువస్తుంది. అనేకమంది ప్రజలకు లాభంకల్గుతుంది. అనేక విధాల వుపయోగం. మీకు వుపయోగంకోసం మేము అనేక తీర్మానాలు సూచిస్తున్నాము గాని ప్రభుత్వంవారు వాటి విషయమై ఆలోచించడంలేదు. అందు

SRI PILLALAMARRI VENKATESWARLU]

వల్ల యేది యేమైనప్పటికి 3 వ తారీకును non-official day గా fix చేయా లని కోరుతున్నాను. లేకపోతే ఈ రోజున non-official business చర్చించ వలెనని కోరుతున్నాను.

MR. SPEAKER:—We shall have the non-official day on the 4th.

SRI B. SANKARAYYA:— అధ్యక్ష! ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు యీమధ్య non-official days యెక్కువగా యిచ్చామన్నారు. ఇయ్యడంగాదు. యెన్నితీసుకొన్నారనేది గమనించాలి. Assembly నిబంధనలో "On Thurs day snon-official business shall have precedence" అని చెప్పివుంది. అంటే తప్పకుండా ప్రతి బేస్తవారంకూడా non official day వుండాలనివుంది.

MR. SPEAKER:—Every rule of ours has got an exception. That is the pity of it. Let us have it on the 4th.

SRI B. SANKARAYYA:— ముఖ్యమంత్రిగారు non-official days ఎక్కువగా ఇచ్చామని చెప్పతున్నారు. ఇప్పుడు ముఖ్యమైనటువంటి non-official business లేదంటున్నారు. అయితే ఈ rule యొక్క ఉద్దేశమేమో గమనించ గోరుతాను. గవర్నమెంటుకు అత్యవసరమైన కార్యక్రమం ఏదైనావుంటే non-official day ను official day గా మార్చాలిగాని లేకుంటే తప్పకుండా బేస్తవారం non-official day గా వుండటం అనేది న్యాయం. యీ సభలో 196 గురు శాసనసభ్యులుంటే ప్రభుత్వానికి సంబంధించినటువంటి మంత్రులు 7 గురికే వారానికి 5 రోజులుంటే, ఒక రోజు తక్కినటువంటి 189 మంది సభ్యులకు వుంది. ఇది ఒక పార్టీ question కాదు. అన్నిపార్టీలలోవుండేటటువంటి సభ్యులందరుకూడా యీ విషయంలో వాళ్ళ అభిప్రాయంకూడా తెలియచెయ్యాలి. ఇట్లా మార్చేటప్పుడు అన్నిపక్షాలుకూడా కలిసిఆలోచించుకొని మార్చాలి. Non-official day రేపు పెట్టుకొనేదాన్ని కూడా ముఖ్యమంత్రి ఒప్పుకొనడంలేదు. అఖరు రోజున సాధారణంగా యెవ్వరు వుండటంలేదు. కాబట్టి అఖరురోజు Non-official day పెడితే కోరంకూడా లెకుండా యిక Non-official days పనిలేదని చెప్పి జనానికి తెలిసేటట్టుగా ప్రభుత్వం చేయదల్చుకుంటే అ విధంగా చేయవచ్చును.

THE HON. SRI KALA VENKATA RAO:— మీ రంత వుంటే కోరం సరిపోతుంది.

2nd February 1956]

SRI B. SANKARAYYA:—మేము అంతావుండినా సరిపోదు. మేము 10 మందే వున్నాము. 10 మందివుంటేకూడా సరిపోదు అధ్యక్షుల వారుకూడా సభ్యుల హక్కులు కాపాడాలి. Parliament యొక్క Deputy Speaker శ్రీ అనంతశయనం అయ్యంగారు యిక్కడకు వచ్చినప్పుడు యిటువంటి విషయాలు చర్చకు వచ్చినపుడు Speaker గారు కూడా సభ్యుల హక్కులను కాపాడాలని చెప్పారు. సభ్యులకు వారంలో ఒక్కరోజుకూడా లేకుండా చేసేందుకు ప్రభుత్వం పరోక్షంగా ప్రయత్నం చేసేటప్పుడు అధ్యక్షుల వారు యీ విషయమై కలుగచేసుకోవాలని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER:—Order, order. We are now proceeding to the next item on the agenda. The opinion of the House is that 4th instant should be a non-official day. The Leader of the House says that to-day shall be converted into an official day. He is not speaking of the non-official day. I am providing you with a non-official day on the 4th. That is what I am saying. The question is:

> "That rule 24 of the Assembly Rules be suspended and the House do resolve to transact the official business on Thursday, 2nd February 1956."

The motion was carried.

III. MOTION UNDER RULE 22 (3) OF THE ASSEMBLY RULES.

THE HON. DR. B. GOPALA REDDI:—Sir, I beg to move that under rule 22 (3) of Assembly Rules, item 2 in the agenda, namely, the Madras Estates Abolition and Conversion into Ryotwari) (Andhra Amendment) Bill, 1956, be taken up first instead of item 1.

The motion was put and carried.

IV. GOVERNMENT BILLS.

THE MADRAS ESTATES (ABOLITION AND CONVERSION INTO RYOTWARI) (ANDHRA AMENDMENT) BILL, 1956.

THE HON. SRI K. CHANDRAMOULI:—Mr. Speaker, Sir, I beg to introduce the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Amendment) Bill, 1956, and move that the Bill be taken into consideration at once.

ఈబిల్లునుగురించి వివరాలు Statement of objects and reason-లో చాలా clear గా చెప్పాము. section 8 ప్రకారం ఇదివరకు tribunals constitute చేసి అప్పీళ్లు పరిష్కారము చేయవలసివున్నది. ఇప్పుడు రెండు ప్రాంతాలలో మాత్రము tribunals ఉన్నవి. ఈ tribunals లో ఉన్న ముగ్గురు మెంబర్లు ఒకే పర్యాయము కలుసుకున్నప్పుడు మాత్రమే నిర్ణయం చేయాలి. ఈ ముగ్గిరిలో ఎవరు రాకపోయినా ఏమీ చేయడానికి వీలులేక పోతున్నందువల్ల ఎస్టేటులను రద్దుచేయడంలో ఎక్కువగా ఆలస్యము అవడమువల్ల రైతులకు ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. ప్రభుత్వానికి కూడా ఇందువల్ల ఎక్కువ ఖర్చు అవుతోంది. అందువల్ల ఈ ముగ్గురు సభ్యులు గల tribunals ను తీసివేసి, ప్రతి జిల్లాలో ఉన్న జిల్లా జడ్జిని tribunals గా నియమించి వారిని ఈ cases అన్నీ చూడవలసిందిగా కోరుతున్నాము. ఆక్కడక్కడ కొన్ని జిల్లాలలో పని ఎక్కువగా ఉండడం వల్ల జిల్లా జడ్జి హోదాగల ఆఫీసర్లను appoint చేసి వారి ద్వారా ఈ కేసులన్నీ పరిష్కరించబడుతాయి. ఇది చాలా చిన్న బిల్లు సభ్యుల అందరు కూడా దీనిని ఆమోదిస్తే ముందు జరుగవలసిన పని కూడా చాలా తేలిగ్గా జరిగిపోతుంది. అందువల్ల ఈ బిల్లును అందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARULU:— అధ్యక్షా! ముందు ఒక ఎజెండాతో బయలుదేరి తరువాత ఇంకోదానిని తీసుకున్నాము. కాని మంత్రిగారు ఇది చిన్న బిల్లు దీనిని పూర్తి చేయండి వెళ్లిపోతాను అన్నారు. కాని వెళ్లిపోవడానికి వీల్లేదు అనుకొంటాను. దీని తరువాత వచ్చే Land Revenue Surcharge Bill కూడా వారిదే

ఇప్పుడు Estate Land Abolition Act ను amend చేస్తూ ఒక చిన్న సవరణ తీసుకువచ్చారు. అసలు ఈ బిల్లును సవరించాల్సిన అవసరము ఇంకా ఎంతో ఉన్నది. ఈ ఒక్క చిన్న సవరణ మాత్రమేకాదు. ఇంకా అనేక Clause లు దీంట్లోవున్నవి. Economics కు సంబంధించిన విషయములు చూచుకొన్నప్పటికి కూడా, 12, 18 క్లాజులను amend చేయవలసిన అవసరము ఉన్నదని మేము ఎన్నాళ్లనుంచో చెబుతున్నాము. కాని దాని విషయము మంత్రిగారు ఇంతవరకూ ఆలోచించలేదు. దీంతో పాటు దానిని కూడా ఆలోచించాలని మరల మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను.

ప్రతి జిల్లాలో ఉన్న జిల్లా జడ్జీలు ఈ ట్రిబ్యునల్సులో పనిచేస్తారని చెప్పారు. వారికి ఉండే పని పూర్తిచేసుకొని 1, 2 రోజులు ఈ పని చూచెందుకు ప్రత్యేకిస్తారా? లేకపోతే ఈ work చేయడానికి ఇంకో జిల్లా జడ్జిని ఇంకో అడిషనలు జడ్జీని ఎవరినైనావేస్తారా? Economy view point అని గోపాలరెడ్డిగారు అంటున్నారు. అడిషనలు జడ్జీని వేసినట్లయితే

[SRI PILLALAMARRI VENKATESWARLU

economy view point defeat అవుతుందని స్పష్టముగా అందరికి తెలిసిన విషయమే దీనివల్ల ప్రత్యేకంగా economy కనిపించడములేదు. గాని, దీనికే ఒకే జిల్లా జడ్జీ ఉండాలి. ముగ్గురు ఉంటెనే న్యాయము జరుగుతుందిగాని, ఆ ముగ్గిరిలో ఎవరు లేకపోయినా వారు pass చేసే తీర్మానములు అమలు జరిగేందుకు వీలులేదు. అందువల్ల ఒక జడ్జీనే ఉంటే న్యాయము జరిగేందుకు వీలుంటుంది. ఇది ముందు experimental గా చేస్తే బాగుంటుందని నా అభిప్రాయము.

SRI P. NARASIMHAPPA RAO:— అధ్యక్ష, ఇప్పుడు జిల్లా జడ్జీ అని చెప్పారు. మా శ్రీకాకుళము జిల్లాకు జిల్లా జడ్జీ లేదు. మాకు విశాఖపట్టణము, ఇచ్చాపురం, బరంపురం లగాయితూ అందరుకూడా విశాఖపట్టణము రావలసినదే. విశాఖపట్టణం వెళ్లడము చాలా కష్టము కాబట్టి అక్కడ ఒక సబ్-జడ్జి కోర్టు అయినా పెడితే బాగుంటుంది. దీనిని గురించి ఏమి ఆలోచించారని అడుగుతున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—అధ్యక్ష, ఇప్పుడు ఈ ట్రిబ్యునల్సులో జరుగుతున్నటువంటి అనుభవములను బట్టి చూస్తే ఈ బిల్లు చాలా అవసరము అవుతున్నది. సహజముగా ఎక్కువ మంది ట్రిబ్యునల్సులో వుండడము న్యాయమే. ఇప్పుడు న్యాయముకోసము చూస్తే, ఈ న్యాయము చాలా అన్యాయము అయిపోతుంది. అందువల్ల అన్ని judgments ను కూడా ఈ Estate Land Act మీద ముఖ్యంగా, ఈ కనాముల మీద విచారణలు జరిగి తీర్పు ఇచ్చినప్పుడు full tribunals కూర్చొని judgments ఇవ్వలేదు కనుక అవి ఒప్పుకోడానికి వీలులేదని హైకోర్టువారు త్రోసివేస్తున్నారు. అందువల్ల దానిని సవరించడం అవసరము. జిల్లా జడ్జీలకు ఎక్కువ పనులువుంటే వారి స్థానే వారి హోదాగల ఆఫీసరులను appoint చేయవచ్చును అని దీంట్లో వున్నది. అది సభబే! శ్రీకాకుళం నుంచి విశాఖపట్టణము పోవడం చాలా కష్టము అవుతుంది కనుక అక్కడ ప్రత్యేక ఆఫీసరును వేస్తాము అన్నట్లయితే దాంతోపాటు ఆ సమస్య కూడా పరిష్కారము అయిపోతుంది అనుకొంటాను. దానికి దీంట్లో provision వున్నది. అందువల్ల నేను ఈ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

SRI S. RANGANATHA MUDALIYAR:—Mr. Speaker, Sir, this is a Bill whose advent has been long waited for. It is quite welcome. The tribunal so far has not been working satisfactorily. Of the three members, one is the Revenue Divisional Officer and he has been of the sort of a Brahminic Bull; for, to what-

SRI S. RANGANATHA MUDALIYAR]

ever the District Judge, who is the President, said he simply shook his head; and the other member, who is a Sub-Judge, is redundant and is needless. This measure goes a long way to effect retrenchment and economy so far as Government is concerned. It is quite desirable. But the question now is, whether by entrusting this work to the District Judge, the District Judge will not put off this tribunal work, on the ground that he has the sessions work and other work. If the District Judge is to be entrusted with this work, there must be a directive to the District Judge to transfer all appeals pending on his file to the Subordinate Judge, I mean, civil appeals. All civil appeals should be given away to the Subordinate Judge, and the District Judge should be asked to do this tribunal work and the sessions work only. Now that Government are proposing to appoint additional Sessions Judges also, it is likely that District Judges may get relief even with regard to sessions work. So it has been a proper arrangement and a well thought out one that only the District Judges should be entrusted with this work. I request the Government to put this scheme into effect as early as possible. In the first place there will be economy; in the second place there will be speedy disposal of the cases and in the third place there will be all round satisfaction. I welcome the Bill most heartily.

SRI T. V. RAGHAVULU:— అధ్యక్ష! ఇప్పుడు ఈ ట్రిబ్యునల్సు సక్రమంగా పని చేయడానికి జిల్లా జడ్జీల నియామకము చేయడము విషయములో ఈ బిల్లును తెచ్చినందుకు మంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. ఈ బిల్లు చదివినట్లయితే, అందులో జిల్లా జడ్జీగాని, జిల్లా జడ్జి హోదాగలవారుగాని అని ఉన్నది. ఇప్పుడు రెండు ట్రిబ్యునల్సు మాత్రమే పనిచేస్తున్నాయి. ఇప్పుడు ప్రతి జిల్లాకు ఒక ట్రిబ్యునలు ఉంటుందని, దానిలో ఆ జిల్లా జడ్జిగాని, జిల్లా జడ్జి హోదాగలవారుగాని పనిచేస్తారని మంత్రిగారు చెప్పినదానికిఅర్థము రావడములేదు. Statement of objects and Reasons లో మాత్రమే అని చెప్పారు. అందువల్ల బిల్లు మరొకసారి చూడమని మనవి చేస్తున్నాను.

2nd February 1956]

SRI S. VEMAYYA:— అధ్యక్ష! బహుదీర్ఘ కాలమునకు రైతులయొక్క ఇబ్బందులను గమనించి ఈ బిల్లును తీసుకువచ్చినందుకు చాలా సంతోషిస్తున్నాము. కాని ఈ బిల్లు తీసుకువచ్చినందువల్ల ఎంతవరకు లాభము ఉంటుంది అనేది పరిశీలించవలసి ఉన్నది. అయినప్పటికి ప్రతి జిల్లా జడ్జికి ఈ పని అప్పగించి సాగించుడము అనేదాంట్లో, చారికి జిల్లాలోవున్న బహు కార్యములవల్ల ఈ పనులు ఇంకా ఎక్కువ ఆలస్యము కావడానికి అవకాశ ముంటుందా అని సందేహము కలుగుతున్నది. అయినప్పటికి వీనికి ప్రత్యేకంగా త్వరగా ఈ కెసులు విచారించేడానికి దీర్ఘ కాలము వాయిదాలు పడకుండా ఉండడానికి వీలుగా దానికి ఏదైనా ప్రత్యేకమైన rules వేసి జిల్లా జడ్జీలకు circulars పంపించినట్లయితే ఇది బాగుంటుందని నేను భావిస్తున్నాను.

అంతేకాకుండా ఇప్పుడు ఉన్నటువంటి ట్రిబ్యునల్సువల్ల అనేక వాయిదాలుపడి, కేసులు పరిష్కారము కాకుండా తిరిగి రావడము జరుగుతున్నది. చాలాబాధలు అనుభవించవలసి వస్తున్నది. దానిని నివారించాలంటే ప్రత్యేకించి కొన్ని దినాలల్లో ఇది విచారించడానికి ప్రత్యేకంగా ఒక విధానం అవలంబించడానికి మంత్రివర్గము తాఖీదులు పంపించినట్లయితే, ఈ బిల్లు తీసుకువచ్చినందువల్ల ఫలితము కనబడుతుంది. కాని ఊరికె బిల్లు పంపించినఎడల ఇప్పుడు ఉన్నదానికంటె ఇంకా దీర్ఘకాలం ఆలస్యము కావడము అవుతుంది. మేము ఇప్పుడు ఉన్నపని చేసుకోలేకుండాఉంటే, ఈపని అదనంగా మాకు తీసుకువచ్చి పెట్టారని జడ్జీలు భావించేవిధానం గనుక తీసుకవచ్చినట్లయితే ఇంకా ఎక్కువ ఇబ్బందులు కలుగుతాయి కాబట్టి ఇది గమనించాలని నేను మీద్వారా ప్రభుత్వమువారిని కోరుతున్నాను.

SRI B. SANKARAIAH:— అధ్యక్ష! ఇప్పుడు ఈ estates సందర్భములో ప్రస్తుతము రాష్ట్రములో వున్నటువంటి యిబ్బందులు గమనించినట్లయితే, ట్రిబ్యునల్సు పరిశీలించవలసిన సమస్యలు చాలా తక్కువ అని చెప్పవచ్చును. 100 కి 90 కేసులు వున్నట్లయితే, అసలు 90 కేసులు సెటిల్‌మెంటు ఆఫీసర్లు సరిగా పరిష్కరించనందువల్ల ఎక్కువగా ఇబ్బందులు వస్తున్నాయి. సెటిల్‌మెంటు ఆఫీసర్లు తీర్పు ఇచ్చినతరువాత ఆ కేసును ట్రిబ్యునల్సు పరిశీలించాలి. ఇంకా తీసుకోవలసిన ఎస్టేటు తక్కువ వున్నాయి. ఈ తీసుకున్నటువంటి estates అన్నింటిలోకూడా ఏదో ఒక విధమైనటువంటి బినామీ పట్టాలసమస్య ప్రధానముగా వున్నది. ఇప్పుడు ప్రభుత్వము Estate Abolition Act లో ఇచ్చినటువంటి rules కు వ్యతిరేకంగా అక్కడ వుండేటటువంటి భూములను అన్యాక్రాంతము చేశారు. ఈ విషయమై నిత్యము రైతులందరూ ఆవేదన పడుతుంటే వీనిని ఎంత కాలానికికూడా ఈ settlement officers పరిష్కారము చేయకుండా

[2nd February 1956

(2) THE ANDHRA LAND REVENUE (SURCHARGE) BILL, 1956.

Message from the Governor.

MR. SPEAKER:—I have to announce to the House that the following message dated the 17th January 1956 has been received from the Governor of Andhra:

> "In pursuance of Article 207, clause (1) of the Constitution of India, I, C. M. Trivedi, Governor of Andhra, hereby give my recommendation to the introduction in the Andhra Legislative Assembly of the Andhra Land Revenue (Surcharge) Bill, 1956."

THE HON. SRI K. CHANDRAMOULI:—Mr. Speaker, Sir, I beg to introduce the Andhra Land Revenue (Surcharge) Bill, 1956, and move that the Bill be taken into consideration at once.

ఈ బిల్లులో ఉన్నటువంటి ప్రధానమైనటువంటి ఉద్దేశాలు, దీన్ని తీసుకురావడానికి కారణాలు; యివన్నీ గూడ "statement of Objects and reasons"లో చాలా వివరంగా ఇవ్వబడిఉన్నాయి. అయినప్పటికి, రెండు, మూడు విషయాలు గౌరవ సభ్యుల యెదుట కొంత వివరంగా మనవిచేస్తున్నాను. ఈ బిల్లులో ఉన్నటు వంటి విషయాలు ముందుచెప్పి తరువాత ఉద్దేశాలుచెప్పితే బాగుం టుందని ఆనుకొంటాను. ఈ బిల్లు యీ ఒక్క fasli కి మాత్రమే అమలులో ఉంటుంది. రెండవది ఇందులో విధించబడి నటువంటి Rates

ఒక రూపాయనుంచి	10 రూపాయల వరకు		0—1—0
,,	100	,,	0—2—0
,,	500	,,	0—4—0

అంతకు పైన అయితే, రూ 0—8—0 లు. ఈ విధంగావుంటాయి. తరువాత దీంట్లో యింకొక విశేషముంది. ఇదివరకు Land revenue మీద, Education cess అని, Local cess అని మొదలైనవి ఉన్నాయి. ఆ సెస్సులమీద యిది అన్వయించదు. రెండవది ఇదివరకు ఇనాములలో Quit rent, జోడి, ఇటువంటివి ఉన్నాయి. వాటిని ఈ మధ్య enhance చేశాము. ఆ enhanced rates కాక ఈ Quit rent, జోడిమీదమాత్రమే ఇది అమలులోకి వస్తుంది ప్రస్తుతము. ఇవి దీంట్లో ఉన్నటువంటి విషయాలు. ఇక ఈ బిల్లు తీసుకురావడంలోని ఉదేశం గౌరవ సభ్యులందరికి

[HON. SRI K. CHANDRAMOULI

తెలుసు. ఇప్పుడు మనము పెద్ద అభివృద్ధికరమైనటువంటి విధానాలు పెట్టుకొని పైకిపోవాలనిఉత్సాహముతో వున్నటువంటిరోజులివి. అందువల్ల ఒక planned విధానం చేసుకొని ఆ విధంగా చేస్తున్నాము. అయితే దీనికి డబ్బుకావాలి. మన Capital works వాటికి తరువాత returns వస్తాయనుకొన్నాం, revenue budget లో మనము ఇదిపరకే చాలా లోటుగా ఉన్నాము. ఈ లోటు పెరుగుతున్నంతవరకు, మనము దానిని తగ్గించనంతవరకు మనము ఏ అభివృద్ధిని చేసుకోడానికి అవకాశముండదు. అంతేకాక, రాబోయేటటువంటి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కూడా మొదట్లో 135 కోట్లు అనుకొన్నాము,తర్వాత అది క్రమంగా దిగజారుతున్నది. దిగజారి, దిగజారి ఇప్పుడు 116 కోట్లకు వచ్చింది. ఇంకా మనము ఏదైన ఒక విధంగా కనుక ఈ Revenue deficit ను సరిచేసుకోకుండా ఈ విధంగానే ఉందామన్నట్లైతే మొత్తము Plan అంతా close చేసి కూర్చోవలసి యుంటుంది. పోనీ ఎక్కడికైనా అప్పు తీసుకుందామంటే, దీనికి కూడా కొన్ని హద్దులు వుంటాయి. మన మీద సంపూర్ణమైన విశ్వాసముండి మన ఆర్థిక పరిస్థితులు బాగుంటేనే గాని మనం ఎక్కడెకైనా అప్పుకు పోవడానకి అవకాశాలు ఉండవు. మనము ఇప్పుడు యిటువంటి చిన్న Taxes వేసుకొన్నప్పటికి ఇంక కొంత అప్పుగా కేంద్ర ప్రభుత్వము నుండిన్నూ, ప్రజలనుంచికూడ తీసుకురావలసియుంటుంది. కేంద్రప్రభుత్వము కూడ ఈ Plan ను అమలు జరుపడానికి వేల కొలది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టే తమ విధానంలో సుమారు 250 కోట్లు రాష్ట్రాలనుంచి వస్తుందనే లెక్కవేసుకొని ఆ Plan వేసుకొని మన Plans కూడ approve చేసినారు. ఈ కారణాలవల్ల ఇప్పుడు కొంతవరకుమనము పన్నులువేసుకొనిఆర్థిక సౌష్టవాన్నిచేకూర్చుకోక పోతే, ఏవిధంగానైన Budget లో ఉన్నటువంటి లోటును తగ్గించుకోడానికి ప్రయత్నించకపోతే, ఏ మార్గాన, ఎటుచూచినా మనమేమి పనిచేసుకోడానికిగాని ముందుకు పోవడానికిగాని అవకాశముండదు. పైపెచ్చు ఉన్నవాటినికూడా తెగ్గోసుకోవలసినటువంటి అవకాశాలు కూడ ఏర్పడుతాయి. ముందుకుపోలేక పోవడమే కాకుండా వెనుకకు పొయ్యేటటువంటి పరిస్థితులు ఏర్పడుతాయి. అటువంటిది మన రాష్ట్రములో జరుగడం న్యాయంకాదు. అన్ని రాష్ట్రములు ముందుకు పోతున్నప్పుడు మనము మాత్రము ఏమిచేయకుండా, ఆర్థికంగా కొన్ని ఏర్పాట్లు చేసుకోకుండా వెనుకకు పోతామనే అభిలాష ఎవరికి ఉంటుంది? ఏ సభ్యులకుగాని అటువంటి అభిప్రాయము వుంటుందని మాత్రము నేనుఅనుకోను. అందువల్ల

HON. SRI K. CHANDRAMOULI]

వెంకటేశ్వర్లుగారు ఇది complicated bill అని అనుకొన్నా ఇది చాలా స్వల్పమైనటువంటి బిల్లు. ఇది అవసరంగా యిప్పుడు జరగాలి. ఇప్పుడు జరుగక పోయినట్లైతే, మన ప్రణాళిక లన్ని కూడ చెడగొట్టుకున్నటువంటి వారమవుతాము. ముందేమి పనిచేసుకోడానికి అవకాశము కలిగించుకోకుండా ఇతర రాష్ట్రాల యితర ప్రదేశాల దృష్టిలో మనము అపహాస్యమైనటువంటి పరిస్థితిలో ఉంటాము. ఈ బిల్లు ప్రకటనకూడ చేయబడింది. ప్రజల నుంచి కూడ ఎక్కడ objections యింతవరకు రాలేదు. దీనిమీద సుమారుగా ఎంత ఆదాయం వస్తుందని అడిగారు. కొంచెము హెచ్చు తక్కువ సుమారు 45 లక్షలు ఆదాయము రావచ్చునని అంచనా వేయబడింది. ఆప్పటికి ఇంకా Revenue budget లోటులోనే ఉంటాము. అందువల్ల నేను ముఖ్యంగా మనవి చేసేది. ఈ బిల్లు యీ ఒక Fasli కి మాత్రమే గనుకనూ, మన అదృష్టవశాత్తు ప్రజలలో ఎక్కడనుంచి కూడ దీనికి ఏలాంటి అభ్యంతరములు రాలేదు గనుకనూ, గౌరవ సభ్యులందరు దీనిని ఏకగ్రీవంగా ఒప్పుకొంటె చాలా సంతోషంగా ఉంటుంది. ఆ విధంగా చేయవలెనని కోరుచున్నాను.

MR. SPEAKER:—Motion moved that the Andhra Land Revenue (Surcharge) Bill, 1956, be taken into consideration.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Sir, I beg to move that the Andhra Land Revenue (Surcharge) Bill, 1956, be circulated for eliciting public opinion.

The amendment was duly seconded.

SRI S. VEMAYYA:—Sir, I beg to move that the Andhra Land Revenue (Surcharge) Bill, 1956, be circulated for eliciting public opinion.

The amendment was duly seconded.

SRI A. VENKATRAMA RAJU:—Mr. Speaker, Sir, I beg to move that the Andhra Land Revenue (Surcharge) Bill, 1956, be referred to a Select Committee.

The amendment was duly seconded.

SRI PILLALAMARRI VENKATESWARLU:— Sir,15 లక్షలు వచ్చే బిల్లుకే ఒకటిన్నర రోజో, రెండు రోజులో చర్చించి ప్యాసు చేయడానికి టైము యిచ్చారు. ఇక 45 లక్షలు వచ్చే బిల్లుకు ఎన్ని రోజుల టైము తీసుకుంటుందో ఆలోచించండి. ఇప్పుడు యీ బిల్లును గురించి ముందుగా Opposition పార్టివారే మాట్లాడడము సాంప్రదాయముగా వస్తున్నది. కాబట్టి, ఆ విధంగా మమ్ములను ముందు మాట్లాడ నివ్వండి.

MR. SPEAKER:—Order, order. I have called on Sri P. Narasimhappa Rao to speak first.

SRI P. NARASIMHAPPA RAO:— అధ్యక్షా! ఈ బిల్లును యీ రోజున చంద్రమౌళి గారు తెచ్చినందులకు నేను దీన్ని గురించి కొన్ని విషయాలు మాట్లాడదలచాను. ఎందుకంటే, యీ బిల్లు ద్వారా పన్నులు వేయబోతున్నారని రైతాంగములో హెచ్చు గోలగా వున్నది. ఈ బిల్లు విషయములో నేను చెప్పదలచింది ఏమిటంటే ప్రభుత్వముచ్చారా అన్ని పనులు ప్రజలకు కావాలంటే, వాటికి డబ్బు కావలసివుంటుంది. అయితే యీ డబ్బు ఏ విధంగా వస్తుందనేది ఒక సమస్య. ఇది ఏలాగు వస్తుంది? రైతులందరికి కలిపి ఏకముగా వేయకుండా ఒక రూపాయ లగాయతు వేరు వేరు శిస్తులు కట్టే వారికందరికి గూడ రకరకాల పన్నులు వేయాలని యీ బిల్లులో సూచించబడ్డది. కాని సన్న కారు రైతులు అంటే నూరు రూపాయలకు లోపుగా పన్ను కట్టేవారు యీ పన్నువల్ల ఎక్కువగా దెబ్బ తింటారని నా అభిప్రాయము. సన్న కారు రైతులు ఎప్పుడూ గూడ కష్టములు అనుభవిస్తూనే వుంటారు. వారికి Medical aid కావాలన్నప్పుడు దగ్గరలోవున్న హాస్పిటల్‌కు పోయి కొద్దోగొప్పో డబ్బు ఖర్చుచేస్తేగాని, అతనికి ఆ Medical aid అనేది లభించదు. ఇక విద్య విషయములో అతని పిల్లలను చదివించుకోవాలంటే, ఏ పట్టణమునకో కుటుంబముతో సహా పోయి, అక్కడ వేరే కుటుంబము, గృహవసతులు వగైరాలు ఏర్పాటు చేసుకుంటేగాని, యీ విద్య తన పిల్లలకు నేర్పించటానికి వీలు వుండదు. ఈ మూలముగా అతనికి ఖర్చే గాని, ఉచితముగా రావడములేదు. పైగా యితర సౌకర్యాలుకూడ వుండవు. కాబట్టి యీ విధమైన పన్ను యీ సన్నకారు రైతులమీద వేసి వసూలుచేసే బదులు, ప్రభుత్వము యింకొక విధముగా యీ డబ్బును సేకరించవచ్చును. ప్రభుత్వము డబ్బు సేకరించాలంటే, అనేక విధములు ఉన్నవి. అందువల్ల నూరు రూపాయలలోపు శిస్తు కట్టేవారిని మినహాయించవలసిందిగా వారికి ఏ విధమైన పన్నుగూడ వేయకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను, ఇంకను పెద్దవారికి రూపాయకి రూపాయ పన్ను వేసినను పరవాలేదు. ఒక విధముగా కాకపోయినా పెద్దవాళ్ళకు ఖర్చులు ఊంటూనే వుంటాయి. కాబట్టి వారు ఏ విధంగానైనా యీ ఖర్చులు భరించగలరు. పెద్దవాళ్లు పెద్ద వాళ్లను చూడటానికి వీలుంటుంది. ఉదాహరణకు మంత్రిగారిని చూడా

లంకే, పెద్దవాళ్ళకు వీలు అవుతుంది కాని, చిన్నవాళ్ళకు వీలుండదు. పెద్ద వాళ్ళను పెద్దవాళ్ళు చూడగలుగుతారుగాని, చిన్నవాళ్ళకు వీలుపడదు. అందువల్ల చిన్నవాళ్లకు ఎక్కువగా సహాయం చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇప్పుడు ప్రభుత్వము రాష్ట్రములో చేయవలసిన కార్య క్రమములు ఎన్నోవున్నవి. ఈ పనులకుగాను సుమారు 5½ కోట్ల రూపాయలు ఖర్చు అవుతుండని అంచనావేస్తున్నారు. ఈ పనులన్నీ త్వరలో చేయమని ప్రభుత్వాన్ని తొందర చేస్తున్నాము. అయినప్పటికినీ ప్రభుత్వము ముఖ్యంగా సన్నకారు రైతులను మినహాయించాలని అంటాను. ప్రభుత్వానికి డబ్బు రావాలని అంటే పెద్ద పెద్దవాళ్ళకు యిళ్ళు వుంటున్నవి. రాష్ట్రములో Machines, మిల్లులు, Factories, సినిమాలు, వగైరాలు ఎన్నో Towns లో వుంటున్నవి. వీటి అన్నింటిమీదను అదనముగా పన్నువేసి, నూరు రూపాయల లోపు శిస్తు చెల్లించే రైతులను మాత్రం మినహాయించాలని అంటాను. చిన్న రైతులకు ప్రభుత్వం వుపకారం చేయాలని అంటాను. రాష్ట్రములో ఎక్కువగా బాధపడేవారు కష్టము అనుభవించేవారు యీ సన్న కారు రైతులే, గనుక, వాళ్ళను యింకను బాధించి లాభములేదు. పెద్ద వాళ్ళకు ఎన్నో అవకాశాలు. (Interruption).

ఓట్ల కొసము అని అంటున్నారు కాని, ఓట్లకోసము యిప్పుడు నేను యా విధంగా చెప్పడములేదు. ఇది Election Campaign కాదు(Interruption) పెద్దవాళ్లకు పన్నులు ఎక్కువగా వేయటానికి నేనుకూడ ఒప్పుకుంటున్నాను. పెద్దవాళ్లమీద రూపాయకు రూపాయ వేయమనే అంటున్నాను. కాబట్టి సన్న కారు రైతులుఅంటే నూరు రూపాయలలోపు శిస్తు చెల్లించేవారికి ఉపకారము చేస్తూ, అంతకు పైగా చెల్లించే పెద్ద రైతులమీద హెచ్చు పన్ను విధించవలసిందిగా కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

(At this stage Mr. Deputy Speaker occupied the Chair.)

SRI M. RANGAYYA:— అధ్యక్ష! ప్రభుత్వమువారు ప్రవేశ పెట్టిన యీ Land Revenue Surcharge Bill ను సంపూర్ణముగా, సంతృప్తికరంగా, మనస్ఫూర్తిగా, హృదయపూర్వకంగా బలపరుస్తూ నేను యిక్కడ నిలబడ్డాను. అసలు మన ఆంధ్రరాష్ట్రము యొక్క ఆర్థిక స్థితి నానాటికి దురవస్థలలోనికి వస్తున్నది. గత రెండుసంవత్సరాలలోను మామూలుగా రాష్ట్రములో దైనందిన కార్యక్రమాలు జరపడములో మనకు 11 కోట్ల వరకూ లోటు వచ్చింది. మరల వచ్చే సంవత్సరం కూడా లోటు రాబోతున్నది. మామూలుగా మన బడ్జటును balance చేయటానికి చాల కష్టతరమౌతున్నది. ఇటువంటి పరిస్థితులలో యీ Land Revenue Surcharge Bill ను ప్రవేశపెట్టడము యెంతో అవసరమనే నేను భావిస్తున్నాను. ఈ బిల్లు విషయంలో మన రెవిన్యూ మంత్రి చంద్రమౌళిగారు యిది మన రాష్ట్రంలో

వున్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా యీ సంవత్సరమునకు మాత్రమే వర్తింప జేస్తున్నాము. కాని వచ్చే సంవత్సరం మాత్రం యీ బిల్లుయొక్క అవసర మును గూర్చి మనమందరము కూర్చుని చర్చించుకొవచ్చుననిన్నీ, యిది యీ సంవత్సరమునకు మాత్రమే ననిన్నీ, అందుపల్ల సభ్యులు ఏ విధం గాను అందోళన చెంద నవసరం లేదని చెప్పారు. ఈ బిల్లు యీ ఒక్క సంవత్సరంవరకే వర్తిస్తుందని బిల్లులోనే నమోదు చేయబడ్డది. కాబట్టి యీ బిల్లు విషయంలో సభ్యులు ఆదుర్దాపడనవసరం లేదు. సభ్యులయొక్క అభిప్రాయంలో యిది యీ సంవత్సరంవరకేనని తరువాత ప్రతి సంవ త్సరం దీన్ని పొడిగించుతూపోతారేమో ననే అభిప్రాయం వుంచుకోనక్కర లేదని మంత్రిగారు చెప్పారుగనుక, యీ బిల్లువిషయంలో మనకు యెలాంటి ఆదుర్దా అవసరంలేదని అంటున్నాను.

రెండవ విషయం ఏమిటంటే, యీ Land Revenue Surcharge Bill graded taxation ను సూచిస్తున్నది. Composite Madras రాష్ట్రములో రూపాయికి రెండు అణాలు చొప్పున ఒక uniform rate ను నిర్ణయించి యున్నారు. మన స్టేటులో ఆ విధంగా కాకుండా graded cystem of taxation ఏర్పాటు చెశారు. అంటే ధనికుడు అయినా వాడి మీద యెక్కువ శిస్తు వేస్తున్నారు. రైతు అనేవాడు యెవరైనా సరే పది రూపా యల లోపు శిస్తు చెల్లిస్తూవుంటే, అతనిమీద రూపాయికి ఒక అణామాత్రమే పడుతున్నది. తరువాత పది రూపాయలు మొదలు నూరు రూపాయలవరకు చెల్లించేవాడికి రూపాయికి రెండు అణాలనియు, తరువాత అయిదు వందల వరకూ నాలుగు అణాలని, ఆ పైవారికి ఎనిమిది అణాలనియు వేయటానికి ప్రభుత్వము ఉద్దేశించి యీ బిల్లు తెబడింది. కాబట్టి రైతుయొక్క తాహతు కొద్దీ యీ Surcharge తగులుతుంది. దీనికే graded system అని అంటారు. అంతేగాని, మద్రాసులో మూదిరిగా అందరికీ ఒకే uniform rate లేదు. మన దేశములో మనము ఏ system అయితే కోరుకుంటున్నామో అదే సిష్టమునీద యీ బిల్లు తెబడింది. ఇది మన దేశములో ప్రవేశపెట్ట నుద్దేశిం చిన సోషలిస్టు సమాజాని కనుగుణంగా వుండే ప్రాతిపదికయే యిందులో వున్నది. సభ్యులందరు దీనిని గమనిస్తారని ఆశిస్తున్నాను.

తరువాత సభ్యులలో కొందరు యెక్కువగా యీ surcharge గ్రామీ ణులమీద పడుతున్నదని, రైతులమీద పడుతున్నదని, పట్టణవాసులమీద పడడములేదని విమర్శించుతూ మాట్లాడుతున్నారు గ్రామీణులమీద, రైతుల మీద పడుతున్నది వాస్తవమే. ఇందులో కొంతవరకు సత్యము వున్నది. కాని అంతా సత్యముకాదు. మన రాష్ట్రంలో నూటికి 75 నుంచి 80 మందివరకూ రైతులు వున్నప్పుడు, యిందులో చాలా భాగము గ్రామీణులే అయినప్పుడు యీ పన్ను యెక్కువగా గ్రామీణులమీదనే పడుతున్నట్లు కనబడు చున్నది. కాని యిందులో అందరూ గ్రామీణులు కాదు. పట్టణవాసులుకూడ వున్నారు. పట్టణవాసులు అనగా, పట్టణములలో భూమివున్న ప్రతి మానవుని

మీద యీ పన్ను పడుతున్నది. ఈ Surcharge ఒక సంవత్సరంవరకే అమలులో వుంటుంది గనుక రాబోయే సంవత్సరంకూడ దీన్ని వర్తింపజేస్తారనే ఆతురత మనకు వుండ నవసరంలేదు. కారణమేమిటంటే, యీ విషయం యీ బిల్లులోనే స్పష్టపరుపబడియున్నది. కాబట్టి రాబోవు సంవత్సరం మనమందరము కూర్చుని యీ బిల్లును గురించి వచ్చే కర్తవ్యము నిర్ణయించవచ్చును. దీనికి తగినంత అవకాశము యీ బిల్లులోనే వున్నది. కొంతమంది సోదర సభ్యులు మాట్లాడుతూ, యీ surcharge town people మీద వేయడములేదని విమర్శించారు. ఈ విషయంకూడ రాబోవు సంవత్సరం మనము ఆలోచించవచ్చును. నేను చెప్పే విషయం ఒకటి గమనించగోరుతాను. పట్టణములలో Entertainment tax అని, Sales tax అని factories వగైరాలమీద వేసే పన్ను అని వున్నవి. అవి మనము అధికం చేయవచ్చును. ఇటువంటివి అనేక మార్గాలు వున్నవి. ఇవి అన్నీ అన్వేషింప చేయటానికి ప్రభుత్వం సిద్ధముగా వున్నది. ఇది ప్రభుత్వ దృష్టిలో లేదని మనలో యెవరుగూడా భావించ నక్కరలేదు. ఈ విషయముగూడ ప్రభుత్వ దృష్టిలో వున్నది. ఈ బిల్లు విషయంలో నేను ప్రత్యేకించి మాట్లాడేదేమిటంటే, యిప్పటికి సుమారు 60 సంవత్సరాలుగా ధాన్యము బస్తా ఒకటింటికి నాలుగు, అయిదు రూపాయలు ఖరీదు వుండేది. అట్లాంటిది యిప్పుడు బస్తా ఒకటింటికి 15 రూపాయలు మొదలు 20 రూపాయలవరకూ అమ్ముచున్నది. అంటే బస్తా ఒకటింటికి ఖరీదు నాలుగు, అయిదు రేట్లు పెరిగింది. కాని సగటున చూస్తే కనీసం మూడు రెట్లు అయినా ధాన్యం ఖరీదు పెరిగిందని చెప్పకతప్పదు. అటువంటప్పుడు యీనాడు రైతులనండి, గ్రామీణులనండి, వారిని కొంతవరకైనా పన్ను భారము భరించమని ప్రజాప్రతినిధులమైన మన మందరము బోధించినట్లయితే, వారికి యెట్టి అభ్యంతరం వుండదని నా విశ్వాసము. మనమందరముకూడ మనమన నియోజకవర్గములలో వున్న గ్రామాలకు వెళ్ళి వారికి సరియైన entertainment కలుగజేస్తే వారిలో సరియైన దృక్పథం కలుగజేయవచ్చునని, అది వారు అంగీకరిస్తారని నా అభిప్రాయము.

మనమందరముకూడా గ్రామాలలోకి వెళ్ళి వారికి నచ్చచెప్పి సరి అయిన దృక్పథం చూపించితే గ్రామీణులు అందరు అంగీకరిస్తారని నా ఉద్దేశ్యము. మనము స్వతంత్రం కావాలని కోరినాము. ఆ స్వతంత్ర సమరంలో రైతులు పాల్గొన్నారు. వారే యీ స్వతంత్రం మనకు సంపాదించారు. అటువంటి స్వతంత్రం వచ్చిన తరువాత దేశాభివృద్ధికి ఎప్పుడూకూడా అడ్డుపెట్టరు. దేశాన్ని సౌభాగ్యవంతం చెయ్యడానికి రైతులందరు వ్యతిరేకింపరని నా అభిప్రాయము. మనము గ్రామాలకుపోయి రైతులకు, గ్రామీణులకు ప్రభుత్వ దీన స్థితి వివరించి చెప్పి మన ఆర్థిక స్థితి బాగుచేసికొనకపోతే మన రాష్ట్రం దరిద్ర స్థితిలోకి వస్తుంది. తమ స్వతంత్రపోరాటంలో తమ ఆలుబిడ్డలను జైళ్లకు పంపినవారు యీ మాత్రం స్వల్పమైన పన్ను భారాన్ని యీ

పసలీకి భరించటానికి సంశయ పడరు. వారు సంసిద్ధముగా వున్నారు. వారు వెనకవుంటే లోటు మనది కాని వారిది కాదు. గ్రామీణులకు తగినంత ఎడ్యుకేషను లేనిదే, మన ఆర్థిక స్థితి యే విధముగా వున్నది? మనము వున్న పరిస్థితులను నచ్చచెప్పకపోతే వారు పెడమార్గం తొక్కవచ్చును. మనం వారికి సరిగా నచ్చచెప్పినపుడు వారే ముందుకు వచ్చి మనం అడిగినదానికన్న యెక్కువ యివ్వవచ్చును. దేశభారం మొయ్యడానికి, దేశాన్ని ముందుకు తీసుకునివెళ్ళడానికి వారు తోడ్పడుతారని నావిశ్వాసం. సోదరులందరు దీనిని అమోదించవలెనని నేను కోరుచున్నాను.

SRI M. NAGI REDDI:— అధ్యక్ష! ఇప్పుడు మళ్ళీ సర్‌ఛార్జి బిల్లును మరొక దానిని తీసుకొని వచ్చేరు. ఈ సంవత్సరమే మనము అనేక రకములైన పన్నులను తీసుకొనివచ్చినాము. అందులో ఇది ఒకటి మొత్తంగా పన్నులు పెంచడానికి వ్యతిరేకమా? సర్‌ఛార్జి బిల్లుకుకూడా మేము వ్యతిరేకులము కాము. మీరు స్థాపించబోయే సోషలిస్టు సమాజానికి కావలసిన విధముగా మొయ్యకలిగినవారి మీద పన్నులు పడతాయా అనేది వున్నది. ఆచరణలో మేముకూడా సోషలిస్టు పాట్రను ఆఫ్ సొసైటీకి పన్నులు వేస్తున్నాము అనేది తప్పితే ఆచరణలోకి వచ్చేటప్పటికి పన్నులు యెవరిమీదపడవలెనో వారిమీద పడకుండా మోయలేనివారిమీద పడుతున్నట్లు యీబిల్లువల్ల తెలుస్తుంది. ఎందుకంటే Land Reforms కమిటీ మద్రాసు రాష్ట్రములో వుండగానే ఒకటి యేర్పరచినారు. అది పన్నుల విధానాన్ని పరిశీలించినపుడు వారు వ్రాసినది యేమిటంటే యిప్పుడు పన్నుల విధానం సరిగా లేదని, దానిలో మార్పులు రావలెను. రీసెటలుమెంటు తరువాత పన్నులలో మార్పు వున్నదనిచెప్పతూ 4 జిల్లాలలో గుంటూరు, కర్నూలు, నెల్లూరు, కడప తప్పితే తక్కిన జిల్లాలన్నింటిలో యీ రీసెటిల్‌మెంటు తరువాత వేసిన పన్నులు యెక్కువగా వున్నవి. రీసెటిల్‌మెంటు మొత్తం తీసివేయాలన్నారు. పశ్చిమ గోదావరి, కృష్ణ, అనంతపురం, బళ్ళారి resettlement తో enhance చేసిన పన్నులు cancel చెయ్యవలెనని అన్నారు. తరువాత 1/2 of the resettlement enhancement should be cancelled అని చెప్పి శ్రీకాకుళం, చిత్తూరు తీసివేయవలెనని చెప్పేరు. resettlement చేసిన తరువాత వున్న పన్నులను వుంచాలని వచ్చినపుడు మాత్రము గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు జిల్లాలలో వుంచారు. మొత్తముగా assessment చాల అవకతవకలుగా వున్నదని, పన్నులవిధానము మార్పుచెయ్యవలెనని వారు అంటూ వుంటే వాటిని మార్చకపోగా ... ...

THE HON. DR. B. GOPALA REDDI:— నాగిరెడ్డి గారు reduction సంగతిమాత్రమే చెప్పినారు. M. V. Subramanyam గారి కమిటీలో యీ resettlement లో వచ్చిన వ్యత్యాసాన్ని reduce చెయ్యవలసినదన్నారని చెప్పినారే కాని

వారుచేసిన యింకో సిఫార్సుమాత్రం చెప్పలేదు. అంటే reduce చేసి standardise చేసిన తరువాత 25% హెచ్చు చెయ్యవలెనని వారు చెప్పినారు. ఆ విషయం కూడా వారు చెప్పివుంటే బాగా వుండేది.

SRI M. NAGI REDDI:— ఆ నివేదికలో యిలా వున్నది. "One of the defects urged against the present system is its regressive nature and also its lack of progression. The defect could be remedied by exempting the small holdings from any levy of charging them something less than the normal rate and also levying an extra charge on larger holdings".

తక్కువ పాలం వున్నవారి శిస్తును తగ్గించడంద్వారా కానీయండి లేదా పూర్తిగా తద్దుచెయ్యడంద్వారా కానీయండి, యెక్కువ భూమివున్నవారి శిస్తులు పెంచడంద్వారా అది భర్తీచేసు కోవడంకూడా దానిలో వున్నట్లు రికమండేషను, అందువల్ల యీ పద్ధతికి వచ్చినప్పుడు అది యేమైనా మార్చడానికి ప్రభుత్వం చేస్తుందా అంటే అదీ లేదు.

ఇపుడు మన మంత్రి చంద్రమౌళిగారు తీసుకునివస్తున్న బిల్లు ఒక సంవత్సరానికి మాత్రమే అంటున్నారు. మనము యిప్పుడు తెచ్చిన పన్నులలో ఒక్క సంవత్సరంమాత్రం వుండి పోయినవి యేవైనా వున్నవా? ఫలాని పన్ను ఒకటి రెండు సంవత్సరాలు అయిన తరువాత తీసివేసినామని చెప్పుకోకల్గిన పన్ను ఏదైనా వుందా అంటే లేదని చెప్పాలి. ఈ వేళ యిది శాశ్వతంగా చెయ్యడానికి పూనుకున్న పన్ను. నలభై అయిదు లక్షలు మాత్రం ఆదాయం వస్తుందన్నారు. ఈ 45 లక్షలు 1 నుంచి 10/- వారికి పెంచే పన్నుమీద యెంత? 10/- నుంచి 100/- కు యెంత. 100/- నుంచి 500/- మీద యెంత వస్తుందో grade వారీగా తెలుపలేదు. ఈ సంవత్సరమే నూతన అసెంబ్లీ ఫారము అయిన తరువాత మనము యెన్ని పన్నులు వేసినాము అభివృద్ధి పన్ను, పంటలపైన పన్నుల రేట్లు పెంచాము. పశువుల పుల్లరి కాస్తో కూస్తో పెంచాము. నిన్నగాక మొన్న కోర్టు ఫీజు పెంచాము. ఇంకా Stamp Duty పెంచాలనుకుంటున్నాము. ఈ విధంగా చూస్తే ఒక సంవత్సరంలో సాధారణ ప్రజలమీద పడే పన్నులు యే విధంగా పెంచామో తెలుసుకోవలెను. ఇక యీ పన్నులన్నీ అయిపోయినవి కాబట్టి నీటితీరువ పెంచుతామనేది ఒకటి మళ్ళీ తీసుకవచ్చి అసెంబ్లీలో పెట్టవచ్చును. మొత్తముగా చూస్తే రైతులమీద, మధ్యతరగతి రైతులమీద బీరుపోనట్టి పన్నులు యెంత వెయ్యడానికి వీలువుంటుందో అంత వెయ్యడము, అది మోయలేని బరువు యీ సంవత్సరంలోనే మనము వేసినాము అన్నది మనము మరచిపోనట్టిదని అందరూ దృష్టిలో పెట్టుకొనవలెను.

ఇకపోతే పన్నుల విషయంలో ఒక విషయం గమనించాలి. పోయిన ఎన్నికల ముందు కాంగ్రెసు నాయకులు యిప్పుడు వున్న ప్రభుత్వం 10/- రూపాయల లోపు శిస్తు రద్దు చేస్తామన్నారు. Small Holdings మీద తగ్గించడం గాని పూర్తిగా రద్దుచెయ్యడం గాని జరుగలేదు. ప్రకాశం మంత్రివర్గం అన్నట్టు 10/- రూపాయల లోపు శిస్తు తగ్గింపు జరగలేదు. ఈ బిల్లులో కనీసం పెంచకుండా తగ్గించడానికైనా చూశారా అంటే అదీ లేదని స్పష్టంగా యీ బిల్లులో కనబడుతూ వుంది.

అందువల్ల ఈ రకమైన బిల్లులన్నితెచ్చి చిన్న చిన్న రైతులమీద ఏ రోజు కారోజు పన్నులను పెంచడమేతప్ప మరొకరకంగా వారికి సహాయపడేదిగా కనపడడం లేదనేటటువంటి విషయం ప్రభుత్వంవారు గుర్తించాల్సిన అవసరంవున్నది. ముఖ్యముగా రాయలసీమ, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని మెట్టతాలూకాలలోవుండే రైతులు ఎక్కువ ఆదాయంలేక ఏమాత్రం జీవనం గడపలేకపోతున్నారు. సక్రమంగా సకాలములో వర్షాలు కురిసి పంటలు పండితేతప్ప జీవితం గడపలేనటువంటి రైతులు ఎంతోమంది వున్నారు. ఒక రూపాయకు పైనవున్న శిస్తుకు రూపాయికి అణా పెంచడం చూచినట్లయితే చిన్న రైతులు, మధ్యతరగతి రైతులుకూడా యీ పన్ను పెంపుదలనుంచి తప్పించుకోవడానికి అవకాశం లేనటువంటి విషయంకూడా గుర్తించాలి. ఒకవైపు రైతులు అప్పులపాలవుతున్నారు. మారిటోరియం ప్రకటించాలని ఆలోచిస్తున్నాం అని చెబుతున్నారు. రెండోవైపు పన్నులు ఒకదానిమీద ఒకటి వేస్తున్నారు. వీటిని రైతులు భరించే స్థితి వున్నదా, లేదా, అనేటటువంటిది ఆలోచించాలి. ఎప్పటికప్పుడు పన్నులు వేస్తూవుంటే రైతులు భరించలేని స్థితిలో వున్నప్పుడు యీ విషయము గుర్తించకుండా యీలాంటి పన్ను వారిమీద ప్రభుత్వంవేయటం చాలా అన్యాయము. ఇది తప్పనిసరిగా చిన్న రైతులందరూకూడా వ్యతిరేకించాల్సిన అవసరం వస్తుందనేది కూడా ప్రభుత్వం గుర్తించాలని మనవిచేస్తున్నాను. ఈ బిల్లులోని విషయాలు మొత్తంగా చూచినప్పుడు ఒక ఫిర్కాలో ఏరైతుకు ఎన్ని భూములుంటాయో అన్ని భూములమీద తాను కట్టేటటువంటి శిస్తుమీద రూపాయికి యింత అని శిస్తు పెంచడం అనేది తీసుకువస్తున్నారు. అదికూడా పెద్ద పెద్ద భూస్వాములకు ఫిర్కాలకు బైట భూములుండుట సంభవిస్తున్నప్పుడు అటువంటివారికి తప్పేటట్లుగా యీ bill తెచ్చారనేటటువంటి విషయంకూడా గౌరవసభ్యులు గుర్తించాలి. ఎందుకంటే పెద్ద పెద్ద భూస్వాములుగా వున్నటువంటివాళ్లకు వేరువేరు ఫిర్కాలలోనే కాకుండా వేరువేరు జిల్లాలలోకూడా భూములుంటున్నవి. ఇలాంటివారు అనేకమందివున్నారు. ఒక firka లోని భూమియే లెక్కలోకి తీసుకురావడంవల్ల చిన్న రైతు విషయము వచ్చినప్పుడు ఒక గ్రామంలో అతనికి భూమి వుండవచ్చు. లేక 2 గ్రామాలలో వుండవచ్చు. అంతేగాని Statewide గా జిల్లాలలో పేదవారికి భూములు ఉండడం అనేటటువంటిది సంభవించదు. ఈ bill తీసుకునేదాంట్లో చూచినట్లయితే ఒక firka లోని భూముల విషయమే లెక్కలోకి కనపడుతుంది.

"Every person who is liable to pay land revenue to Government for the fasli year commencing on the 1st July 1955 shall pay to the Government for that fasli a surcharge on the land revenue payable by him in respect of all the lands held by him in any revenue firkas at the following rates, that is to say— అనివున్నది. ఒక Revenue Firka లో వున్నటువంటి దానికే తీసుకొనివేయడం అనేటటువంటిది యిందులో కనపడుతుంది. అందువల్ల మొత్తం State లో ఎక్కడున్నప్పటికి కూడా అన్నింటికి కలిపి యిది కట్టాలి అనేటటువంటిది తీసుకొనిరావాలి. కాబట్టి రైతుకున్నటువంటి భూములమీద వేయాలి అనేటటువంటిది వున్నది. అసలు ఎప్పుడైతే ప్రభుత్వం యీ భూములన్నిటికీ గరిష్టపరిమితి పెడతాం లేకపోతే భూసంస్కరణలు తీసుకునివస్తాం అని అవి తేకముందే ప్రచారం చేయడం మొదలుపెట్టారో అప్పుడే వున్నటువంటి పెద్ద పెద్ద భూస్వాములు తమ భార్యపేర, minor ల పేర పంపిణీలు జరిపించారు. అందువల్ల దీనిని పెట్టి చూసినట్లయితే ఒక కుటుంబంలో తమ భార్యలపేర, పిల్లలపేర వున్న భూములపైకట్టే శిస్తుంతటిమీద surcharge పడకుండా ఎక్కడికక్కడ తగ్గించి ఉండడానికి వీలుంటుంది, అందుకని వేసేటటువంటిది ఒక joint కుటుంబంలో ఆయన భార్యగాని కుమార్లుగాని minor తమ్ముళ్లుగాని అవిభక్తంగా వున్నవాళ్లు ఎంత శిస్తు కడతారో దాని కంతటిమీద వెయ్యాలి అనే విధంగా మార్చాల్సివున్నది. Gradation విషయం వచ్చినపుడు మొట్టమొదట మనవిచేశాను. చిన్నచిన్న రైతులకు ఏ మినహాయింపుకు లేకుండా ప్రతివాళ్ళమీద పడేటటువంటి పరిస్థితులున్నాయి. ఇప్పుడున్నటువంటి భూమి assessment విధానంలోపల భూయిష్టంగావున్నది. ఒక వైపున తగ్గించాల్సుంటుంది. వెనుక ప్రభుత్వం వాగ్దానంచేసినటువంటి 10 రూపాయల శిస్తు మినహాయింపు అమలుచేయకపోగా యిప్పుడు మళ్ళా 10 రూపాయలమీద ప్రతి రూపాయకు 0-1-0 చొ॥ పెంచాలనడం చాలా అన్యాయముగావున్నది. ఒక వైపున చంద్రమౌళిగారు వీరైతుదగ్గరనుంచి కూడా objection రాలేదని చెబుతున్నారు. వారు కర్నూలులో ఎక్కడనుండి వింటున్నారోగాని మొత్తంమీద చూచినప్పుడు,

THE HON. SRI K. CHANDRAMOULI:— ఈ bill మేము publish చేసినతరువాత యీ bill మీద ఆటంకంరాలేదు. Objections మాకు రాలేదు.

SRI M. NAGI REDDI:— దానికి ఒక కారణంకూడా ఉండవచ్చునని నేను అనుకుంటున్నాను. Objections రాలేదని వారు అనుకోవచ్చుగాని ఒకటిమాత్రం ప్రజలకు యీనాడు స్పష్టమయిపోయింది.

SRI PILLALAMARRI VENKATESWARLU:— ప్రజాభిప్రాయంకోసం publish చేసి ఎన్నాళ్ళయిందండీ ?

2nd February 1956]

THE HON. SRI K. CHANDRAMOULI:— ఎన్ని రోజులయినాగాని ఏమయినాగాని నేనుచేసిన statement ఆది. Publish చేసిన తరువాత రైతులనుంచి మాకు ఏమి objections రాలేదు.

SRI M. NAGI REDDI:— రైతులదగ్గరనుంచి objections రాలేదనేటటువంటిదానికికూడా మేము విన్నంతవరకు పన్నువేస్తారని తెలిసిన దగ్గరనుంచి ప్రతివాళ్ళలోనూ objection వున్నది. ఒకవేళ మంత్రిమండలికి తెలియలేదంటే మనం ఎన్ని objections పెట్టినా ఎన్ని petitions పెట్టినా ఎన్ని bill లను వ్యతిరేకించినా వారికి thumping majority వున్నది కాబట్టి వేసేది ఎల్లాగువేస్తున్నారు, మొరపెట్టుకున్నా నిష్ప్రయోజనం అనేటటువంటి స్థితిలోకి ప్రజలు వచ్చివుంటారు. అందుకనే objections పంపలేదేమోకాని మొత్తంమీద ప్రజాభిప్రాయం మాత్రం యీ పన్నులకు వ్యతిరేకంగానే వున్నది. ఈ పన్నులు నానాటికీ వారిమీద మోయలేని బరువు అనేటటువంటి విషయం మంత్రిమండలిదృష్టికి మరొకసారి తెస్తున్నాను. Gradation విషయంలో మార్పులుతీసుకురావాలని మేముకూడా అనేక రకాలయిన సవరణలు యివ్వడంకూడా తటస్థించింది. ఇదే కమిటీ report లో ఒకప్పుడు recommend చేశారుకూడా.

"The surcharge should be on the standard assessment and should be leived on holdings paying the standard assessment of over Rs. 150. The levy should be restricted to the portion above the exemption limit. It should be based on the slab system and at the following rates." అని ఉంది. 150 రూపాయలలోపల అసలు surcharge వేయడం అనేది తప్పుఅని 400 పైన surcharge విధించాల్సివుంటుందనేటటువంటి విషయం Land Reforms Committeeకూడా recommend చేసినటువంటి దాంట్లోకూడా వున్నది. ఇదివరకు యీ surcharge విషయం వచ్చినప్పుడు కూడా వెనుక దీనికి వ్యతిరేకంగా అప్పుడు ప్రతిపక్షాలు బలంగావుండడంవల్ల అనాడు దీనిని ప్రభుత్వం అమలులోకి తీసుకురాలేకపోవడం జరిగింది. అప్పుడున్నటువంటిదానికి కూడా ఆ రోజున నాకు తెలిసినంతవరకు 50 రూపాయలవరకు exempt చేసినసంగతి అందరికీ తెలిసినదే. ఒక రూపాయినుంచి surcharge విధిస్తాం అని surcharge విధానం తీసుకురావడం, అంటే కాంగ్రెసు ప్రభుత్వం తనకున్నటువంటి majority అవకాశం తీసుకొని యీరోజు ఒక సంవత్సరంలోనే అనేకరకములైనటువంటి పన్నులనుతీసుకువచ్చి ప్రజలమీద రుద్దడానికి తయారవుతున్నదనిన్న గమనించాల్సిన అవసరంవున్నది. ఇదేసందర్భములో వెనుకబడిన జిల్లాలయినటువంటి "వెనుకబడిన జిల్లాలు అనడం తప్పుఅని ప్రతిసారిగూడా మంత్రిమండలివారు చెబుతున్నారు. చంద్రమౌళిగారు చెప్పినట్లు అభివృద్ధి కావాలన్నా రెండవ పంచవర్ష ప్రణాళిక జయప్రదం కావలన్నా

పన్నులు వేయాలన్నారు. పన్నులు వేయాలన్నంతవరకు మేముకూడా ఏకీభవిస్తున్నాం. కాని ఎవరిమీదవేయాలి ? వేయవలసినవాళ్ళమీద, మోయగలిగినవాళ్ళమీద వేయకుండా మోయలేనటువంటివారిమీద వేస్తున్నారనేటటువంటి విషయం ప్రభుత్వదృష్టికి తీసుకునివస్తున్నాం. వెనుక ప్రభుత్వం ప్రకటనలు చేసినటువంటి 10 రూపాయలలోపల శిస్తు మినహాయింపు సంగతి ఎత్తుకోలేదు సరికదా, వారిమీద surcharge వేయడానికి ప్రభుత్వం తయారవుతున్నది. కనీసం 50 రూపాయలలోపల వారికైనా Land Reforms Committee సూచించినట్లు మినహాయిస్తారనే వుద్దేశంతో కమ్యూనిస్టు సభ్యులు రకరకాల amendment లు యిచ్చారు. కనీసం ఎంతవీలయితే అంత తగ్గిస్తారనే ఆశతో యిచ్చాము. కనీసం 50 రూపాయల వరకైనా తీసివేయాలని కోరుతున్నాను. ఉదాహరణకు పల్నాడు తాలూకాలో 50 రూపాయలుకట్టే 20 ఎకరాలున్న రైతుకు ఎంత పంట వస్తుందో వారు జీవితం ఎట్లా గడుపుతున్నారో నాగర్జునసాగర శంకుస్థాపన సందర్భంలో అక్కడికివచ్చిన మంత్రులకు తెలుసును. వాళ్ళు యిళ్ళు వాకిళ్లు, వాళ్ళపరిస్థితి ఏమిటో చూచారు. ఆ విషయము మరల ఒకసారి ఆలోచించండి. ఈనాడు మధ్యతరగతి రైతు తన కుటుంబపోషణ చేసుకోలేని స్థితిలోవున్నాడు. మామూలు రైతు గడుపుకునే పరిస్థితిలో లేనప్పుడు అట్లాంటి చిన్న రైతులమీద, మధ్యతరగతి రైతులమీద వేయడం సమంజసమైనటువంటిది కాదు.

అందుకని కనీసము 50 రూపాయలలోపువున్నటువంటి రైతులకు యీ surcharge లేకుండా చేయవలసినటువంటి అవసరము మధ్యతరగతి రైతుల దగ్గరనుంచి క్రింది రైతులకుకూడా యీ surcharge పడకుండా చేయవలసినటువంటి అవసరము వుందని చెప్పుతున్నాను, మీరు చెప్పవచ్చు. మేము అనుకున్నటువంటి 45 లక్షల రూపాయలు రావనిచెప్పవచ్చును. ఈ వేలవున్నటువంటి అనేకమంది అయిదువందలు, నాలుగువందలు, మూడు వందలు, రెండువందలు కట్టేటటువంటి రైతులమీద surcharge రూపాయకు 0-15-0 వేయండి. రూపాయకు రూపాయివేయండి. అటువంటివాండ్లమీద రూపాయకు రెండు రూపాయలు వేయండి. మోయగలిగినటువంటి వాండ్లపైన యీ భారాన్ని వేయండి: గౌరవ సభ్యులు అయిన కృష్ణంరాజా బహద్దూర్, రాజా సాగి సూర్యనారాయణరాజు లాంటివారు వున్నారు. వాండ్లపైనవేయండి. మనదేశాన్ని అభివృద్ధికి తీసుకుని వెళ్ళాలి. వాండ్లను పంచవర్ష ప్రణాళికను జయప్రదము చేయడానికి సహకరించమనండి. అందుకని ముందు ఆదర్శముగా వున్నటువంటి మన గోపాలరెడ్డిగారు కానివ్వండి లేకపొతే పెద్దపెద్దవాండ్లమీద దీనికి రెట్టింపు, 3 రెట్లు, 4 రెట్లు యిచ్చి ప్రభుత్వానికి సహాయపడి ఆ డబ్బుతో పరిశ్రమలను పెట్టితే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక జయప్రదమౌతుంది గాని, మోయలేని రైతులమీద మోయమనివేస్తే వాండ్లకు చేతగాక చతికిలపడడం జరుగుతుంది. మొత్తము

మన పంచవర్ష ప్రణాళికలు జయప్రదము కావాలంటే వాండ్లకు విరాళాలు యివ్వాలి. వాండ్లే $\frac{1}{4}$ contribution యివ్వాలి. వాండ్లే శ్రమదానము యివ్వాలి. అన్ని యివ్వవలసినవాండ్లు వాండ్లే. కనుక వాండ్లను మినహాయించవలసియున్నదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. తర్వాత ఏమిటంటే యీ బిల్లులో యింకొక విషయాన్ని తీసుకొనివచ్చారు. అదెమిటంటే యీ రైతులే లెక్కలు తయారు చేసుకొని రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ దగ్గర చెప్పాలనేటటువంటి విషయము తీసుకొచ్చారు. రైతులు శిస్తు చెల్లించినపుడు రసీదులు యిస్తేయిస్తారు లేకపోతే యిస్తామూపో అనేటటువంటి మునసబులు, కరణాలు బోలెడుమంది వున్నారు. కనుక ఒకరైతు తనకు ఎన్ని ఎకరాలు మాది వుందని చెప్పమంటే కరణము 2 రూపాయలో 5, రూపాయలో యిస్తే చెప్పతాను అంటాడు. లేకుంటే లేదంటాడు. నీవు 15 రోజులలోనో 20 రోజులలోనే లెక్కలు చెప్పాలి కాబట్టి, ఆ time లో చెప్పకపోతే నాయిష్టమువచ్చినంత పన్ను వేస్తాననే పరిస్థితి వస్తుంది. అందుకని నేను మనవిచేసేది ఏమిటంటే యీ లెక్కలను రైతులే చెప్పాలనే దానిని రైతుల మీదపెట్టకుండా ప్రతిగ్రామంలోవుండే సర్వేనెంబర్లను శ్రద్ధగాచూచి ఎవరెవరు ఎంతెంత చెల్లించాలో తహశీల్‌దారుకు పంపించడము, ఆ తహశీల్‌దారు విగ్రామానికి అగ్రామానికి పంపించివేస్తే వాటిప్రకారం demand notices issue చేసేటట్లు వుండాలికాని రైతులేవెళ్ళి R. I. దగ్గర చెప్పాలంటే సరియైనదికాదు. Village officers మీద రెవిన్యూ డిపార్టుమెంటుమీదవున్న బాధ్యత తగ్గించడము సరియైనదికాదు. ఇక రెండవది ఏమిటంటే, ఆక్రమణ భూముల శిస్తు రూపాయకుపైన 10 రూపాయలకులోపుగా వున్నాయి. వీటిమీద surcharge వేయడమా లేకపోతే కూడదా అనేటటువంటి విషయము మాత్రము యిందులోలేదు. వీటిమీదకూడా surcharge వేయడము మొదలుపెట్టినట్లయితే చాలా అన్యాయమైన విషయమౌతుంది. అందుకని దానినికూడా ప్రభుత్వము స్పష్టీకరించవలసియున్నది. చివరి విషయమేమిటంటే యిది అంతా Provincial Gazette లో ప్రకటించడము తోబాటు జిల్లా Gazette లలో కూడా వీటినిగురించి Rules అన్నీ ప్రకటించడము చాల అవసరము. ముఖ్యంగా నేను మెట్ట తాలూకాలనుంచి వచ్చినటువంటి ప్రభుత్వ సభ్యులకుకూడా విజ్ఞప్తి చేసేదేమిటంటే యిది ఆర్థికసంగతి. మీరు నిజంగా ఎన్నికలలో ఏమివాగ్దానాలు యిచ్చారో ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. 10 రూపాయలలోపు శిస్తు రద్దు అన్నారు. శిస్తుల విషయంలో మార్పు అన్నారు. ఈ సంవత్సరము వచ్చినతర్వాత మనహయాంలో ఎన్నిపన్నులు యీనాడు రైతులమీద వేశామో ఆలోచించవలసివుంటుంది. అందుకని మళ్ళీ రేపు అందరము ప్రజలముందుకు వెళ్ళవలసిన అవసరమున్నవాండ్లముకూడ. అందుకని మీరు స్పష్టంగా గుర్తించవలసియున్నది. వెనుకపడినటువంటి మెట్టప్రాంతాలలోవేసేపన్నుకాని పల్లపు తాలూకాలలో కాని 1 రూపాయనుంచి 10 రూపాయల వరకు కూడా surcharge వేస్తామనేటటువంటిది ప్రజలను ఎంతమాత్రము సంతృప్తిపర

చదు. అందుకు మీపార్టీకమిటీలలో కొంతవరకు వ్యతిరేకించారనే తెలియు చున్నది. కనుక అందరుకూడా ప్రజలశ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని దీనిని వ్యతిరేకించవలసిన అవసరమున్నది. కనీసము 50 రూపాయలలోపువాండ్ల మీద పడకుండా యీ surcharge వేయవలసియున్నది. ఈ లోటును సరిపెట్టుకోడానికి వందరూపాయలు, రెండువందల రూపాయలు కట్టేవాండ్ల మీద యింకా యెక్కువ వేసినట్లైతే 45 లక్షలుకాని కోటిరూపాయలుకాని వచ్చినాకూడా మాకు ఆక్షేపణలేదు. అందుకని కనీసము 50 రూపాయలు లోపు వాండ్లకు తీసివేయడానికి అందరుకూడా పార్టీకక్షలు అనేదికాకుండా మంత్రివర్గముమీద ఒత్తిడి తీసుకొచ్చి దీనిని pass అయ్యేటట్లు చూడాలనే అవసరమువుందని మీకందరికి విజ్ఞప్తి చేస్తూ, అధ్యక్షులవారికి కృతజ్ఞత తెల్పుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

MR. DEPUTY SPEAKER:— ఈ విషయమై అనేకమంది సభ్యులు మాట్లాడవలెనని చెప్పినారు. కనుక ఒక్కొక్కరికి 5 నిమిషాలు మాత్రమే యివ్వబడుతుంది.

SRI PILLALAMARRI VENKATESWARLU:— ఉపాధ్యక్షా! ఒక్కొక్క సభ్యుడు రెండుమాటలుచెప్పిన తరువాత కూర్చోబెట్ట డముకంటే మాట్లాడము మాన్పించివేసి ఒకరినో ఇద్దరినో మాట్లాడించడము మంచిది. మాట్లాడేటటువంటివారికి ఒక అభిప్రాయాన్ని ఖచ్చితంగా చెప్పేం దుకుతగినంత time యివ్వాలనిమాత్రము ప్రార్థిస్తున్నాను. లేకపోతే అభిప్రా యాలు చెప్పకలేపోతాము. మంత్రిగారికి అవన్ని తెలియజేయవలసిన అవ సరమువుంది కనుక మాపార్టీతరపునఐనాసరే మంత్రిగారి పార్టితరపునఅయినా సరే ఒక అభిప్రాయము ఖచ్చితంగా చెప్పేందుకు మాత్రము తగినంత అవ కాశము కల్పించమని విన్నవిస్తున్నాము. ఇంక మిగిలిన bills మనకు important కాదు. సంజీవరెడ్డిగారి బిల్లువుంది, దానికి ఎక్కువ అభ్యం తరాలు వున్నప్పటికి కూడా వారు మా సవరణలు అంగీకరించవచ్చును. మేము తొందరగా చర్చ ముగించవచ్చును. అందువల్ల రేపుకూడా కూర్చుం దామని మేము అంటున్నాము. కావలసివుంటే రేపు రెండుమూడు గంటలు ఎక్కువగానే కూర్చొని clause by clause చర్చించడానికి అవకాశము యివ్వాలి. Time కొంచెము ఎక్కువ యివ్వాలి. వారి అభిప్రాయాలను మేముకూడా తెలిసికోవలసిన అవసరముంది. అందువల్ల కొంచెము time యివ్వమని ప్రార్థిస్తున్నాము.

SRI N. P. CHENGALRAYA NAIDU:— అధ్యక్షా! ఏ రాష్ట్రములోగాని యే ప్రభుత్వంగాని పన్ను వేయకుండా ప్రభుత్వం నడపడం సాధ్యపడే విషయంకాదు. అందువల్ల పన్ను విధించుటకుద్దేశించిన యా బిల్లును నేను బలపరస్తున్నాను. ఆ పన్నులు వేసేటప్పుడు న్యాయంగా ఎవరిపైన వెయ్యాలో వారిపైన వెయ్యాలని నేను ప్రభుత్వానికి మనవి

[SRI N. P. CHANGALRAYA NAIDU

చేస్తున్నాను. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రములో రెండవ దఫా ఎన్నికలు జరిగిన తరువాత గోపాలరెడ్డిగారి ప్రభుత్వం యేర్పడిన తర్వాత యిక్కడ జరిగిన ప్రతి సమావేశంలోకూడా రైతులపైన ఒక్కొక్క పన్ను వేస్తూనే పోతున్నాం. ఇది యెంతవరకు సాగుతుందో చెప్పలేను. మంత్రిగారు యీ బిల్లును ప్రవేశపెడుతూ బడ్జెటులో లోటువున్నది కనుక యీ అదనపు పన్ను విధింపు ఆమోదించమని చెప్పినారు. రెండవ పంచవర్ష ప్రణాళిక రాబోతున్నది, ఢిల్లీ ప్రభుత్వంవారు నాగార్జున సాగర్, Tungabhadra High Level Channel మొదలైన వాటికి గ్రాంటులు యిస్తారుగానీ చిన్న చిన్న పనులన్నిటికికూడా మనకు గ్రాంటులివ్వరు. ప్రభుత్వం ఒక వంతువేస్తే ఢిల్లీ ప్రభుత్వం యేదో కొంత డబ్బు యిస్తుంది. కాబట్టి ఆ ఢిల్లీ ప్రభుత్వం యిచ్చే డబ్బు వృథాగా పొకుండా ఉండాలంటే మనముకూడా కొద్దిగా ధనం వేసుకోవాలనికూడ మంత్రిగారు చెప్పినారు. వారితో నేను పూర్తిగా యేకీభవిస్తున్నాను. రెండవ పంచవర్ష ప్రణాళిక జయప్రదముగా జరిపించవలసిన బాధ్యత యిక్కడవుండే శాసనసభ్యులందరిపైనకూడా వుంది. అత్యవసరంగా మనం డబ్బు సేకరించవలసిన దానివల్ల రైతులపైన యీ సర్-చార్జిలే విధించవలసి వచ్చిందన్నారు. మనకు లోటు Budget అని యీ 8-9 మాసాలుగాకూడా తెలిసిన విషయమే. ఈ 8, 9 మాసాలుగా పన్నులు అధికం చేయాలని, అధిక ఆదాయం రాబట్టాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న విషయం అందరికి తెలిసినటువంటిదే. కాబట్టి యీ అత్యవసర సందర్భంలో రైతులపైన పన్ను వేయవలసిందని ప్రభుత్వం తీర్మానించింది. ఇప్పుడు బిల్లు ప్రవేశపెట్టిన తర్వాత మనం యింకా అంతగా ఆక్షేపణచేసేది న్యాయంకాదని ఇది ఒక్క సంవత్సరము మాత్రమే అమలు చేస్తామని చెప్పినారు కాబట్టి మనంకూడా దీనికి ఒప్పుకోవాల్సిందే. అయితే డాక్టరు రంగయ్యగారు చెప్పినట్లుగా, మనఃస్ఫూర్తిగా కాకుండ చాలా కష్టంతో, చింతతో దీనిని ఒప్పుకుంటున్నామని మాత్రం నేను మనవి చేస్తున్నాను. ఇది రైతులకు సంబంధించిన విషయం. డాక్టరు రంగయ్యగారికికూడా భూమి వుండవచ్చు. అయనకు భూమినుంచి ఆదాయంలోవచ్చినా, రాకపొయినా డాక్టరు వృత్తిలో యేదైనా డబ్బు సంపాదించవచ్చు. ఇక్కడ వుండే శాసన సభ్యులలో అనేక మంది రైతులుగావుండినా యేదో కొద్ది మంది రైతులుకాకుండినా వారు దీనిని మనస్ఫూర్తిగా బలపరుస్తామని చెప్పినారు. మనఃస్ఫూర్తిగా బలపరచే వారంతా డాక్టరు రంగయ్యగారి మాదిరిగా ఒక వైపు వ్యవసాయంలో యింకొకవైపు వేరే యింకొక వృత్తిద్వారా డాక్టర్లుగానో అడ్వొకేట్లుగానో మన కృష్ణావతారంగారు మాదిరిగా వేరే డబ్బు వచ్చేవారే దీనిని హృదయ పూర్తిగా బలపరుస్తారు. అయినా రైతులు కష్టపడుతూ బలపరుస్తారు, ఒప్పుకుంటారుకూడా. అయితే యిక్కడ ముఖ్యంగా గమనించవలసిన విషయం మన రాష్ట్రం అభివృద్ధి చెందటానికి త్యాగం చెయ్యాలి అనేటటువంటిది. ఆ త్యాగం చేసేదాంట్లో ముఖ్యంగా మిగతా వారికంటే

SRI N. P CHENGALRAYA NAIDU]
కూడా రైతులు యే మాత్రం తీసిపోరు అన్న విషయం ప్రభుత్వానికి తెలుసు. ప్రజలందరికీ తెలుసు. అందువల్లనే యీ త్యాగం రైతులందరూ చెయ్యాల్సి వచ్చింది. 10 రూపాయలలోపు పన్ను కట్టేవారిని విడిచివేయాలని కొందరు 50 రూపాయల లోపువుండే వారిని విడిచివేయాలని కొందరూ చెప్పుతూ వచ్చినారు. అడనపు పన్ను చెల్లించడం చిన్న చిన్న రైతులకు నిజంగా చాలా కష్టం. ఈ పన్ను కట్టాలంటే, 10 రూపాయలకు 10 అణాలు అధికంగా అయితే పన్నుకట్టడం కష్టమే. అయిన మన నాగిరెడ్డిగారు యింకా కొంత మంది 50 రూపాయలకుపైన కట్టేవాండ్లకు రూపాయకు రెండు అణాలు చొప్పున అడనపు పన్ను వేయండని చెప్పినారు.

SRI PILLALAMARRI VENKATESWARLU:— అయిదు వందల రూపాయలకు పైన కట్టేవాండ్లకు రూపాయకు 15 అణాలు వెయ్యండి.

SRI N. P. CHENGALRAYA NAIDU:— అయిదు వందల రూపాయలకుపైన కట్టేవాండ్లకు రూపాయకు రూపాయ వెయ్యండి, లేకుంటే యింకా అధికం చెయ్యండి అని చెప్పినారు. అయినా 10 రూపాయలు వరకూ కట్టే రైతుకు యెంత కష్టం వుంటుందో 5 వందలు కట్టే రైతుకు కూడా అంతకు అయిదు యింతలు కష్టాలుంటాయి అన్నసంగతి మరచి పోతారు వారు. చిన్న రైతు యేదో సొంతంగా వ్యవసాయం చేసుకుంటాడు. ఖర్చులధికంగా వుండవు. పెద్ద రైతులు పాలివాండ్లను పెట్టుకొని పనిచేసుకోవాల్సివస్తుంది కాబట్టి వార్కి కష్టమే అధికంగావుంది. అయినా వారికి యిప్పుడుకూడా మన ప్రభుత్వం రూపాయకి 8 అణాలు చొప్పున surcharge వేసింది. ఈ 8 అణాలుకాదు రూపాయ వెయ్యాలి అనేది మాత్రం చాలా అన్యాయం. ఇప్పుడు ప్రభుత్వం వేసినదానికే రైతులు కష్టపడుతూవుంటే కమ్యూనిస్టు సోదరులు, రైతు బాంధువులు అని చెప్పుకొనేవారు రూపాయకి రూపాయవేసి రైతులను నాశనం చేస్తామనడం మాత్రం చాలా అక్రమం. అన్యాయం అని నేను చెప్పుతున్నాను. పోతే ముఖ్యంగా ప్రభుత్వానికి ఒక్క విషయం మాత్రం మనవి చేసుకోవాలి. అయితే రైతులపై పన్ను వేయకూడదనను, రైతుల ధాన్యానికి మంచి గిట్టుబాటు ధరలు వచ్చినప్పుడు వర్షాలు చక్కగాపడి బాగా అభివృద్ధి కరంగా వున్నప్పుడు, పన్ను లెంతవేసినా కూడా రైతు కష్టపడడు. సంతోషంగా కట్టుతాడు. ప్రభుత్వానికి యియ్యకుండా దేశసౌభాగ్యానికి యేమీ ఇయ్యకుండా మొత్తం తానే ఖర్చుపెట్టుకోవాలనే స్వలాభికాదు రైతు. అయినా మనం రాయలసీమలో ముఖ్యంగా కామానికి గురిఅయి అనేక సంవత్సరాలు కష్టపడినాము. 7 సంవత్సరాల వరకు జమీందారు యేరియాల్లో పన్నులు బాకీవుండింది. మన ప్రభుత్వం యిప్పుడు వచ్చిన తర్వాత శ్రీ గోపాలరెడ్డిగారు, శ్రీ చంద్రమౌళిగారు యిద్దరు గూడా కలిసి 7 సంవత్సరాల పన్ను ఒక తూరికక్రింది కష్టం కాబట్టి, నాలుగు

[SRI P. CHANGALRAYA NAIDU

సంవత్సరాలవరకు ముందు వసూలుచేసుకొని మిగతా 3 సంవత్సరాల పన్నును వాయిదా వేసినారు. ఆ వాయిదాలనుకూడా రైతులు చెల్లించలేని స్థితిలో వున్నప్పుడు యీ పన్నుకూడా అచనంగా వారిమీద పడింది. అయినా యిప్పుడు యెన్ని కష్టాలున్నా కట్టవలసిన భాధ్యత రైతులమీద బడింది. ఈ విధంగా భరించలేని పన్నులు రైతులమీదవేస్తే రైతులు అనేవారు లేకుండా పోతారేమో అని నా భయం. ఇక్కడ యీ రాష్ట్రంలో రైతులు పన్ను, భూమిశిస్తు అధికంగా చెల్లించవలసివస్తే అక్కడక్కడ బార్డరులో వున్నవారు యిక్కడవుండే భూములమ్ముకునే లేక భూములపట్టాలు రద్దు చేసుకునే బయట రాష్ట్రంలోనికిపోయి భూములు కొనుక్కోవాల్సిన పరిస్థితి యేర్పడుతుందేమోకూడా ప్రభుత్వం ఆలోచింపవలసియున్నది. ఇటువంటివి అన్నీకూడా సాధారణంగా జరిగేవే? పాతే ముఖ్యంగా మన ప్రభుత్వంలో వ్యవసాయానికి సంబంధించిన మంత్రి లేనందువల్లే యీ కష్టాలన్నీ వస్తాయి అని నా నమ్మకం. ఎప్పుడుకూడ చింతచెట్టు క్రింద ఏ చెట్టు మొలవదు. ఆర్థిక మంత్రి క్రింద యే శాఖలువున్నా అవి అభివృద్దికిరావు. అది వారి తప్పుకాదు. ఎప్పుడుకూడా ఆర్థిక శాఖకు మంత్రిగా వున్నవార్కి యే శాఖతో కూడా సంబంధం వుండకూడదు. దాంట్లో ఆర్థిక శాఖకు మంత్రిగా వుండే వారే మన ప్రధాన మంత్రిగారుకూడా. దానివల్ల మిగతా మంత్రులు వారి శాఖకు యేదైనా డబ్బు కావాల్సివుంటే యేవైనా మంచి పనులు చేయాల్సి వుంటే పన్నులు అధికంగా వొద్దు అని చెప్పేదానికికూడా ఆర్థికమంత్రే ప్రధాన మంత్రిగా వుండటంవల్ల మిగతా మంత్రులుకూడా భయపడుతారు. గట్టిగా చెప్పలేరు. దానివల్ల యిప్పుడు వ్యవసాయానికి సంబంధించినంతవరకు వ్యవసాయదారుల బాగోగులు కాపాడేందుకు ప్రత్యేకంగా ఒక మంత్రిని పెట్టితేనేగానీ యీ రైతులకు లాభంవుండదు అని ముఖ్యంగా నేను ప్రధాన మంత్రిగార్కి మనవి చేస్తున్నాను. అప్పుడప్పుడుకూడా మనవి చేస్తూ వున్నాను. ఈ Budget session కన్నా ఒక ప్రత్యేక మంత్రిని యేర్పాటు చేయవలసిందని నేను వారిని కోరుతున్నాను. పోతే కొత్త కొత్త పన్నులు వేసేదాంట్లో మన ముఖ్య మంత్రితో సమానం యే రాష్ట్రంలోగానీ యే ఆర్థిక మంత్రిగూడా వుండరనే నా నమ్మకం. ముఖ్యంగా యిటువంటి వారు మన ఢిల్లీ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా వుండవలసిందని నేను మనవి చేస్తున్నాను. శ్రీ గోపాలరెడ్డిగారిని ఢిల్లీలో ఆర్థిక మంత్రిగా నియమించాలని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగార్ని కోరుతూ గోపాలరెడ్డిగారు యింక అయినా రైతులపైన అదనపు పన్నులు వెయ్యకుండా ఉంటారని విశ్వశిస్తున్నాను. రైతులపై 5 మాట్లు పన్నులువేసి నప్పుడు, ఒక మంచి పని అయినా ఆ రైతులకుచేస్తే బాగుండును. ఏదో యెక్కడనో నాగార్జున సాగరం కడ తాము, లేకపోతే Tungabhadra High Level Channal కట్టుతామంటే లాభంలేదు. ప్రతి రైతుకుకూడా అందుబాట్లో వారివర్కుచేరేటట్లుగా

SRI N. P. CHENGALRAYA NAIDU]
యేదైనా రైతులకు సహాయం చెయ్యాలని ముఖ్యంగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. సాధారణ రైతులనుకూడా అభివృద్ధికి తెచ్చేందుకు వారు పాటుపడాలనికూడా మనవి చేస్తున్నాను.

SRI B. V. SUBBA REDDI:—Mr. Speaker, Sir, I rise to-day to oppose this Bill for these reasons. Sir, within two or three months, this House has been called upon to pass as many as 5 or 6 measures, all these measures affecting only one class of people, viz., the ryots. This I think, is the sixth measure which is going to affect the agriculturists and I hope and trust that this Bill might prove to be the last straw on the camel's back. Sir, ever since the dawn of humanity, the ryot has been supposed to be the pillar of the Government and society. Poets of all claims and of all ages have composed verses and sung in praise of the ryot saying that his is the noblest calling on earth and that it is free from sin and temptations. Sir, whereas the poor ryot has believed in exploiting the mother earth by turning it upside down with his plough and spade, all the other classes of people, viz., the merchant class, the Government servants, every other class has believed in exploiting this poor ryot. This has been the state of affairs all these years in the past. Sir, most of you, particularly the Congress members will remember that both in the days of struggle for freedom and before every election, you have been making promises saying that the ryot has been groaning under heavy taxation, that he has borne the main brunt of burden, that if you come into power, you will certainly try to relieve his burden. Now Sir, do any of you remember these promises? Have any of you at any time tried to keep up your promises? Now Sir, what is it exactly you are doing? You are doing contrary to all the promises and the various pledges that you have made. Sir, ordinarily, Government will be justified in imposing new taxes when the moneys that have been entrusted to them, have been properly spent and when there is no leakage whatsoever and when they are in need of money for new development schemes. Sir, I ask whether the money that has been entrusted to the Government has been spent properly and whether there is no leakage. Like the prodigal son who wastes away

all his moneys and frequently goes to his father and troubles him, you people, I mean to say the Government, has not been properly spending amounts and you come to the ryot whose offspring you are and trouble him with additional taxes. Sir, I might be a bit severe in all by remarks but kindly pardon me for being too frank and too plain in offering my remarks. Sir, I ask the Government whether they have created any conditions or by their own efforts have created any possibilities for the ryot to increase his income, to grow more or to increase his standard of living, in which case, certainly Government will be justified in claiming an equitable portion of his increased revenues. But Sir, so far as I know you have not done anything. Now Sir, you are coming with this measure which is going to affect him and particularly the middle-class people. Sir, the Government might say that they are undertaking a very huge gigantic programme, that they require the co-operation of all people and particularly the ryot. The ryot, Sir, has not only to bear this burden. At the same time, when the Second Five-Year Programme is being implemented, he will be again called upon to meet 50 per cent of the expenditure by way of contributions. So that it comes to that, now he is financing the Government by taxes and again tomorrow he will have to come forward with his ½ contribution. Sir, to meet this expenditure, which may be necessary to meet the Second Five-Year Programme, I would suggest that all people who are drawing Government officials and non-officials a salary of Rs. 100 be prepared to forego 10 per cent of their salaries. Instead of asking the ryot to sacrifice all the time, let us see how the other people particularly people who are drawing salaries from the Government, how much they are prepared to sacrifice. Sir, any taxation which is going to affect uniformly all the classes of people, will be welcome, but not a series of measures which affect only one class of ryots. Thank you Sir, very much.

SRI K. V. RAMANAIAH NAIDU:— అధ్యక్షా! యిప్పుడు రెవెన్యూ మంత్రిగారు శాసనసభలో ప్రవేశపెట్టిన ఈ సర్‌చార్జి బిల్లును ఆమోదించవలసిందా? లేదా? అనే విషయం మన ఎదుట ఉన్నది. మనకు ఆంధ్రరాష్ట్రము కావాలని ఎంతో కష్టపడి దానిని మనము తెచ్చుకొన్న తరు

వాత దానిని మనం పూర్తిగా వృద్ధిలోకి తీసుకురావడానికి ప్రయత్నము చేయాలా? లేకపోతే దీనిని పస్తుపెట్టి, ఆంధ్ర రాష్ట్రము తెచ్చుకున్నాము అనే పేరుతప్ప, దాంట్లో ఏమీ సారంలేకుండా చేసుకోవాలని ఉద్దేశ్యమా? ఏ కారణముచేత ఆంధ్ర రాష్ట్రము కావాలనుకున్నాము? ఆంధ్రరాష్ట్రము వచ్చేటప్పటికి కొన్ని పన్నులు ఉన్నాయి. అయితే ప్రభుత్వంయొక్క ఖర్చులు చాలా ఎక్కువ చేసుకోవలసి వచ్చింది. మనకు 3 కోట్ల 85 లక్షలు లోటు బడ్జటు ఉన్నది. ఈ లోటు ఈ సంవత్సరమేకాకుండా ఆంధ్ర రాష్ట్రము ఏర్పడినప్పట్నుంచి ఇప్పటివరకు 11 కోట్లు లోటు వచ్చింది. ఆ లోటు కాకుండా ఆంధ్ర రాష్ట్రము ఏర్పడినప్పుడు 30 కోట్ల రూపాయలు మనము కేంద్రానికి ఇవ్వవలసి ఉంది. ఆంధ్ర రాష్ట్రం వచ్చిన తరువాత 46 కోట్లు అప్పు తీసుకున్నాము. అందులో ఆరుకోట్లు రూపాయలు మాత్రమే తీర్చగలిగాము. ఇంకా 40 కోట్ల రూపాయలు తీర్చవలసిఉన్నది. మొత్తము మీద 70 కోట్ల రూపాయలు కేంద్రానికి ఇవ్వవలసి ఉన్నది. అది అట్లుండగా మనకు 11 కోట్ల రూపాయలు లోటు ఉన్నది. ముందుసంవత్సరముకూడా. ఇంకా 3 కోట్ల 45 లక్షల లోటు ఉన్నది. ఎన్నాళ్లు ఈలోటుతో యిలాగజరగాలి? ఇంతలోటుగాఉంటే కేంద్రమునుంచి ఎప్పటికప్పుడు ధన సహాయము రావడానికి సాపకాశము ఉన్నదా? లేదా? అని ఆలోచించుకోవాలి. మన యిల్లు చక్కబెట్టుకోవలసిన బాధ్యత మనకు ఉన్నదన్నవిషయము అందరికి తెలిసినవిషయమే. ఎప్పుడు అయినాకూడా రాష్ట్రములో అధికారరీత్యా ఖర్చుపెట్టి డబ్బును మన రాష్ట్రములోని ప్రజలందరూ పన్నుల ద్వారా భర్తీ చేసుకొనవలసిన బాధ్యత మన అందరిమీద ఉన్నది. మన రాష్ట్రంలో పన్నులు వేసుకొనే అధికారము రెండు విషయాలలో మాత్రమే మనకు ఉన్నది. ఒకటి సేల్సుటాక్సు, రెండు భూమిమీద పన్ను, యీ రెండుతప్ప 3 వ పన్ను వేసుకోవడానికి మనకు అధికారం లేదు. ఈ అధికారాలన్నీ కేంద్రానికి వున్నాయి. ఈ రెండు పద్ధతుల్లోనే వేసుకోవలసిన అవసరము వున్నప్పుడు, భూమిమీద వేసుకోవాలి ఈ భూమిమీద వేసుకునేప్పుడు కొంతమంది సోదరులు చెప్పే విషయము ఏమిటంటే, 100 రూపాయలు ఆదాయంవచ్చే, పన్ను చెల్లించే వారినిగాని, కనీసం 50 రూపాయలు పన్ను చెల్లించేవారినిగాని వదలివేసి మిగతావారిమీద పన్నులు ఎక్కువగావేసి, ఎంతైనా సంపాదించవచ్చునని చెప్పారు. అందులో చూచినట్లయితే 100 కి 85 మంది 5 ఎకరాలలోపు వున్న రైతులేఅని మనం గుర్తించుకున్నట్లయితే, యీ 50 రూపాయలలోపు పన్ను చెల్లించేవారిని విడిచిపెట్టినట్లయితే, 100 కి 85 మందిని విడిచిపెట్టినట్లవుతాము. మిగతా 15 మందిలో, 100 రూపాయలు కట్టేవారు 100 కి అయిదుగురు వుంటే మొత్తం 90 మందిని వదలిమిగతా 10 మందిమీద మనం పన్ను వేస్తున్నామన్న సంగతి మరచిపోకుండా జ్ఞాపకం వుంచుకున్నట్లయితే, మనం చెప్పే ప్రతిపాదనలు సాధ్యంఅయినవా? అసాధ్యమైనవా అనే విషయం మనంతటికి మనకే తెలుస్తుంది.

రెండవది శ్రేయోరాజ్యం ఏర్పరచుకోవాలని చెపుతున్నాము. (అంటే Welfare state.) Welfare ఎట్లా? ఎవరికి Welfare ఆవశ్యకుండి, తక్కువ ఆస్తివాళ్లకా? ఎక్కువ ఆస్తివాళ్లకు కాదా? అందరికీ శ్రేయోరాజ్యమే. లేక పోతే కొంతమందికి సంబంధించిన శ్రేయోరాజ్యమా? కొంతమందికి మాత్రమే శ్రేయోరాజ్యము కాకుండా అందరికీ శ్రేయోరాజ్యాన్ని స్థాపించుటకు వారందరిని సమీకరించవలయును. ఇది అవశ్యకుండా అని మనం ఆలోచించాలి అప్పుడు వారు చెప్పినట్లు తక్కువ శిస్తు చెల్లించేవారికి తక్కువ అధిక పన్ను సర్‌చార్జీగా వేస్తున్నారు. ఇది కేవలము తాత్కాలికముగా మాత్రమే. 10 రూపాయలు శిస్తు చెల్లించేవారికి 10 అణాలు వేస్తున్నారు. 100 రూపాయలు శిస్తు చెల్లించేవారికి రూపాయికి 2 అణాలు చొప్పున వేస్తున్నారు. 500 రూపాయలు శిస్తు చెల్లించేవారికి రూపాయికి 4 అణాలు, 500 రూపాయలు శిస్తు దాటినవారికి రూపాయికి 0-8-0 చొప్పున వేస్తున్నాము. యీ పన్నులు వేయడంవల్ల 45 లక్షలు ఆదాయము వస్తుందని మంత్రిగారు చెప్పారు. ఈ 45 లక్షలుపోతే ఇంకా మనకు 3 కోట్ల 45 లక్షలు లోటు వున్నది. యీ లోటు అదివరకు మనము పొగాకు మొదలగు వాటిమీద వేసిన పన్నులువల్ల 80 లక్షలు వస్తుంది. యీ 80 లక్షలు, 45 లక్షలు కలిపితే మొత్తం 1 కోటి 25 లక్షలు పోతే ఇంకా 2 కోట్ల 50 లక్షలవరకు లోటు వుంటుంది.

ఈ లోటునంతా పూర్తిచేసుకోవలసిన బాధ్యత ఎప్పుడూ మనమీదే వున్నది. ఎప్పుడుకూడా కేంద్రమునుంచి, మనమీద ప్రత్యేకమైనటువంటి దయచేతగాని, ప్రేమచేతగాని, పంపిస్తారనుకొన్నట్లైతే, ఆలాగు ప్రతి రాష్ట్రములోను అనుకొన్నట్లైతే, వారికిమట్టుకు ఎక్కడనుంచి వస్తుందని ఆలోచించవలసియుంటుంది. ఇప్పుడు అందరికికూడ పన్ను ఎందుకు వేశారన్నట్లైతే, మనకు స్వాతంత్ర్యము వచ్చినతరువాత, మనరాజ్యాన్ని, మన రాష్ట్రాన్ని సరియైన స్థితిలో పెట్టుకోడానికి ప్రతి వ్యక్తికూడ బాధ్యత వహించాలనే వుద్దేశంతో రూపాయికిపైన చెల్లించేవారందరుకూడ, వారి శక్తికి మించకుండా చెల్లించవలసివుంటుందని, రూపాయికి అణా చొప్పున ఇచ్చినట్లైతే పది రూపాయలు శిస్తు చెల్లించేవారు ఇంకొక పది అణాలు ఎక్కువ చెల్లించవలసి వస్తే అది ఎక్కువగా వుండదనిన్ని. అది భరించలేనటువంటి భారము కాదనిన్ని, యీ విధంగా చేశారు, అందుచేత ప్రతివారు మన శ్రేయోరాజ్యములో తమ శక్తికొద్ది, పన్ను చెల్లించి, కష్టపడి ప్రయత్నముచేస్తే, మన రాష్ట్రం ఎక్కువ అభివృద్ధిలోకి రావడానికి అవకాశం వుంటుంది అనే వుద్దేశంతో యీ బిల్లు పెట్టిందిగాని, పేద రైతులను నష్టపరచడానికని గాని వారిని అణగత్రొక్కడానికనిగాని కాదు. అందుచేతనే కొద్దిగా అణా అని వేశారు. అయిదు వందలకు పైవారికి ఎనిమిదణాలు వేశారు. అదికూడ మనకు చాలదు. ఇంకా 2, 60 లక్షలు కావలసియున్నది. దీనికి సరియైన సదుపాయాలు చేయవలసియున్నది, అప్పుడు ఏమిచేయడానికి time లేదు

కాబట్టి ప్రస్తుతానికి యీ బిల్లు ఒక సంవత్సరానికి పెట్టారు. అయితే కొంత మంది ఇది నమ్మకుండా, ఇది తాత్కాలికమని చెప్పటమేగాని, తరువాత క్రమేణా అది వుండిపోయేదే అని అభిప్రాయపడుతున్నారు. కాని యీ విషయంలో అది ఒక్క fasli కి మాత్రమని మంత్రులయొక్క వాగ్దానాలేకాకుండా, బిల్లులోనే పెట్టాము. అటువంటప్పుడు దీనిని ఇంకొక fasli కి పెంచాలనుకొన్నట్లయితే, ఇప్పుడు మనఅందరియెదుట యీ సభలో ఇది ప్రత్యేకంగా ఒక సంవత్సరానికే అని చెప్పినటువంటి మంత్రులు, మరల శాసనసభలో ఒక బిల్లు తీసుకరావలసిన అవసరం వుంటుంది. అప్పుడు మనమంతా ఏకగ్రీవముగా వ్యతిరేకించడానికి సావకాశముంటుంది. కాబట్టి, ఇది ఒక సంవత్సరానికని చెప్పినప్పుడు, తరువాతకూడ వుంటుందనే సందేహము ఎవరికి వుండనవసరంలేదు, తరువాత కొంతమంది మిత్రులు ఒక విషయము చెప్పారు. Joint families ఉన్నట్లయితే, భార్యపేరున వున్నా, అన్నదమ్ములపేరున వున్నా, కుమారుల పేరున వున్నా, ఆ కుటుంబములో ఎవరు పేరున వున్నా, అందరి పేర్లలోవున్న ఆస్తులను కలిపి పన్ను విధించాలని అన్నారు. ఇది law ప్రకారము చెల్లదగిందా లేదా అనేటటువంటిది ఆలోచించకుండా మన సోదరులుయీవిధంగా చెప్పారు. అట్లుచేయడానికి మన గవర్నమెంటుకు అధికారము లేదు. ఆడవారికి ఆస్తులుపుండడానికి హక్కు వున్నది. అన్నదమ్ములకు ఆస్తులు వుండడానికి హక్కువున్నది. కొడుకులకు ఆస్తులుండడానికి హక్కువున్నది; అంతేగాని ఆస్తులగురించి తండ్రీ కొడుకులు వ్యాజ్యాలు వేసుకోవడంలేదు. భార్యభర్తలు అసలువేసుకోవడంలేదు. ఎవరి ఆస్తి వారికే వుంటుంది. Joint కుటుంబమని చెప్పి అందరిది కలిపి వేసుకొన్నట్లైతే అది law court కు వెళ్ళినట్లైతే నిలిచేటటువంటి విషయంకాదు. కనుక ఈ విధంగా చేయవలసిందని ప్రతిపాదన చేసిన సోదరులు వారి ప్రతిపాదనను వదలుకొంటారని నేను మనవి చేస్తున్నాను. తరువాత యీపన్నులు రైతుమీదేపడుతున్నాయి, పట్టణములలోవుండే వారిమీద పడడంలేదు అని చెప్పారు. పట్టణాలలో కొంతమందిమీద పడకపోతె పడకపోవచ్చు, కాని పట్టణాలలో వున్నవారుకూడ చాలామంది ఈ భూములు వున్నవాళ్ళుగాని, భూములు లేనివాళ్లు చాలా కొద్దిమంది వుంటారు. అదేవిధంగా పల్లెటూళ్లలోకూడా, భూములులేనివాళ్లు చాలామంది వున్నారు. పట్టణాలలో భూములు లేనివాళ్ళు ఎంతమంది వున్నారో పల్లెటూళ్లలోకూడా భూములులేనివాళ్లు అంతమంది వున్నారు. కనుక వాళ్ళకుకూడ అదితప్పదు. ఇప్పుడు Sales tax అనేది వేయబోతున్నాము. దానికి ఒక Select committee వున్నది. ఆ Select committee సిఫార్సులు మళ్ళి మన శాసనసభకు వస్తాయి sales tax ఎక్కువ చేయడం విషయంలో ఇంతవరకు తప్పిపోతున్నటువంటి లేదా తప్పిపోకుండా గట్టి నిబంధనలు ఏర్పాటు చేయడం యివన్నీకూడా మనము విచారింపవలసి వస్తుందని అనుకొంటున్నాము. పరిస్థితులు ఇట్లుండగా యిప్పుడు మనమిది చేయడం అవసరమా

కాదా అంటే ఒకటి మనము ఆలోచించవలసీయున్నది. రెండవ పంచవర్ష ప్రణాళిక రేపు ఏప్రిలు నుంచి ఆరంభము కాబోతున్నది. ఇప్పుడువున్న మొదటి పంచవర్ష ప్రణాళికలో యిదివరకు మనకు నందికొండ ప్రాజెక్టు, తుంగభద్ర high level canal, యివన్నీ చెప్పడంవల్ల రైతుకు ఏమి లాభము అని అంటున్నారు. ప్రతిరైతుకు ప్రాజెక్టులు స్థాపించడంవల్ల తాత్కాలికంగా లాభము లేక పోవచ్చు. దేశముయొక్క లాభము చూడాలిగాని తాత్కాలికంగా యిప్పుడున్నటువంటి మనుష్యులకు వుపయోగిస్తుందా అనేటటువంటిదికాదు. ఇప్పుడు వున్నవారికి, ముందువచ్చేవారికి ముందుకు దేశము అభివృద్ధిలోకి రావడానికి సావకాశము వున్నదా లేదా అని చూడాలి. ఉదాహరణకు నాలుగేండ్ల క్రిందట మనదేశంలో rationing అనేది వున్నది. ఆరు అవున్సులకన్నా ఎక్కువ యివ్వడానికి వీలులేదనిఅన్నారు. అన్నీ controls పెట్టారు కాని యీ రోజున ఏ controls లేకుండా rationing తీసివేసి ఎవరి ఇష్టంవచ్చినట్లు వాళ్ళు ధాన్యము అమ్ముకోడానికిని, ఎగుమతి చేసుకొడానికిని పంచుకోవడానికిని, సావకాశము ఏలావీర్పడింది? ప్రభుత్వము చేసిన ఏర్పాటుల వల్ల ఎర్పడింది. ప్రభుత్వము చేసిన ఏర్పాట్లు అంతా డబ్బు లేకుండా చేయగలిగినారా. ఇవన్నీకూడా ఆలోచించుకోవలసియుంటుంది. రాష్ట్రప్రభుత్వాలు గాని కేంద్ర ప్రభుత్వము గాని చేసేటటువంటి విధానాలు ఇంతడబ్బు ఖర్చుపెట్టి వారియొక్క తాత్కాలిక శ్రేయస్సు గురించి చేస్తున్నారా. లేక రాబోయే దేశముయొక్క శ్రేయస్సును గురించి చేస్తున్నారా, అనేది ఆలోచించవలసియున్నది. మనము ప్రస్తుతము మన లాభం కోసం కాకుండా దేశముయొక్క లాభము గురించి చూచినట్లైతే, మన రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము చేసేదంతాకూడా మన దేశము ఎక్కువ వృద్ధిలోకి తీసుకువచ్చి ప్రపంచములో ఉన్నటువంటి ఇతర దేశములతోటి ఇదికూడా సరిసమానంగా తులతూగవలెనని ఆర్థికంగాను రాజకీయంగాను సాంఘికంగాను, విద్యా విషయంలోను అన్నిటిలోనుకూడా ప్రపంచములో ఏ దేశానికి వెనుకపడకుండా ఉండడానికేనని అందరికి తెలుస్తుంది. ఇప్పుడు మనము విశాలాంధ్రావలెనని అంటున్నాము. అయితే తెలంగాణాలో ఉన్నవారు ఎందుకు అడ్డుపడుతున్నారు? మీరు ఆంధ్రులు, విద్యావిషయములోమ ఇతర విధాలా చాలా అభివృద్ధిలోకి వచ్చారు. మీకు అనేక colleges అనేక high schools, అనేక projects వున్నాయి, మీకు తెలివితేటలు ఎక్కువగా వున్నాయి. మీరు గనుక మాలోచేరినట్లైతే, మీరు మమ్ములను మింగివేస్తారు అనేటటువంటి భయముతో మాకు విశాలాంధ్ర అక్కర లేదని అంటున్నారు. ఎప్పుడు నిజంగా మనలో ప్రతివారు మా తాలూకాలో ఫలాన చోట స్కూలు లేదని, మా గ్రామములో స్కూలు లేదు. కావాలని అంటున్నారు. అన్నిచోట్ల అందరికి కావలసిందే. ఇవన్నీ కావలసినప్పుడు, మరల మన సోదరులు ఎవరికికూడ జీతాలు నూరు రూపాయలకు తక్కువగా ఉండకూడదని బంట్రోతులకుకూడ నూరు రూపాయలకుతక్కువలేకుండా ఇవ్వాలని,

నూరు రూపాయలకు లోపుగా తీసుకొనేవారికి విద్యఊరికే చెప్పాలని medical aid అంతా free గా ఇవ్వాలని మొదలైనవన్నీ చెప్పతున్నారు. ఇదంతా బాగానే ఉన్నది. ఎవరూ కాదని చెప్పరు. వారితోటి నేనుకూడ ఏకీభవిస్తున్నాను. అయితే మనకు పిండి వుంటేనేగాని రొట్టెరాదు. ఇవన్నీ చేయడానికి. ఎవరికి ఆక్షేపణలేదు. కాని వీటి సాధ్యాసాధ్యములుగురించి మాట్లాడితేచివరికి రేపు ఇది పేపర్లులో పడితే, అందులో ఫలానావారు ఇది కావాలని, ఫలానవారు ఇది అక్కరలేదనే అభిప్రాయాలు ప్రజలలో ఒక ఉద్దేశాన్ని కలుగజేస్తాయి. నిజంగా ఇవన్నీ చేయడానికి సాధ్యమైన పనులా అని ఆలోచించినట్టైతే, అందరికి వుచితవిద్య, వుచిత వైద్యము, మొదలైనవన్నీకూడా చేస్తూవుంటె ఈ డబ్బు ఎక్కడనుంచి వస్తుంది అనే ప్రశ్నరాక తప్పదు. కొండలనుంచి వస్తుందా లేక వీరు వస్తూవుంటె దాంట్లో కొట్టుకొంటూవస్తుందా, లేక వర్షములో వస్తుందా, ఇవన్నీకూడా ఆలోచించి దానికి సమగ్రంగా చెప్పవలసిన బాధ్యత మనమీద యున్నది. పన్నులు వేయకుండా విడిచిపెట్టండి అని తేలికగా చెప్పవచ్చు. వారు వచ్చినట్లుగానే ఇక్కడివారుకూడ ప్రజలు ఎన్నుకొంటె వచ్చినవారే. ఇక్కడి వారందరు ప్రజలు ఎన్నుకోకుండా ఏ కొద్దిమందో ఎన్నుకుంటె వచ్చినట్లున్నూ, ప్రతిపక్షములో వున్నటువంటి సభ్యులందరు ఎన్నికలలో నిజంగా ఎన్నుకుంటే వచ్చినవారని చెప్పకోవడ మనేది సరికాదు. అందరు ఒక్కటె పద్ధతిమీద వచ్చినవారే. ఇప్పుడువారు minority లో వున్నప్పుడు మీకు majority వున్నది కాబట్టి మీ యిష్టమువచ్చిన బిల్లు పెట్టి pass చేసుకొంటున్నారు అని అంటున్నారు. కాని రేపు కర్మంజాలక వారు అధికారంలోకి రావడం తటస్తిస్తే మీరుచేయబొయ్యేది ఏమిటి అని సభ్యులను అడుగుచున్నాను.

ప్రజలకు యిష్టము లేదని చెబుతూ ప్రతిపక్షములో వున్నవారు వారికి యిష్టము వచ్చిన ప్రకారము నెరవేర్చటానికి యిక్కడ యీ సభలో గూర్చుంటున్నారా? కాబట్టి యిది అంతాకూడా గమనించినట్టైతే ప్రతిపక్షము వారి పార్టీ పద్ధతికోసము పూర్కొనే యే బిల్లు వచ్చిననూ దాన్ని oppose చేయడమేనా? ఈ oppose చేయడములోగూడా ఒక పద్ధతి అవలంభించాలి. నిజంగా న్యాయమైనవి, ఒప్పుకోగల సిద్ధాంతాలు యేవైనా ప్రభుత్వం తెచ్చినప్పుడు అవి సరియైనవి అవునా, కాదా అనేది ఆలోచించకుండా, oppose చేయడమంటే ఏదో సామెత చెప్పినట్లు తన నాగలికి ఎదుటు నాగలి అన్నట్లు, ఏది వచ్చినా oppose చేయడమనేది తేలికగానే వుంటుంది. కాని, ప్రభుత్వము కొనసాగించే కార్యక్రమాలలో ఏదైనా అపసవ్యమైనది వున్నదా, లేదా అని ఆలోచించి ఆ విధంగా చేస్తే బాగా వుంటుంది. న్యాయమైనవి, సవ్యమైనవి కాకపోతే ఆ విధముగా చేయవలసిందే, సవ్యమైనవి నిజముగా వుంటే oppose చేయవద్దని ఎవరూ చెప్పరు. సన్నకారు రైతులకు నిజముగా సహాయము చేయవలసిందే. చేయవద్దని నేను అనను. కాని, ఎంతసేపటికినీ, సన్నకారు రైతులకే సహాయము చేయండి, చేయండి

అని వాదిస్తూ, పెద్దవాళ్లను విరుచుకొని తింటూంటే, ఇక ఈ పెద్దవారినందరిని విరుచుకుని తిన్న తరువాత యిక పెద్ద అనేది లేకుండా చేస్తే, అప్పుడు వారి సంగతి యీ చిన్నవాళ్ళకంటె కనా కష్టం అయిపోయే పరిస్థితికి వస్తుంది. ఇప్పుడు ఎవరిని విరుచుకుని తినమంటారు? కాబట్టి యివి అన్నీ ఆలోచించ వలసిన విషయములు. ఇప్పుడు opposition సభ్యులందరు opposition benches లో కూర్చున్నారు కాబట్టి ఏది వచ్చినా oppose చెయ్యాము అని విచక్షణారహితమైన సిద్ధాంతం కోసం oppose చేయడము, దీనిని పత్రిక లలో ప్రచురింప చేసుకోవడము అనేది ఒక principle గా పెట్టుకున్నట్లు కనబడుతున్నది. Opposition సభ్యులు opposition side కూర్చున్న ప్పటికిని, ఏవైనా ఒప్పుకోదగిన విషయాలు వుంటే, అవి ఒప్పుకోవలసిన బాధ్యతను గుర్తించినట్లు కాదు. Opposition వారు కూడా ప్రజా ప్రతి నిధులుగా ఎన్నుకోబడి వచ్చి యిక్కడ కూర్చుంటున్నారు, కాబట్టి, యీ విషయంలో వున్న బాధ్యతగూడ కొంతవరకు వారిమీద వున్నదని గుర్తిస్తా రనుకుంటాను. అంతే కాని పార్టీ సిద్ధాంతాన్ని పట్టుకుని, వాటమీద ఆధార పడి ప్రతి విషయంకూడ విమర్శించకూడదు. ఏ విమర్శలు చేసినను అవి constructive గా వుండాలి గాని destructive గా వుండకూడదని opposition సభ్యులు గుర్తిస్తారని నమ్ముతున్నాను. కాబట్టి ఆ విధంగా విమర్శించి oppose చేయడంలో ప్రయోజనంలేదు. ఇది శాసన సభ్యుల యొక్క కర్తవ్యము కాదు. కాబట్టి యీ బిల్లును ఆమోదించవలసిందిగా సభ్యులనందరిని కోరుతున్నాను.

SRI A. VENKATRAMA RAJU:—అధ్యక్ష, ఈనాడు సభ ముందుకు తెచ్చిన యీ Land Revenue Surcharge Bill ను నేను బలపరచలేకపోయినందుకు చాలా విచారిస్తున్నాను. అయితే మీరు ఏ ఒక్క బిల్లును బలపరచారు గనుక దీన్ని బలపరచజాలక పోయినందుకు విచారిస్తు న్నారని చెబుతున్నారు" అని మన సంజీవరెడ్డిగారు అంటున్నారు. ప్రభు త్వముగూడ ప్రతిపక్షమువారుకూడ బలపరచే బిల్లును ఏ ఒక్కటి తెచ్చారు గనుక, దీన్నికూడ బలపరచమని అడగగలరు అని నా అభిప్రాయము. అందు వల్ల ఏఒక్క బిల్లునుకూడ ప్రతిపక్షమువారు బలపరిచేటట్లుగా ప్రభుత్వంతీసు కొని రాలేకపోయినందులకు ప్రతిపక్ష సభ్యులమైన మేము చాలా విచారిస్తు న్నాము. ఈ బిల్లు విషయములో యిప్పటికి యీ బిల్లు గజెట్టులో పబ్లిమచేసి 9, 10 దినములు మాత్రమే అయినది. దీనికి ఎక్కడనుంచీ గూడ వ్యతిరేకత కన్పించలేదని మంత్రిగారు చెప్పిన దానినే ఆధారముగా తీసుకొని మాట్లాడితే యీ బిల్లుకు ఎంతమటుకు తోడ్పాటు లభిస్తుందో అర్థమవుతుందనే రకముగా సభ్యులను అర్థము చేసుకొమ్మని చెప్పారు. అయితే మంత్రిగారిని నేను ఒక్క విషయము అడగదలచాను. యీ బిల్లు పబ్లిము అయి తొమ్మిది, పది రోజులు అయినదని అన్నారు. అయితే, యింతలోపలనే, యింత తొందరలోనే ప్రజలయొక్క అనుకూలత, అననుకూలత తెలియగలదని

అభిప్రాయపడుతున్నారా అని అడుగుతున్నాను. ఇది యేదో ప్రజలను మభ్యపరచి, వారియొక్క అభిప్రాయములను తెలుసుకోటానికి తగినంత అవకాశము యివ్వకుండా, యీ బిల్లును ఏదో రకముగా తెచ్చి ప్యాసు చేయించాలన్నట్లు కనబడుతున్నది. ఈ విధముగా చెయ్యడము ధర్మమేనా అని అడుగుతున్నాను. కాబట్టి దీన్ని యిప్పుడైనా ప్రజాభిప్రాయానికి పంపవలసిందిగా కోరుతున్నాను. దీన్ని అంగీకరించమని అంటున్నాను. బిల్లు పబ్లిము అయినంత మాత్రముచేత, దీనికి ప్రజాభిప్రాయము ఎట్టిదో తెలుసుకోటానికి వీలుండదు. ఇది సవ్యమైన మార్గము కాదు. యీ విధానం చాలదు. యీ బిల్లు పన్నులకు సంబంధించినది. దీన్ని ప్రజల వద్దనుంచి వసూలు చేయవలసియున్నది. అందుకు వారియొక్క వ్యతిరేకత అనుకూలత ఏదో తెలుసుకోవలసి వుంటుంది. దీన్ని యింత త్వరలో ప్రజాభిప్రాయమునకు పూర్తి అవకాశము యివ్వకుండా ప్యాసు చేయడమువల్ల ప్రయోజనము లేదు. ప్రజలు యీ ప్రభుత్వాన్ని గురించి ఏమి అనుకుంటారో అనే విషయం ఆలోచించకుండా ప్యాసు చేయడం ప్రజలను మభ్యపరచినట్లవుతుంది. అందుచేత రాష్ట్రంయొక్క ప్రస్తుత యదార్థ పరిస్థితుల దృష్ట్యా దీన్ని ప్రజాభిప్రాయానికి పంపమని అంటున్నానే గాని, ఏదో ప్రచారం కోసం oppose చేస్తున్నారని, పత్రికలలో వేసుకోటానికి ప్రాపగాండ కోసం oppose చేస్తూ మాట్లాడుతున్నారని ప్రభుత్వ పక్షము వారు మాట్లాడుతున్నారు. ఆ విధంగా చూస్తే, యిది యిరుపక్షములవారికి గూడ వర్తిస్తుందనేది గుర్తించ గోర్తాను. ఆ రకమైన దృష్టితో చూచినప్పుడు ప్రభుత్వం యింతవరకు ఎన్ని పన్నుల బిల్లులు తీసుకొని వచ్చారో తెలియదా? ఒక్కొక్క బిల్లు వచ్చినప్పుడు ఏ ఏ బిల్లుమీద ఏ ఏ విధముగా ప్రజాభిప్రాయము వస్తున్నదో పరిశీలించమని, యీ విషయంగూడ తీవ్రంగా ఆలోచించమని మంత్రివర్గాన్ని కోరుతున్నాను.

ఇకపోతే, చాలా కాలముగా జాతీయోద్యమంలో పని చేస్తున్న మన మూల్దూరు రంగయ్యగారు మాట్లాడుతూ దేశముయొక్క అభివృద్ధి కోసము యీ బిల్లును ప్రభుత్వంవారు తెచ్చారు. కనుక దీన్ని ప్రజలు ఆమోదిస్తారన్నీ, మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశమును అభివృద్ధిపరుచుకోవలసి వున్నది కాబట్టి, యీ పన్ను ఏమంత భారంగా ప్రజలు తలచరనిన్నీ, చెప్పారు. అయితే, యీ బిల్లు ప్రకటించిన రెండ్మిది రోజులకే ప్రజలు తమ అభిప్రాయాలను యీ సభకు పంపగలరా, లేదా అనేది ఎంతవరకు ఆలోచనపడ్డారో తెలియదు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకోటానికి తగినంత అవకాశము యిచ్చారా, లేదా అనేది తెలుసుకోగలిగారా అనేది నాకు తోచడములేదు. ప్రజలకు తగినంత అవకాశము యిచ్చివుంటే, యీ బిల్లు యింతవరకు శాసన సభ ఎదుటికే వచ్చి వుండేది కాదు. అందులో ప్రజాభిప్రాయం ఎటుల వున్నదో తెలుసుకోటానికి వీలు అయ్యేది. ఇంతకుముందు మాటాడిన మన రమణయ్య నాయుడుగారు ఒక విషయం చెప్పారు. మారు

రూపాయల లోపు శిస్తు కట్టేవారిని మినహాయిస్తే, మిగిలినవారు మూటికి ఏ 15 మందో వుంటారనిన్నీ, వారినుంచి వచ్చే ఆదాయం ఎక్కువ కాదనిన్నీ, అందువల్ల యిది నిర్మాణ యుక్తమైన సలహా కాదని చెప్పారు. ఇంతే కాకుండా యీ విధమైన మినహాయింపు చేస్తే, యిందులో చాలామంది తగ్గిపోతారనిగూడ అన్నారు. అయితే రైతు కుటుంబాలయొక్క సంఖ్య ఏ రీతిగా వున్నదంటే 85.15 ratio లో వుంటున్నది అన్నమాట. వీరికి వున్న భూమి ఏ ఏ పరసెంటేజి ప్రకారం వున్నదో దాని వివరాలు తీసుకుని ఆలోచిస్తే బాగా వుంటుంది. వీరియొక్క ఆర్థిక స్థితిగూడ తెలుస్తుంది. అయితే మంత్రిగారు వుజ్జాయింపుగా సుమారు సలబై అయిదు లక్షల వరకు యీ బిల్లు ద్వారా ఆదాయం రావచ్చునని అన్నారు. అయితే 10 రూపాయల లోపు శిస్తు చెల్లించేవారు ఎన్ని లక్షలు చెల్లిస్తారు, రూ 0-2-0 లు వంతున చెల్లించేవారు ఎన్ని లక్షలు చెల్లిస్తారు, నాలుగు అణాలువారు ఎంత చెల్లిస్తారు, అర్ధ రూపాయివారు ఎంత అనేటటువంటి వివరాలు సేకరించి చెప్పలేదు. ఆ వివరాలు యిస్తే మేము ఎంతవరకు యీ బిల్లును బలపరచగలుగుతామో చెప్పగలము. అందువల్ల ఏవీ తరగతికి చెందినవారు ఎంతెంత భారాన్ని మోయవలసి వుంటుందో మంత్రిగారిని చెప్పమనండి. నా మిత్రుడు నాగిరెడ్డిగారు మా ప్రాంతములు బాగా వెనుకబడిన ప్రాంతములు, పల్నాడు తాలూకా, యీ ప్రాంతాలలో వున్న పరిస్థితులు మంత్రిగారి దృష్టికి తెచ్చారు. అయితే డెల్టా ప్రాంతాలవారి పరిస్థితి ఏమిటి ? రూపాయిలోపు కట్టేవారిని మినహాయింపు చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ఇది యీ బిల్లులోనే నమోదు చేయబడింది. అయితే ఒక రైతుకు ఏ పది సెంట్లో ఉంటే అందులో ఏ అయిదు సెంట్లలోనో తన యిల్లు వేసుకుని, మిగతా అయిదుసెంట్లు మెరక భూమిని తన జీవనమునకు పెట్టుకున్నవాడు యీ మినహాయింపుక్రిందకు వస్తాడా, అనే ఆలోచనతో అయినను అది డెల్టా ప్రాంతము గనుక వాడు యీ మినహాయింపులోకి వస్తాడు అనే దృష్టి వుండవచ్చు. కారణం ఏమిటంటే నీటి తీరువనుగూడ కలిపిన శిస్తు యీ delta ప్రాంతాలలో వున్నప్పుడు రూ 1-6-0 లు గాని, రూ1-8-0లు గాని, లేకపోతే 1-4-0లు గాని శిస్తు యింతకు తక్కువగా ఏ పరిస్థితులలోను వుండదు. ఇటువంటప్పుడు ఒక రూపాయి లోపువారిని మినహాయించడము అంటే, యీ మినహాయింపులోకి ఎంతమంది వస్తారో తెలియపర్చమని మంత్రిగారిని అడుగుతున్నాను. ఇది socialistic pattern of society లో.....

THE HON. SRI K. CHANDRAMOULI:—నేను administrative convenience కోసము ఆ విధంగా చేశాము అని చెప్పాను. ప్రభుత్వంయొక్క principle మాత్రము యిందులో ఎవరినికూడ మినహాయింపు చేసేది కాదు అని అంటున్నాను.

SRI A. VENKAT RAMA RAJU:—అందుచేతనే కాబోలు యిటువంటి విశాల హృదయంతో మినహాయింపు అనేది కాని, లేకపోతే సోషలిస్టు సమాజములో కొత్త మార్పుగాని ఏమీ లేదని మంత్రిగారు చెప్పారు ఈ రకంగా పరిశీలించినప్పటికిని, పది రూపాయల లోపువారిని మినహాయిస్తామని ఆనాడు ప్రకాశం పంతులుగారు ఎన్నికలు రాబోయే ముందుగాని, లేకపోతే మంత్రివర్గం పడిపోయే ముందు వున్న ప్రమాద పరిస్థితులలోగాని, వారియొక్క position కాపాడుకోటానికి ఆ విధంగా ఒక statement మూలముగా ప్రకటించారేమోననుకుంటాను. అయితే యీ ఎలెక్షను తతంగము ముగిసిపోగానే, మన గోపాలరెడ్డిగారు ముఖ్య మంత్రిగా వచ్చి దానికి స్వస్తి చెప్పారు. అయితే ఆ పది రూపాయలు అయినా, కనీసం ఆనాడు వారు చేసిన వాగ్దానముల వల్లనయినా యీ బిల్లు తెచ్చేముందు ఆ విషయమును గురించి ఆలోచిస్తామనిగాని, యీ శ్రేయోరాజ్యం మనం యీ రోజున పోయే సోషలిస్టు సమాజంయొక్క ప్రాతిపదికలలో యిది మొదటి అడుగుగా వుంటుందని అర్థం చేసుకోటానికి వీలు అవుతుందేమోననిగాని, ఆ రకమైన ఆలోచన యేమీలేదు. అందుచేత యీ సోషలిజం అనేది ఎప్పుడో, ఏ రోజున ఏ అర్థరాత్రి పన్నెండు గంటలప్పుడు ప్రవేశిస్తుందో, అది ఏ స్వరూపంలో వస్తుందోగాని, అది మనయొక్క నిత్య కార్యక్రమములలో కన్పించనప్పుడు అది ఎప్పుడు వస్తుందో, ఏ విధంగా వస్తుందో ఎవరికీగూడ ఊహా మాత్రంగానైనను కన్పించడంలేదు. అయితే అది బాగా అనుభవించే పెద్దలకు మాత్రమే తెలిస్తే తెలిసియుండవచ్చు. అందువల్ల యీరకంగా సమస్యను పరిశీలించినప్పుడు ఈ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపవలసిన అవసరం లేదని అంటున్నారా? యీ బిల్లుకు ప్రజలందరు అనుకూలంగా వున్నారని అనుకుని, ఈ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపకుండానే కొద్ది హైముతో పబ్లికేషను అవకాశమిచ్చినంత మాత్రాన, ప్రజలలో అనుకూలవాతావరణం కలుగుతుందనేది మంత్రిగారు అభిప్రాయ పడివుండవచ్చు. కాని యీ విషయంలో ఎంతో ఆలోచించవలసిన అవసరం వున్నది ఈ కొద్ది అవకాశంవల్ల యిది ప్రజాభిప్రాయమును పొందింది. కాబట్టి దీనికి ఎక్కడనుంచిగూడ అభ్యంతరం రాలేదని వూరికె చెబుతున్నారేగాని, యిది ప్రజాభిప్రాయమును పొందలేదని మాత్రం వారి మనస్సుకు వారికే తెలుసును అని నేను అర్థం చేసుకుంటున్నాను. ఇంతేకాదు, మన రమణయ్య నాయుడుగారు మరొక విషయం చెప్పారు. వారు ఏదో పిండిని గురించిగూడ మాట్లాడారుగాని, మరెవ్వరు మాట్లాడలేదు. ఆ పిండి అనేది ఎక్కడ వున్నదో మనకందరికి తెలుసు. ఆ విషయం నాయుడుగారికి కూడా తెలుసును. ఆ పిండి వున్నచోటుకు ప్రభుత్వం పోయి తీసుకుని రావటానికి సిద్ధంగా లేకుండా, ఎక్కడో పిండి లేనిచోట పిండి కొరకు ప్రయత్నించడంగా కన్పిస్తున్నది. పిండి ఎక్కడ వుందో అక్కడికి

పోయి ఆ పిండికొరకు ప్రయత్నిస్తే అది దొరుకుతుంది, తెచ్చుకోవచ్చు. అంతేకాని, పిండి లేనిచోటకు పోయి ప్రయత్నిస్తే ప్రయోజనం యేమిటి? పిండి లేనిచోట వెదికితే పిండి ఎక్కడ కనబడుతుంది? పిండి వున్న చోటకు ప్రభుత్వం పోదలచుకోలేదు కనుకనే యీ చర్చలు అన్ని ఉత్పన్న మవుతున్నవి అందుచేత మా పార్టీ సిద్ధాంతం పిండి వున్నచోట వెదకమనే సూచిస్తున్నది. కాబట్టి, పిండి దొరికే చోటునుంచె ఆపిండి తెమ్మని మనవి చేస్తున్నాను. ఇది ప్రభుత్వం గమనించవలసిందిగా కొరుతున్నాను.

పన్నులమీద ఏ విధమైన వ్యతిరేకత రాలేదన్నారు. దానికి మంచి ఉదాహరణ దానిని బలపరచడమే అని చెబుతున్నారు. అది సత్యంకాదు. నాగిరెడ్డిగారు చెప్పినట్లు ఈనాడు ప్రభుత్వం 160 మంది బలముతో ఉంది. ఏమి తెచ్చినా విపరీతమైన బలంతో ఉన్నాము కాబట్టి చెల్లుతుంది అని విని పించుకునే పరిస్థితులలో లేరు. ఒక పోరపాటు చేసినాము. 160 మందిని గెలిపించినాము. అందుచేత యీ పన్నుల విధానము సాగిపోవలసినదే, ప్రజలు అనుభవించ వలసినదే. 160 మంది బలముతో యీ పన్నుల విధానము సాగుతున్నప్పుడు చెప్పకున్నా వినేస్థితిలో లేరు. దీనికంతకూ ఆంధ్రదేశములో ప్రజలందరు సుముఖంగా ఉన్నారని అనుకోవడం సరిగా లేదు. తొమ్మిది రోజుల వ్యవధిలో ప్రజాభిప్రాయం తెలుసు కొన్నామనుకోవడం పొరపాటు. ఇప్పుడున్న అవకాశములో దీనిని తక్షణం సెలక్టు కమిటీకి పంపవలెనని కోరుచున్నాను. ఈ సెలక్టు కమిటీలోకూడా సామాన్యముగా కూర్చునే పద్ధతిలోకాకుండా చెయ్యాలి. మంత్రిగారు చెబుతూ నమూనాకు ఒక సంవత్సరంమాత్రం అన్నారు. కాని నాయుడుగారు యథార్థపరిస్థితి ఏమిటో బైటకు తీసుకు వచ్చారు. ఇది ఒక సంవత్సరానికి అని అనుకోవడం భ్రమ అని చెప్పేరు. ఇది సోషలిస్టు పాట్టరన్ ఆఫ్ సొసైటీ నిర్మించడములో organizational tactics మాదిరిగా ఉన్నది. జిల్లాబోర్డు ఎలక్షన్సు వచ్చి నప్పుడు అరు మాసాలు అనడము తరువాత మళ్ళీ అరు మాసాలు అడగడం, అలాగే పంచాయతీ ఎన్నికలు వాయిదా వేసినపుడు యీ సంవత్సరమే తరు వాత తీసుకు వస్తామన్నారు. అదే విధముగా యీ పన్నులు వెయ్యడం ఒక సంవత్సరానికి మాత్రమే తరువాత ఉండదు అన్నారు. అప్పుడు ఒక సంవ త్సరము అయిన తరువాత ప్రజా వ్యతిరేకము రాలేదు కాబట్టి శాశ్వతము చెయ్యవచ్చని అమెండుమెంటు తీసుకురావచ్చును. మంత్రిగారు దానిని శాశ్వ తము చెయ్యడానికి వేస్తున్న ఎత్తుగడ ఇది. దీనిని సెలక్టు కమిటీకివేసి వివిధ ప్రాంతాలలో రైతుల అభిప్రాయం తెలుసుకొనకుండా దీనిని సెటిలు చెయ్య డానికి పూనుకోకూడదు. అటుచేస్తే రైతాంగం చాలా ఇబ్బందుల పాలవుతా రని గమనించాలి అని మంత్రిగారికి తెలుపుతూ దీనిని సెలక్టు కమిటీకి వెయ్యాలని కోరుచున్నాను.

SRI P. RAJAGOPALA NAIDU:— అధ్యక్ష, ఈనాడు ప్రభుత్వముయొక్క పన్నుల విధానము హర్షింప తగ్గదిగా లేదు. ఎందువల్ల నంటే ఆసలు యీ పన్నుల విధానమునకు సంబంధించి యీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతులమీద ఎక్కడికక్కడ పన్నులు వేస్తున్నారు. అందులో నా మిత్రులు రాష్ట్ర ప్రభుత్వానికి భూముల అమ్మకంమీద మాత్రం పన్నులు విధించే హక్కు ఉన్నదన్నారు. కాని నేను ఆ అభిప్రాయంతో ఏకీభవించడం లేదు. ప్రభుత్వానికి ఆస్తులమీద మాత్రమే పన్నులువేసే అధికారం ఉన్నది. ఆయితే భూమిమాత్రమే ఆస్తి అనుకోవడం పొరపాటు. భూమితోపాటు యితర ఆస్తులుకూడా యీ రాష్ట్రంలో వున్నవి. అలాంటి ఆస్తులమీద పన్నులు వెయ్యవలసిన అవసరం వున్నది. ఆ విషయం ప్రభుత్వం యింత వరకూ ఆలోచించలేదు. ఈనాడు త్యాగం చెయ్యాలంటున్నారు. రైతులే కాదు వారితోపాటు రైతులుకానివారుకూడా త్యాగము చెయ్యవలసిన అవసరం వున్నది. ఈనాడు సమాజం చెల్లిస్తున్న డబ్బులో రైతులేకాకుండా ఇతరులు కూడా ఎక్కువ భాగాన్ని పొందుతున్నారు కాబట్టి వారే ఎక్కువ త్యాగాన్ని చెయ్యవలసిన అవసరంవుంది. వారిని కోరవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది.

ఈ పన్ను తాత్కాలికమైనది అంటున్నారు. తాత్కాలికంగా విధించినా సరే రైతులకన్న అధనముగా పన్నులు భరించవలసిన వర్గాలమీద, ఆస్తి కల్గిన వారిమీద ఎందుకు విధించలేదు. ఇతరులు యీ పన్నులభారము మొయ్యడానికి వీలువుంది. ఈనాడు పట్టణాలలో పెద్ద యిళ్లు కట్టుకొని వున్నారు. వారందరూకూడా హెచ్చుగా ఆస్తులు కలిగివున్నారు. ఆ ఆస్తుల మీద తాత్కాలికంగా పన్నులు వేస్తే యీ ప్రభుత్వానికి ఎక్కువ డబ్బు వచ్చేది. 45 లక్షలు కాదు 60 లక్షలుకూడా రావచ్చును. అలాగ ఎందుకు చెయ్యలేదు. ఈనాడు రైతులు దానిని పూర్తిగా భరించగలిగే స్థితిలో వున్నారా అన్నది చూడవలసివుంది. పేద రైతులు 4, 5 సంవత్సరాలుగా రాయల సీమ జిల్లాలలోనేగాక అన్ని ప్రాంతాలలో కామపీడితులై వున్నారు. తినడానికి తిండిలేని స్థితిలో ఉన్నారని ప్రభుత్వానికి తెలుస్తున్నదే. మొన్న గోపాలరెడ్డి గారు చిత్తూరు జిల్లాలో పర్యటనచేస్తూ చిత్తూరుజిల్లా యింతవరకు కామము నుంచి విముక్తి పొందలేదని చెప్పేరు. చెరువులలో నీరు వున్నదో లేదో చూచేరు. రైతులమీద ఎన్నిపన్నులు వేసినా వ్యతిరేకత లేదని అంటున్నారు. మంత్రిగారు. అలాగకాదు విధిలేక ఒప్పుకొంటున్నారంటే సరిపోతుందమ కుంటాను. అసలు మనకు అధికారంవున్నది కనుక మనము పన్నులు రుద్దుతూ వున్నాము. కనుక వారు యిస్తున్నారు. రైతులకు చదువులేదు. పత్రికలకు వ్రాసుకొనలేరు. అంతమాత్రము చేత వ్యతిరేకత లేదనికాదు. వ్యతిరేకత ఉన్నా లేకపోయినా మనకు అధికారము వున్నది కనుక పన్నులు వేస్తున్నాము, వారు ఒప్పుకుంటున్నారు అంటే కాదు. ఈనాడు పంటల ధరలు పడిపోతున్నవి. కంట్రోలుకైములో యింత

కంటే ఎక్కువ ధరకు అమ్మకూడదని చెప్పిన ప్రభుత్వము యీనాడు బెల్లం ధర, ధాన్యంధర పడిపోతూవుంటే యింతవరకు వాటిని స్థిరీకరణ చెయ్యడానికి వాటిని నిలబెట్టడానికి ఎలాంటి ప్రయత్నము చెయ్యలేదు. రాష్ట్ర ప్రభుత్వం చర్చించి కేంద్ర ప్రభుత్వానికి తెలుపడానికికూడా ప్రయత్నము చెయ్యలేదు. ఈ సంవత్సరం 25% పంట తగ్గిపోయింది. ఈ పరిస్థితులలో పేద రైతులమీద పన్నులు వెయ్యడం అసమంజసము. ఈనాడు రైతులకు ఎన్నోసౌకర్యములు కలిగించామంటున్నారు. రైతులకేనా సౌకర్యాలు కల్పించినది; యితర ప్రజలకు Industrialist లకు లక్షలకొలది యిస్తున్నారే Halfgrant లు యివ్వడములేదా. పట్టణాలలో రోడ్లు వెయ్యడములేదా. మునిసిపాలిటీలకు grant యిస్తున్నారుకదా? వారిమీద ఏవిధమైన పన్నులు వేస్తున్నారో మంత్రిగారు ఆలోచించ వలెనని కోరుచున్నాను. నందికొండ, హైలెవెలుచానలు రైతులకోసం చేస్తున్నాము అంటున్నారు. ఇది రైతులకు నష్టం కల్గించేదిగా ఉన్నదని నేను చెప్పదలచుకొన్నాను. ఎందువల్లనంటే ఈనాడు 5 లక్షల టన్నులు పండిస్తున్నాం. బసా రూ 15/-చొ॥ విక్రయంఅవుతుంది. రేపు నందికొండ, తుంగభద్ర హైలెవెలు కాలువ వచ్చి దానివల్ల ఎక్కువ పంటపండి ఆనాడు ధాన్యంధర 15/ నుంచి 10/- కి పడిపోతే నష్టపడేది ఎవరు? లాభం పొందేది ఎవరు?

THE HON. DR. B. GOPALA REDDI:— నాయుడుగారు చెప్పేది యీ ప్రాజెక్టులు కావాలనా, వద్దనా?

SRI P. RAJAGOPAL NAIDU:— అందువల్ల లాభపడేది రైతులేకాకుండా రైతులకంటె అదనముగా యితరవర్గాలవారు ఎక్కువ లాభపడుతున్నారని మంత్రిగారికి చెప్పదలచుకున్నాను. Graded system అన్నారు. అంటే యీనాడు Income-tax వేస్తున్నారు. అదే విధానం రాష్ట్ర ప్రభుత్వం ఎందుకుగాను కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేయకూడదు? ఒక రూపాయి, రెండు రూపాయలు, మూడు రూపాయలు కట్టే రైతుమీద అదనంగా పన్ను వేయాలనుకున్నాం మనం. 3,600 నికరాదాయం వస్తున్నప్పుడే దానికి Income-tax వేస్తుంటే వెయ్యి రూపాయలకు పైగావున్నటువంటి ఆదాయముపైన పన్నులు వేయవలసిందే. అలాచేస్తేనే పంచవర్ష ప్రణాళిక తప్పకుండా విజయవంతం అవుతుందని కేంద్ర ప్రభుత్వంకు ఎందుకు సిఫార్సుచేయకూడదో అర్థంకావడంలేదు. కాబట్టి యీనాడు పన్నుల విధానం తప్పనిసరిగా రైతాంగాన్ని నష్టపరిచేటట్టుగావున్నది. అందువల్ల నా సూచనను ముఖ్యమంత్రిగారు పరిశీలనచేయాలి. వారుయిచ్చిన statement లో కూడా 'నేను భూమిమీదనే పన్ను వేయవలసివస్తుంది. అంతేకాక నీటిశిస్తు హెచ్చించాల్సివుంటుంది' అంటున్నారు. అంతేకాక దీనిక్రింద మొత్తం report ఆధారంగా తీసికొని Taxation Proposals ను అనుసరించి వేయవలసి వుంటుందంటున్నారు. నేను మొత్తం report నే వ్యతి

రేకించ దలచుకొన్నాను. ఎందువల్లనంటే ముఖ్యంగా ప్రాతిపదికలోనే లోపం వున్నది. అసలు వ్యవసాయదారుల ఆదాయం పరికిస్తాం అనే అంటున్నారు. గాని వ్యవసాయంమీద ఎంత ఖర్చు పెట్టవలసివస్తున్నదో. ఆ ఖర్చు ఎన్నింతలు పెరిగిందో 1933 లో వ్యవసాయంమీద వచ్చే ఆదాయానికి పెట్టే ఖర్చులకు మధ్యగల తేడా యిప్పడున్న తేడా ఎంత అనే విషయం ఆలోచించి ప్రభుత్వం రైతులమీద పన్నులు వేయదలచినట్లయితే యితర వర్గాలమీదకూడా పన్నులు వేయాలని నేను కోరుతున్నాను.

SRI M. VENKATA RAJU :—అధ్యక్షా, ప్రతి అసెంబ్లీలోనూ మాకు అవును, కాదు అని చెప్పుకోవడం తప్పడంలేదు. ఇది ఎప్పుడు తప్పుతుందో ఊహించడానికి వీలులేకుండావున్నది. ఎప్పుడైనా ఏ దేశంలో నైనా అన్నిటినీ అందరూ అంగీకరించే వారుండరు, మరియు యిందులో ప్రజాస్వామికం అన్నారు. కాబట్టి ఎవరి యిష్టం వచ్చినట్టు వారు మాట్లాడ వచ్చు. ఎట్టి ఆటంకములేదు. దేశంలో వర్గాలున్నాయి. జాతులున్నాయి. అనేక రకాలుగా భుక్తికోసము, ముక్తికోసము రాత్రంతా శ్రమించే వర్గాలు కూడావున్నాయి. ఏ పనిచేసినా ఒక వర్గానికి లాభం, ఒక వర్గానికి నష్టంగా వుంటుంది. అందువల్ల ముఖ్యంగా యిటువంటిది ఒకేవర్గం నష్టపడకుండా కేవలం ఒకే వర్గం లాభపడకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. అందువల్ల ప్రభుత్వం బాగా ఆలోచించి మరీ ఎవరికి పన్ను వేయాలో ఏ పరిస్థితులలో ఏమంచిపని చేయాలో విచారించి పని చేయవలసిన బాధ్యత వారిమీదవున్నది. కాబట్టి వారు ఏ పనిచేసినప్పటికి ఒకరికి వ్యతిరేకముగావున్నది, యింకొకరికి అనుకూలముగా వుంటుంది. అందువల్ల దానివల్ల ఎక్కువగా నష్టపడేవారు దయ్యబట్టడం మామూలే, మొట్ట మొదటినుంచికూడా మనదేశం రైతులు ప్రధానముగావున్నదేశం నూటికి 80 మంది రైతులుగా వున్నాము. అందువల్ల లాభం వచ్చినా, నష్టం వచ్చినా భరించవలసినది మనము; అనే విషయం ఎప్పుడూ మనము మరచిపోకూడదు. ఇప్పుడు ఒక స్నేహితులు చెప్పారు, ఎవరో రైతు డాక్టరుగావుండి సంపాదించారని, రైతు డాక్టరుగా సంపాదించినా, ప్లీడరుగా సంపాదించినా దానికి సంతోషించవలసినదే. స్వార్థంకోసము ఒక రూపాయి తెచ్చుకుంటే ఆయనకు రైతు సంగతి తెలియదని చెప్పుకోడం న్యాయంకాదు. మేము రైతుసంగతి తెలిసిన వాళ్లం, వ్యవసాయం చేసేవాళ్లం. రైతులని చెప్పుకుంటున్నాము. వ్యవసాయము చేయడంలేదు. పెద్ద చెట్టుకు పెద్దగాలి, చిన్నచెట్టుకు చిన్నగాలి. గాలిలేకుండా బ్రతుకలేము. సంపాదనలో నష్టంవుండవచ్చు, కష్టంవుండవచ్చు. నాయుడుగారు రైతులకు ఆదాయం లేదన్నారు. ఉన్నదని ఎవరూ చెప్పలేదు. వృత్తులన్నిటిలో రైతువృత్తి చాలా న్యాయమైనది, ధర్మమైనది, రాజుకు సమానమైనది, స్వతంత్రంగా జీవించ గలరు గాని, అంతకంటే అతని దగ్గర ఏమీలేదు— పది రూపాయలు పెడితే ఐదు రూపాయలు లాభంవచ్చే వ్యాపారంకాదిది. అతను కష్టించి

పనిచేసి భార్య బిడ్డలను పోషించడానికి అతని భూమిమీద శ్రమించేవారికి భోజనం పెట్టడానికి మాత్రమే సరిపోయేటట్టుగా ఆదాయం ఉంటుంది. ఆకు బీడీకొట్టు పెట్టుకునేవారి ఆదాయము మామూలు రైతుకు, చిన్న రైతుకు అసలు లేదనుకోండి. పెద్దరైతులు 50 ఎకరాలు వ్యవసాయంచేసే వారికికూడా అంత ఆదాయంరాదు. ఈ మధ్య ప్రభుత్వం ఒక కమిటీవేశారు. విచారణకువస్తే సాక్ష్యంచెప్పాము. 25, 30 ఎకరాలు మామూలు భూమిగాని చవిటి భూమిగాని వ్యవసాయంచేస్తే ఆయనకు డమ్మీడీ మిగలదు. బిడ్డలకు చదువు చెప్పించుకోడానికిగాని, భార్య జబ్బుకి మందులు యిప్పించడానికిగాని అప్పులు తెచ్చుకోవాలి. అప్పులనుంచి బయట పడడానికి కొన్ని ఎకరాలు అమ్ముకుంటూవుంటారు. పంట తగ్గిపోయింది అనిచెప్పుకోరు, వర్షం ఎక్కువయినా పంటపోతుంది, తక్కువయినా పంటపోతుంది. అందులో ఏమీ అనుమానంలేదు. అయినప్పటికికూడా మీరువేసే పన్నులు యివ్వడంలేదా ? బస్తీలలో బీదవాళ్లులేరా ? బస్తీలలో పన్నులులేవా ? నీటి supply చేయాలంటే 10 లక్షలు అప్పుయిస్తున్నాం 10 లక్షలు పన్నువేసి కొంటున్నామని వారంటే supply చేస్తాం; అట్లాగే మనకుకూడా యీ మధ్య ప్రభుత్వంవారు శాసనంపెట్టారు. ఒక కాలువ కావాలన్నా నందికొండ project కావాలన్నా కొంత betterment tax మనంకూడా యిచ్చుకోవడం తప్పడంలేదు. మనము కోరేది యింతకంటె ఎక్కువ సౌకర్యముకోరుతున్నాం ఆ సౌకర్యము ఎట్లావస్తుంది ? ఎక్కడనుంచి వస్తుంది ? డబ్బు ఎవరు ఖర్చు పెడతారు ? గౌరవ సభ్యులు చేసిన ఉపన్యాసాలలో లైబ్రరీలుకావాలి, రోడ్లు మరమ్మతులు కావాలి అని వింటున్నాం. అట్లాంటప్పుడు వాటికి ప్రభుత్వానికి ఖర్చుయే డబ్బు చెకూర్చే బాధ్యత మనమీదవున్నదా, లేదా అని అడుగుతున్నాను. మనమీద ఉన్నది, మనం చేయకతప్పదు. అందుకనే కొంత మందికి ధనాభావన ఉంటుంది. మనం రాష్ట్రంకూడా వద్దని చెబితే వారు నాడార్ శిష్యులు, రాజగోపాలాచారి శిష్యులని రాష్ట్రం వద్దనుచున్నారని యిష్టం వచ్చినట్టు మాట్లాడారు. నిజమే కేవలం పరిపాలనా సౌకర్యము కోసం రాష్ట్రం తీసుకోవలసినదే అట్లా బాధపడ్డాం. ప్రాణాల్నికూడా యిచ్చి రాష్ట్రాన్ని సంపాదించాము. ప్రాణాలుయిచ్చి రాష్ట్రం సంపాదించినవారు రాష్ట్రానికి రేపు లోటువచ్చినపుడు ఆస్తులు, ఏరూపాయో అర్థో దానధర్మముగా యిచ్చి ఆ రాష్ట్రాన్ని నిలుపుకోవలసిన బాధ్యత మనమీదలేదా అని అడుగుతున్నాను. వారు తమ సొంత కుటుంబాల సొంత ఆస్తి విషయంలో ఎంత క్రమబద్ధముగా, ఎంత న్యాయముగా, ధర్మముగా, ఖర్చులను, జమలను తగ్గించుకొని నడుపుకుంటారో కాస్త ఆలోచించండి. తనింట్లో తను జాగ్రత్త చేసుకోలేనివారు యీ రెండు కోట్ల 20 లక్షల మందికి సంబంధించిన ప్రభుత్వాన్ని ఊరికే నిముష నిముషానికి దుయ్యబట్టడం ఏ మంత ధర్మం ? ఇంకో విషయము రాజగోపాలనాయుడు గారన్నారు. "నందికొండ ఎగువ కాలువ రైతులకు నష్టం కలిగించుతుంది. వాటివల్ల ధాన్యం ధరపడిపోయి రైతు చెడిపోతాడని" అన్నారు. నందికొండ కావాలన్నారు. ఎగువ కాలువ

కావాలన్నారు. ప్రణాళికలో చేర్చాలన్నారు. నందికొండకట్టకపోతే ప్రభుత్వాన్ని కూలదోస్తాంఅన్నారు. ఇప్పుడు కట్టడం మొదలుపెట్టినతరువాత వీటివల్ల రైతు లకు హాని అన్నారు. నిజమేకావచ్చు నేనుగాదనను. లడ్డుండలు రుచికి తింటాం, ఒకటి రెండుతింటే రుచిగా వుంటుంది. 50 తింటే అజీర్తిచేసి చచ్చిపోతాం. రైతుకి లాభం అనుకునేదాంట్లో రైతుకు నష్టం వుండవచ్చు. అయినప్పటికీకూడా అనేక మందికి లాభం కలుగుతున్నప్పుడు కొద్దిమందికి నష్టంవచ్చినా నష్టంగా భావించడం న్యాయంకాదు.

SRI K. OBULA REDDI:—అధ్యక్షా! నాయుడుగారు project పెట్టిన దానివల్ల నష్టం అన్నారనిచెప్పి వారు అంటున్నారు. అదికాదు వారి అర్థము. ప్రభుత్వం యిప్పుడవలంబించే ధోరణి రేపుకూడా వున్నట్లయితే project కట్టినప్పటికీకూడా తప్పక నష్టపడతారని వారి ఉద్దేశం. ఆ అభిప్రాయమే ప్రకటించారు.

SRI M. VENKATA RAJU:—ఒకప్పుడు ఒకరుచేసిన పని యింకొకరికి మంచిగా కనబడదు. ఒకరుచేసిన పని యింకొకరికి చాలా వికటంగా కనపడుతుంది. అట్లాగే ఒకవేళ నందికొండ ఎగువ కాలువకూడా ఒకప్పుడు అపకారంగా వస్తుందేమో నాకు తెలియదు. మనము ఇక్కడే కాకుండా ఢిల్లీ ప్రభుత్వము మీదకూడా అనేక విధాలుగా ఒత్తిడితీసుకొచ్చి మనము దానిని సంపాదించుకున్నామనే విషయము ఆంధ్ర దేశములో ఏ రైతు ఎవరుకూడా మరచిపోయేది కాదు. అంతకంటే ప్రధానముగా నాయుడుగారు ఇంకొక విషయము చెప్పారు. ఏదో Income tax పెంచాల్సిందనిచెప్పి అది మన ప్రభుత్వానికి సంబంధించినది కాదు. మన ప్రతినిధులు ఢిల్లీలో వున్నారు. వారికి మనము చెప్పి వారిద్వారా అటు వంటివి ఎక్కువ చేసుకొని మన దేశానికి మన రాష్ట్రానికి ఎక్కువ డబ్బు వస్తే మనము దానిని ఖర్చుచేసుకొందాము. ఇంకా 18 కోట్ల రూపాయలు రెండవ పంచవర్ష ప్రణాళికకు సంపాదించడానికి వేయవలసియున్నది. ఆ విష యములో కూడా మన ప్రభుత్వమువారు ఆలోచించి పన్నులు వేస్తే మనము వాటిని భరించి వసూలుచేసి ఆ సంవత్సరములో ప్రణాళికద్వారా ప్రతి గ్రామములో ప్రతి కుటుంబానికి, ప్రతి రైతుకు, ప్రతి వర్గానికి లభించేటట్లుగా మనము సహాయము చేసుకోవడము న్యాయము. దానికి భిన్నంగా ఏవో విష యాలు మనస్సులో పెట్టుకొని రకరకాలుగా దానినివిచ్ఛిన్నము చేసుకోవడము న్యాయము కాదు. ప్రభుత్వములో వుండేవారు మన అందరికంటే కూడా అన్ని విధాలా తెలిసినవారు. అన్ని కష్టాలు ఎరిగినవారు. రైతు కుటుం బాలలో నుంచి వచ్చారు. ఈ వేళ నేమ రైతును అని చెప్పుకొనేవారి కంటే కూడా అన్ని విధాలా రైతు క్షేమముకోరి రైతు కుటుంబములో పుట్టి

రైతుల వ్యవహారాలు తెలిసికున్నవారు. అందువల్ల వారిమీద అన్ని విధాల మనము నమ్మకముచూపించి,వారు ఈ రాష్ట్రాన్ని పరిపాలించడానికి ఏమికోరితే అదిచేసి అవసరమైతే ప్రాణాలు కూడా వదులుకొని అయినా యీ రాష్ట్ర గౌరవ మర్యాదలు కాపాడవలసి యున్నదని మీ అందరివీ కోరుతూ విరమిస్తున్నాను.

SRI G. JAGANNATHA RAJU:— ఉపాధ్యక్ష ! నేను ఉపన్యసించే time కు సరిగా ముఖ్య మంత్రిగారు, ఉప ముఖ్య మంత్రి గారు ఇద్దరుకూడా లేకపోయారు. నేను వారికి Appeal చేద్దామనుకొన్నాను. కాని వారుభయులు కూడా సమయానికి లేరు. శ్రీ గోపాల రెడ్డిగారు చాలా సౌమ్యులు, వారిది obliging nature. ఎవరు ఏమి చెప్పినా లేదని అనడము వారికి అభ్యాసములేదు. దీనికి తార్కాణంగా యీ రోజున మా Benches లో వున్నవారు భాగ్యవంతులపై taxes వేయమని చెప్పుతున్నారు సరే వారికి ఆ అభ్యంతరములేదు. Tax తప్పకుండా వేస్తామన్నారు. అక్కడ రమణయ్య నాయుడుగారు యింకా కొందరు బీదలకు వేయమన్నారు. దానికి వారికి అభ్యంతరములేదు. శ్రీ గోపాల రెడ్డిగారికి obliging nature వున్నది. తప్పకుండా Oblige చేస్తారు. మన రెవిన్యూ మంత్రి శ్రీ చంద్రమౌళి గారు అపుడే గ్రహించారు.ఎవరిని వదలివేయరట, వారిని వదలరట, వీరిని వదలరట. యిది న్యాయమైన పద్ధతికాదు. నేను మరొక అంశము తమతో చెప్పదలచుకున్నాను. (గాంధిజీ) Photo యిక్కడ ఎందుకు వేశారో మనము గ్రహించాలి. అవకతవకలుగా యిక్కడ మాట్లాడ వద్దని వారి సిద్ధాంతాలేవో వాటిని Propaganda చేయమని ఆ మోస్తరు మాట్లాడమని దాని భావం. వారి Photo యిక్కడ వేయడానికి కారణము అది కదా? మొట్ట మొదటినుంచి కూడా బీదలను ఎలాగైన యీ Taxation నుంచి తప్పించి, బీదలపైన tax వేయకూడదనే అభిప్రాయంతో వారున్నారు. ఈ మాట అందరికీ తెలుసు. వారు బ్రతికి వున్నంత కాలము అదే చెప్పినారు. అందు చేత వారి ఫోటోను ఇక్కడ పెట్టారు. ఇందుకైనా బీదలను వదలివేయ మని తమందరినీ కోరుతున్నాను. అయితే యీ projects ను మేము కట్టుతున్నాము కదా; వాటికి డబ్బు ఎక్కడ ఎలాచేయడమని మమ్ములను మంత్రులు అడుగుతున్నారు. న్యాయంగా యీ ప్రశ్న మమ్ములను అడుగ కూడదు. వారు ప్రభుత్వము నడుపుతున్నారు. Administration run చేస్తున్నారు. న్యాయమైన Funds ఏలాగు గడించడమో అవి ఏలాగు న్యాయంగా ఖర్చుపెట్టడమో, అనేది Treasury benches ది కాని ఆ Duty మాది కాదు నుమ్ములను అడుగడము న్యాయముకాదు. లేదా మమ్ములను అడగాలని అభిప్రాయముందా, నేనొక method చెప్పతాను మీరందరు అంగీకరించండి. నేను చెప్పే method మీరు అంగీకరించరు. Prohibition రేపు సాయంత్రానికిరద్దుచేసి ఆ Income దీనిమీద ఖర్చుపెట్ట మని మీకుసలహాయిస్తున్నాను. Prohibition ను scrap చేసివేయమనండి.

గాండీగారి అభిప్రాయము proper గా work చేయమనండి. Proper గా work చేయక యింటికి 10 Distillers వుంటే ఏమి చేయాలో మీరే ఆలోచించండి. ఏమి లాభము? మరొక ప్రశ్న మిమ్ములను అడుగుతున్నాను. 10 రూపాయల tax ను pay చేస్తున్నటువంటి వారిని వదలివేస్తే చాలా సొమ్ము పోతుండని, వాండ్లను వదలివేస్తే లాభములేదని ప్రసంగిస్తున్నారు కదా.మరి ఇది అంతా తెలిసి అది workable కాదు అనుకొన్నప్పుడు ఎందుకు election manifesto లో ఆ విషయం చెప్పండి నాకు? 10 రూపాయల మీద enhancement వద్దని మేము అంటూవుంటే దానికి కూడా మీ అభ్యంతరము వుంది. యిదివరకు 10 రూపాయలలోపు tax కొట్టి వేస్తామన్నారు. సొమ్ము పుచ్చుకోమన్నారు. Printed pamphlets ను publish చేశారు. Votes పుచ్చుకొనే దాకా ఆ విధమైన ప్రచారం జరిపారు. ఆ తర్వాత యిపుడు ఏలాగు వదలివేసేది. వదలివేస్తే ఎలాగు Administration run చేసేది అంటున్నారు. యిది న్యాయము కాదు. మొట్ట మొదటనే దీనిని గమనించి ఆలోచించుకోవలసింది. Election manifestso లో ఎప్పుడు వ్రాశారో, అది అమలు జరుపాలి. పోని అమలు జరిపించలేదు. ఆ మాటలేవో తినివేశారు. పోనివాటిపైన enhancement కూడా విధించబూనడం న్యాయం కాదు. మన చంద్రమౌళిగారికి మన Lands మీద వున్న కటాక్షమో Tenants మీద వుండే కటాక్షమో లేకపోతే Finance Minister గారు Agriculture Minister గా కూడా వుండడము చేతనో యీ విధంగా రైతులపై పన్ను అదనంగా విధించడం జరుగుతోంది. కనీసం 10 రూపాయల మీదనైనా మీ అంతట మీరే amendment తీసుకొచ్చి exemption యివ్వడం న్యాయమని నా ప్రార్థన. Other sources of income ఏమైనా వుంటే మీరే try చేయండి. సంజీవరెడ్డి గారికి గనుక అప్పజెప్పివేస్తే అయన యీ విషయమై ఒక రాజీ మార్గానికి రాగలరు. కావలసివుంటే ఒక లక్ష రూపాయలు అడిగితే వారు 10 లక్షలుతేగలరు. అందుచేత అది ఆయనకు అప్పజెప్పండి Income వచ్చే మార్గము కని పెట్టుతారు.

SRI L. LAXMANA DAS:— అధ్యక్షా! యీ నాడు ప్రభుత్వము ఈ శాసన సభ ఎదుట పెట్టిన యీ Surcharge బిల్లు విషయంలో జరిగిన వాదోపవాదాలు చూస్తూవుంటే ఏమి చెప్పాలో నాకు అర్థము కావడములేదు. కాని ఒక్క విషయము మాత్రము ప్రతి పక్ష సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రభుత్వము రైతుల పైననే పన్నులు వేయడానికి నిశ్చయము చేసుకుంది. రైతులకు అన్యాయము చేయడానికి పూనుకుంది. అని ప్రచారము చేయడానికి ప్రతి పక్ష సభ్యులు పూనుకోవడము న్యాయముకాదు. కేవలము రైతుల మీదనే పన్నులు వేయాలని ఉద్దేశముకాదు. ప్రస్తుతము వున్న పరిస్థితులను బట్టి ప్రభుత్వము ఈ అదనపు పన్ను వేయుటకు ముందుకు వచ్చింది.

ఈ ఒక్క సంవత్సరానికే యీ పన్ను వేస్తున్నాముఅని ప్రభుత్వంవారు చెబుతున్నారు. యీ పన్నును యెల్లప్పుడు వుంచుతారనడం యదార్థం కాదు. అయితే ప్రభుత్వంకూడా యీ విషయంలో గమనించవలసిన విషయాలుచాలా వున్నాయి. హెచ్చు పన్నులు వేస్తున్నారు సంతోషమే. దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు సాగించవలసినపరిస్థితులలో రైతులపై ఈ పన్ను వేస్తామన్నారు. సంతోషమే కాని అదే విధంగా యితర వర్గాలపైనకూడా పన్ను వెయ్యడానికి సరిఅయిన శ్రద్ధ పెంటనే తీసుకొవాలని, పన్నులు వెయ్యటంలో ఒక నూతన అధ్యాయం దీనివల్ల ప్రారంభం అవుతుందని నేను ఆశిస్తున్నాను. ఈనాడు రైతులయొక్క పరిస్థితి తెలుసుకొన్నవారు యీపన్ను వేస్తున్నందులకు బాధపడుతున్నారు. అయితే యితర వర్గాలవల్ల యేపన్నులు రాలేదు అనే విషయం ప్రతి ఒక్కరూ గమనించవలసి వున్నది. ఇతర వర్గాలపై పన్నులు వేయాలని గట్టిగా చెప్పడానికి యిక ప్రతి ఒక్కరికీ హక్కు కల్గిందని మాత్రం నేను మనవి చేస్తున్నా. అందుచేతనే యీ బిల్లు మూలంగా యీ పన్నుల విధానంలో ఒక నూతన అధ్యాయం ప్రారంభం అవుతుందని యితర వర్గాలపైకూడా సక్రమమైన పన్నులు వెయ్యడానికి కావలసిన పరిస్థితి వచ్చిందని మాత్రం నేను మనవి చేస్తున్నా. పన్నులు దేశానికి అవసరం. దేశం అభివృద్ధి చెందాలి. దేశం అభివృద్ధిపొంది యీ రెండవ పంచవర్ష ప్రణాళిక జయప్రదం కావాలి అంటే కొన్ని పన్నులు అవుసరమే. మనం కొంతవరకు త్యాగం చేయవలసిన పరిస్థితులుకూడా వున్నాయి. అయితే ఒక్క రైతులేనా .యీ విషయంలో త్యాగం చేయాలన్నది మాత్రం మనము జాగ్రత్తగా విచారించుకోవాలి. ఇతర వర్గాలున్నాయి. Sales Tax విషయంలో మనం అనుకొన్న ప్రకారం రావలసిన ధనంకూడా రాలెదు. తుమిద వేస్తున్న పన్ను ప్రతి దమ్మిడీకూడా వసూలగుచున్నది. కానీ Sales Tax ఎగవేస్తున్నప్పుడు పైన మనం చర్య తీసుకోవలసియ్యుంది. దానికి ప్రభుత్వం మొన్ననే ఒక కమిటీ వేసింది. వెంటనే చర్యతీసుకొని వసూలు ప్రారంభించడమే కాకుండా యింకా అనేకమైన విధములుగా చర్య తీసుకొనవలసి వున్నది. నిజంగా బీద తనంతో అధికంగా బాధపడుతున్న రైతు మీద యీవేళ మనం పన్ను వేస్తున్నామంటే ప్రభుత్వంకూడా బాధపడుతున్నదని నాకు తెలుసు. అయితే ఖర్చుల విషయంలోకూడా మనం తగినంత జాగ్రత్త వహించవలసియున్నది. ఇప్పుడు P. W. D. డిపార్టుమెంటువుంది. సంజీవరెడ్డిగారుకూడా అనేక సారులు చెప్పారు. యీ డిపార్టుమెంటులోకూడ చాలా ఖర్చు అవుతుందని. అనుభవజ్ఞులైన శ్రీ రాజగోపాలాచారికూడా చెప్పారు. ఇది ప్రభుత్వానికి రెండవ శత్రువు అని. ప్రభుత్వశాఖలలో ఖర్చులు తగ్గించే నిమిత్తం ప్రత్యేకమైన కమిటీలు వెయ్యాలి. ఈనాడు ప్రతిఒక్క విషయంలో యెక్కడ హెచ్చు ఖర్చు జరుగుతుంది యెందుకు జరుగుతుంది అనే విషయాలుపరిశీలించాలి. దేశంలో ఆదాయం సరిఅయిన పరిస్థితులలో లేని యీ

సమయంలో దుబారా ఖర్చు ఎక్కడ అయినా జరిగినప్పుడు, ఆ దుబారా ఖర్చుకు కారకులు ఎవరైనాసరే వారిపైన యెటువంటి చర్య తీసుకోవడానికి మనం వెనుదియ్యకూడదు. ఈనాడు ప్రతి ఒక్కరమూ శ్రద్ధ పూనుకోవాల్సిన సమయం వచ్చిందని మాత్రం నేను మనవి చేస్తున్నాను. ఇదే విధంగా తక్కిన డిపార్టుమెంటులు, యేయే డిపార్టుమెంటులో యెంత యెంత వసూలు చేయవలసియున్నది యెంతయెంత వసూలు కాకయున్నది, మనం చూసుకోవాలి. తరువాతను యిన్‌కంబాక్సు విషయంలో 3 వేల రూపాయలు వచ్చే వాళ్ళపైననే పన్ను వేస్తున్నాము. అది కాదు యీనాడు దేశానికి అవసరం వచ్చిందని 10 రూపాయలు లోపు పన్ను వున్న రైతు మీద కూడాను మనం పన్ను వేసినప్పుడు దేశాభివృద్ధి కావాలి అని మనం అనుకొన్ననాడు ప్రతి ఒక్కరి మీద కూడా పన్ను వెయ్యాలి. పట్టణాలలో అనేక యిండ్లున్నాయి. వారు యీనాడు మునిసిపాలిటీలకు పన్ను యివ్వవచ్చును. మునిసిపాలిటీవారు చేసిన, చేయబోతున్న సౌకర్యములకుగాను వారు పన్ను యిస్తున్నారు. అయితే రైతులు యిస్తున్నది వాళ్ళ సౌకర్యమును గురించే కాదు; ప్రభుత్వాన్ని నిలబెట్టడానికి ప్రభుత్వంయొక్క పరిపాలనా విధానం జాగ్రత్తగా వుండడానికి యీ పోలీసు సిబ్బంది మొదలైన రక్షణలను గురించి, తక్కిన విషయాలను గురించి శ్రద్ధ వహించడానికికూడా రైతాంగం పన్ను యిస్తూవున్నది. కాని మునిసిపాలిటీలలో యిస్తున్న పన్నులు కేవలం మునిసిపాలిటీలలో సౌకర్యాలు కలుగజేయడానికి ఉద్దేశింపబడినవి. అందుచేత మునిసిపాలిటీలలో వున్న యిండ్ల పైననుకూడా హెచ్చుపన్నును మనం యెందుకు విధించకూడదు? అంతేకాదు. బ్యాంకులలోవున్న ధనాన్నికూడా యీనాడు మీరు యింతకన్న హెచ్చుంచుకోకూడదు, తక్కినది ప్రభుత్వానికి యివ్వాలి అనే శాసనంకూడ ప్రభుత్వం తీసుకురావలసిన పరిస్థితులుంటే తీసుకు రావడానికి వెనుకంజ వెయ్యకూడదు. ఈనాడు దేశాన్ని ముందుకు తీసుకొని పోవాలి. వచ్చే 5 సంవత్సరములలోనో 10 సంవత్సరములలోనో దేశంలో దరిద్రం లేకుండా అందరినీ మనం సమానంగా తీసుకొని రావలనే ధృక్పథంలోనే యీనాడు యీపన్నులు వేశినప్పుడు, పన్నులను యెగకొట్టుతూన్నా యితరవర్గాలవారిని యెందుకు కనికరించాలో నాకేమీ అర్థంకావడం లేదు. కనికరించడం కాదు. వాళ్లకు ఎటువంటి శిక్షలుఅయినా వెయ్యాలి. ఆ విషయంలో మాత్రం ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలనీ మనవి చెస్తున్నాను. ప్రతి ఒక్కరుకూడా యీ బిల్లును ఆమోదించి తీరాలి అని నేను కోరుతున్నాను. ఈ బిల్లును ఆమోదించిననాడే ప్రతి ఒక్కరికీకూడా మనం జరుపుతున్న ప్రతి ఒక్క వ్యవహారాన్ని శ్రద్ధగా పరిశీలన చేయడానికి అవకాశం కల్గుతుందని నేను మనవిచేస్తున్నాను. ఒకరూపాయ మొదలు 10 రూపాయలువరకు పన్నుకట్టిన రైతాంగంమీద ఈనాడు పన్నులు వేస్తున్నామంటే కష్టంమీదనే వేస్తున్నాము. ప్రభుత్వంకూడ కష్టంమీదనే వేస్తుంది.

అయితే రైతుమీద హెచ్చుపన్ను వేసి గుంజుకు తీసుకొని పోవాలని ప్రభుత్వానికి కూడా లేదు అనేది మనందరికి తెలుసు. యిటువంటి క్లిష్ట పరిస్థితులు దేశంలో వున్నప్పుడు రైతులమీదె పన్నులు వేసూ వున్నప్పుడు యితర వర్గాలవారు దీనిని warning గా తీసుకోవడం మాత్రమే కాకుండా, యిక్కడవున్న ప్రతి ఒక్కరమున్నూ దానినిగురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసివుంది. దేశంలో యెంతమంది యీ పన్నులను యెగ వేయడం లేదు? Sales Tax విషయంలో యీనాడు వున్న మొత్తానికి మరింత మొత్తాన్ని తీసుకొస్తామని అఫ్రూవ్యునలు సభ్యులే ప్రభుత్వానికి సలహా యిస్తున్నారు. అందువల్ల యీనాడు Sales Tax వసూలులోని leakage ని గురించి Sales Tax ను వసూలు చేస్తున్న ప్రభుత్వ వుద్యోగులుగాని యితరులుగాని యెందుకు శ్రద్ధ తీసుకోవడం లేదనేది ప్రభుత్వం గమనించాలని నేను మనవి చేస్తున్నాను. ప్రతిఒక్క కాని, ప్రతిఒక్క రూపాయ రైతు దగ్గర వసూలు చేసే విషయంలో యేమాత్రం అశ్రద్ధ చెయ్యకుండా వాళ్ల కుండే నాగలి మొదలుకొని సామాన్యమైన బిందెలు, వాళ్ళు తింటూ వున్న వస్తువులుకూడా వేలంవెయ్యడానికి సిద్ధమవుతున్న మన ప్రభుత్వ వుద్యోగస్తులు, దేశానికి మోసం చేస్తున్న తక్కిన వర్గాలవారిని యెందుకు గట్టిగా బిగించరాదు. వీరిదగ్గర వసూలు చేయకపోవటమేకాకుండా ఎందుకు వారిని శిక్షించకూడదో నాకు అర్థంకావడం లేదు. ఈ బిల్లు యీఒక్క సంవత్సరమే అమలులో వుంటుందని ప్రభుత్వం తెలియజేసింది. ఒక్క సంవత్సరములో మనకున్న ఆర్థికపరిస్థితులనుబట్ట వేయక తప్పనిపరిస్థితులు వచ్చినందుచేతనే ప్రభుత్వంవేసింది. ఈనాడు యిక్కడవున్న ప్రతిప్రతినిధికూడ రైతాంగంయొక్క సహకారంతోనే యిక్కడకూర్చున్నారని అందరికితెలుసు. రైతాంగానికి ప్రభుత్వంయొక్క కష్టాలనుమనం చెప్పవలసియుంది. పన్నులను సరిగా వసూలు చేసేందుకు, ఖర్చులు తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకొనేనిమిత్తం ప్రతి డిపార్టుమెంటుకు ఒక కమిటీని వేయాలి. ఆకమిటీల ద్వారా జరుగుతున్న లీకేజి, జరుగుతున్న అన్యాయాలను సరిదిద్దడానికి యేవిధంగా చెయ్యాలి అనేదికూడా ప్రతిఒక్కరు గమనించాలి. ఈ బిల్లులో జాయింటు పట్టాల విషయంవుంది. జాయింటు పట్టాదారులు వారికి వున్న భూముల వివరములు రెవిన్యూ యిన్స్‌పెక్టరుకు యివ్వాలి. లేకుంటే రివెన్యూ యిన్స్‌పెక్టరు తన యిష్టంవచ్చినట్లుగా తాను లెక్కలు వేసుకోవచ్చునని చెప్పారు. ఇందులో రైతాంగానికి కొంత అన్యాయం జరుగుతుంది. ప్రతి రైతుకూడ తాను యెంత పన్ను కట్టుకుంటున్నాడో తెలిసే position లో యీనాడు లేడు. అందు చేతను కేవలంఒకరెవిన్యూయిన్స్‌పెక్టరుకు యిటువంటి అధికారాలు యివ్వటం మూలంగా రైతాంగానికి చాలా దెబ్బవస్తుంది. రెవిన్యూ యిన్స్‌పెక్టరే లెక్కలను ప్రకటించి అవిసరిగ్గావున్నాయా లేదా అని రైతును అడిగి అతనివద్దనుంచి సరియైన వివరములు తెలుసుకొనేటట్లు చేయవలెనని కోరుతున్నాను. ఆవిషయంలో రూల్సుచెయ్యడానికి ప్రభుత్వానికి అధికారం వున్నది. ఆరూల్సులో అటువంటివి కొన్ని మార్పులు చేయాలని నేను

కోరుతున్నాను. ఈ ఒక్క సంవత్సరానికే ఈ బిల్లు వర్తిస్తుంది. తర్వాత యీ బిల్లు వుండదు అని ఘంటాపథంగా యీబిల్లులో ప్రాశాము ప్రతిపక్షంలో వున్నవారు, తక్కినవారుకూడా మళ్ళీ యిది రెండు సంవత్సరంకూడా వస్తుందేమోనంటున్నారు. దాని విషయమై ప్రభుత్వం ఖచ్చితమైన హామీయివ్వాలని చెబుతున్నాను. ఏ విధంగా పన్నులు వెయ్యాలి యెవరెవరిపై వెయ్యాలి, దేశంలో యెవరెవరు యీ పన్నులు యెగగొట్టుతున్నారు, అనే విషయం గురించి ప్రత్యేకమైన విచారణ కమిటీలు వేసుకొని దాన్ని సక్రమంగా తెలుసుకొని వచ్చి 5 మాసాల్లోనో 6 మాసాల్లోనో మళ్ళీ యీ శాసనసభ యెదుట పెట్టి ఒక సమగ్రమైన విధానాన్ని అమలుచేయాలని చెబుతున్నాను. ఈ పన్ను యీఫసలీకి మాత్రమే వుంటుంది. ఈఫసలీకంటె యెక్కువ కాలం వసూలు చేయబోమని ప్రభుత్వం హామీ యివ్వాలని నేను కోరుతూ యీపన్నుల విషయంలోమాత్రం మరియెవరు ఎటువంటి అభిప్రాయ భేదాలు పెట్టుకోకుండా ప్రస్తుతంవున్న యీపరిస్థితులలో ప్రభుత్వం కోరుతున్న కోర్కెను మన్నించవలెనని కోరుతున్నాను.

(At this stage Mr. Speaker resumed the Chair).

SRI S. VEMAYYA.— అధ్యక్షా! ఇప్పుడు మనముందు ఉన్న Land Revenue Surcharge Bill ను ప్రజాభిప్రాయానికి పంపాలని నేను ఒక సవరణను ప్రతిపాదించాను. అందులో అనేకమైన administrative difficulties కాకుండా, ఇంకా ఎన్నో చిక్కులు వున్నాయని మనవి చేస్తున్నాను. పూర్వం కాంగ్రెసువారు 10 రూపాయలు. అంతకులోపు శిస్తు చెల్లించేవారి శిస్తును అసలు మినహాయిస్తామని వాగ్దానాలు చేస్తూ హఠాత్తుగా, అది తీసివేయకుండా దానిమీద యింకా సర్-ఛార్జి విధించారు. అది సబబుకాదని మనవి చేస్తున్నాను. ఈ సర్-ఛార్జి విధించడంలో ఒక రూపాయ అంతకు లోపువారిమీదలేదని చెప్పబడింది. కాని ఈ రూపాయ అంతకులోపువున్ను చెల్లించేవారు యెంతమంది వున్నారు, వారిమీద సర్-ఛార్జి విధిస్తే యెంత ఆదాయం వస్తుంది, అనేది మంత్రిగారు వివరంగా చెప్పలేదు. ఇక్కడ మనకు యిచ్చినటువంటి table లో సర్-ఛార్జిని graded గా విధిస్తూ చూపించారు. ఆ పద్ధతిన యెంతడబ్బు వస్తున్నది. 4 అణాలు చెల్లించేవారినుండి యెంత వస్తున్నది? 8 అణాలు చెల్లించేవారినుండి యెంత వస్తున్నది? ఎంత విస్తీర్ణము coverup అయింది, దీనికి కూడా వివరాలు యివ్వనందువల్ల దానివల్ల ఎంత ఆదాయం వస్తుందో తేల్చుకునేదానికి వీలులేకుండా వున్నది. ఇంకా 1 రూపాయ అన్నప్పుడు రూ 1-4-0 ఐ కట్టేవాడిసంగతి, రూ 1-5-0 లు కట్టేవాడిసంగతి యేమిటో కూడా వివరంగా యిందులో చెప్పలేదు. ఈ రూ. 1-6-0, 1-15-0 కట్టేవాడినికూడా వదలాలా, అక్కరలేదా అనేదికూడా అర్థము కావడంలేదు. కాని దీనిని యేవిధంగా తీసుకోవాలోకూడా చెప్పలేదు. వీటిసంగతికూడా వివరంగా తెలియచేయాలని కోరుతున్నాను.

ఫిర్కాను యూనిటుగా తీసుకొన్నాము అన్నారు. ఈ పద్ధతి ధనవంతులకు లాభము చేకూర్చడానికి పనికివస్తుందని నేను నిర్ధారణగా చెబుతున్నాను. ఉదా.—నేను 4 ఫిర్కాలలో, ఒక్కొక్క ఫిర్కాలో 10 రూపాయలు శిస్తు కట్టినట్లయితే చాలా తక్కువ grade లో పన్ను చెల్లించుకుంటున్నాను. అందువల్ల యెక్కువ స్కేలు ప్రకారం కట్టవలసిన అవసరమే లేకుండా తప్పించుకోడానికి వీలవుతున్నది. ఇప్పుడు తాలూకా క్రింద administration జరుగుతున్నందువల్ల యెక్కువ యిబ్బంది వుండదు. తాలూకా యూనిటుగా తీసుకున్నట్లయితే యెక్కువ gradesలో డబ్బు వసూలుచేసుకునే దానికి వీలవుతుంది. అట్లా చేసినందువల్ల administrative inconvenience వస్తుందని చెప్పడం సబబుగాలేదు. అట్లా అయితే ప్రతి తాలూకాలో ప్రతి account, జమాఐందీ తీసుకోవడము అన్నీ సులభంగా జరుగుతాయి. ఈ ఫిర్కా తీసుకోవడం అనేది పెద్దవారిదగ్గర వదలిపెట్టి, చిన్నవారిదగ్గర తీసుకోడానికి వుపయోగపడుతుందనే నేను చెబుతున్నాను.

ఇందులో 15 రోజులలోపల Revenue Inspector కు declaration పంపించాలని చెప్పబడివున్నది. Revenue Inspector 15 రోజులలోపల ఈ చట్టం ప్యాసయిందని ప్రజలందరికి తెలిపినా యీ declaration పంపించడం అనేది యెంతమాత్రం సాధ్యముకాదు. అట్లా పంపకపోయినట్లయితే Revenue Inspector asses చేస్తాము అని చేయవచ్చును. అట్లా పంపకపోతే punishment కూడా యేదో మరొక clause లో వున్నది. సర్-ఛార్జి వసూలు చేయడానికి ఒక స్కేలువున్నది కాబట్టి, ఈ పంపకమనేటటువంటి ఖచ్చితమైన నిర్ణయం యివ్వడము అనేది అంత బాగాలేదని నేను మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా యిక్కడ వున్నటువంటి సింగిలు పట్టాలు, జాయింటు పట్టాల గురించి ఒకటి చెప్పవలసివున్నది. ఈ సింగిలు పట్టాలవల్ల ఏమీ యిబ్బంది రాకపోయినా, ఈ జాయింటు పట్టాలు అనే పేరుతో రైతులు అనేక విధములుగా బాధపడుతున్నారు. లోగడ యీ జాయింటు పట్టాల గురించికూడా యిక్కడ చర్చించాము. జాయింటు పట్టాలలో ఏదైన ఒక certificate కావాలన్నా, ఒక తక్కావీ loan పెట్టుకోవాలన్నా, ఏదికావాలన్నాకూడా ఆఫీసర్లు అభ్యంతరపెట్టడంవల్ల రైతులు అనేక విధములుగా యిబ్బందిపడుతున్నారు. కాని జాయింటు పట్టాలు యేవిధముగావున్నా, సింగిలు పట్టాలకు ఆ సౌకర్యమును తీసుకువచ్చినట్లయితే రైతులకు యిబ్బందిలేకుండా పోతుంది అని మేము పదేపదే చెబుతున్నాము. రైతులకు కావలసినటువంటి సౌకర్యాలు కలుగజేయకుండా, ఈరోజు ఏ certificate లు కావాలన్నా యివ్వరు. అలాంటప్పుడు వాళ్లమీద పదేపదే ఈ పన్నులు విధించడంచూస్తే మన రాష్ట్రము పన్నుల రాష్ట్రమా, అని పదేపదే అనిపిస్తుంది. వరుసగా తీసుకున్నట్లయితే అన్నివిధాలకూడా మనం కట్టుకునే గుడ్డమీద, పాగాకుమీద, betterment tax, నీళ్లమీద, గాలిమీద పన్నులు

వేస్తూ, అన్నింటిమీద బిల్లులు ప్యాసు చేసుకుంటూ వస్తున్నారు. కాని యీ రైతులమీద సర్-ఛార్జి విధించేటప్పుడు, రైతులకు కావలసినటువంటి సౌకర్యాలు యేవిధముగా చేస్తున్నారు. ఈ రోజు యే గ్రామానికి అయినా వెళ్లినట్లయితే గ్రామాధికారులు శిస్తు కట్టినాకూడా రశీదు యిస్తున్నారా? రశీదు యివ్వకుండా పోవడానికి ప్రభుత్వంవారు యేదైనా చర్యలు తీసుకుంటున్నారా? డబ్బు కట్టినాకూడా రశీదులు యివ్వకుండా నానాబాధలు పెడుతూంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినాకూడా వారు చర్యలు తీసుకోవడం లేదు. ఇది practical గా అనుభవించేవాళ్లకు బాగాతెలుస్తుంది. రశీదు యివ్వరు. నేను యెంతకట్టాలో చెప్పమంటే చెప్పరు. అందువల్ల రైతులకు కావలసినటువంటి ఈ స్వల్పమైన సౌకర్యాలు చేయకుండా ఈ సర్-ఛార్జి తీసుకరావడం అనేది సబబుకాదు.

ఈ పన్నులు విధించడములో యీ గ్రామాధికారుల బాధలు ఏవిధంగా ఉంటాయంటే రెండు equal instalments గా, 2 మాసములలో కట్టాలని చెప్పారు. ఆ సర్-ఛార్జిని రెండు భాగములుగా విభజించి ఒక భాగము కట్టామంటే, ఇంకొక భాగం కొంచెము యించుమించుగా కట్టుతాము అంటే ఒక దమ్మిడీ తగ్గినా పుచ్చుకోడు. 2 దఫాలు అని పెట్టడం దేనికి, 4 దఫాలుగా తీసుకోండి. 2 మాసములలోపల తీసుకువచ్చినాగాని, రెండూ సమానంగా కట్టితేనేతప్ప గ్రామాధికారులు పుచ్చుకోరు. అందువల్ల యీ రెండు దఫాలు సమాన వాయిదాలలో కట్టడము అనేది సబబుగాలేదు. అధికారి రైతులు 10 రూపాయలు తీసుకువచ్చినా తీసుకోలేదు. "నువ్వు 30 రూపాయలు కట్టాలి, అది కట్టితేగాని తీసుకోను" అని బాధలు పెడుతున్నారు. అందువల్ల యీ బిల్లులోవున్న విషయం నాకు ఏమీ బోధపడటములేదు. దీనిని తొలగించాలనిచెప్పి మనవిచేస్తున్నాను.

రెవిన్యూ ఇన్‌స్పెక్టరు చేసినటువంటిదానిమీద, తహశీల్‌దారుకు అప్పీలు చేసుకోవాలనివున్నది. ఆయనకు అప్పీలు చేసుకోవడమునకు కనీసం కోర్టుకు పోయే హక్కుకూడా లేకుండా చేయబడింది. అది యెంతమాత్రము సబబుగాలేదు. కనీసం తహశీల్దారుకు అధికారం యిచ్చి, కలెక్టరుకు తరువాత రెవిన్యూబోర్డుకు అని 2, 3 తరహాలుగా వున్నప్పుడు, అక్కడి రెవిన్యూ డిపార్టుమెంటుకు అప్పీలుకు యిచ్చినటువంటి వసతికూడా కలుగజేయక పోవడం చాలా అన్యాయము.

ఈ డిమాండులో విషయములు తీసుకుంటే ఇవి issue చేసినప్పుడు యీ విధంగా సర్-ఛార్జీ యింతకట్టాలి అనిచెప్పి యివ్వాలి. Demand ను serve చేయకుండానే నువ్వు కట్టవలసింది కట్టమనడం, వ్రాతమూలకంగా demand యివ్వకపోవడము, demand issue చేయకుండానే, ముందుగానే జప్తుచేయడం జరుగుతోంది. ఉదా.—10 రోజుల క్రితము అనేకచోట్ల జప్తులు చేశారు. Notice లు కూడా యివ్వలేదు. ధాన్యము తీసుక

పోయారు, పశువులను దొడ్డిలో పెట్టారు. దానికి ఒక rule కూడా లేదు. ఈ విధముగా గ్రామాల్లో రైతులమీద rules యీ విదంగా వుపయోగిస్తున్నారు. ఈ విధానాన్ని తప్పించడానికి ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోవడంలేదు. అందుచేత యీ demand యిచ్చేపద్ధతి క్రమంగాజరగాలని, వసూలు చేసుకున్నప్పుడుకూడా యీ రశీదులు యివ్వాలని, పదేపదే చెబుతున్నాను. అంతేకాకుండా declaration పంపకపోతే documents యివ్వకపోవడము, ఎక్కడైనా సాక్ష్యమునకు రమ్మంటే రాకపోవడం ఉంటే దానికి 500 రూపాయలు జరిమానా విధించాలని ఒకచోట సవరణ చేయబడింది. దీనికి హాజరు కాకపోతే declaration పంపకపోతే, దాని మీద యింత కఠినమైన చర్యలు పుచ్చుకోవడం అనేది యెందుకో నాకు అర్థం కావడములేదు. Declaration పంపకపోతే నీదగ్గర scale వున్నది, దానిప్రకారం సర్-ఛార్జి వేసుకోవచ్చును, హాజరుకాలేదు అంటారు, హాజరు కాకపోతే అతనిమీద notice జారీచేసి, అతను వూరిలోలేడో, తలుపుమీద అంటించారనో, గోడలమీద అంటించారనో అక్కడవున్న గ్రామాధికారులు, అక్కడవున్న పార్టీలను పురస్కరించుకొని ఫిర్యాదు చేసినప్పుడు 500 రూపాయలు జరిమానావేయడం యెంతమాత్రం సబబుగాలేదు. కాబట్టి దీనిలో ఏవిధంగానైనా రైతుదగ్గర సాక్ష్యాన్ని విచారించేదానికి, రాబట్టుకోవడానికి యేదైనాఆధారం వున్నదా, అని అడుగవచ్చును. దానికి ఆధారం వున్నది. ఇక్కడ revenue summons చట్టము వున్నది. వాటిని issueచేసి పన్ను త్వరగా రాబట్టుకోడానికి, విచారణ చేసేదానికి వేరేవిధమైన హక్కువున్నది. దానిని పురస్కరించుకొని హాజరు కావడానికి declaration యివ్వాలి. కాని యీ బిల్లులో punishment 500 రూపాయలు వేయాలి అని వున్నది. అది అంత సబబుగాలేదు. అందువల్ల దీనిని తప్పకుండా మినహాయించాలని కోరుతున్నాను.

MR. SPEAKER:—The motion is for sending the Bill for circulation or referring it to a Select Committee. The members are getting into details and perhaps they don't have any discussion tomorrow.

SRI PILLALAMARRI VENKATESWARLU:— చర్చ రేపు పూర్తిచేయవచ్చును.

MR. SPEAKER:—We must finish the Bill by tomorrow 3 p.m. so that we may have three hours for the other Bill. If Sri Pillalamarri Venkateswarlu thinks that we can finish the other Bill within one and a half hour, I have no objection to extend the general discussion on this Bill.

THE HON. SRI K CHANDRAMOULI:—If they can finish the other Bill within half-an-hour, I have no objection to give time to-day.

MR. SPEAKER:—We have only two items in the agenda, the Bill under discussion and the Andhra Objectionable Performances Prohibition Bill, 1956. That is the work for today and tomorrow.

SRI PILLALAMARRI VENKATESWARLU:—We will finish both, Sir. We will finish the other Bill in one minute.

THE HON. SRI K. CHANDRAMOULI:—What Sri Pillalamarri Venkateswarlu has said 'that we will finish the other Bill in one minute' may be noted down, Sir, If that is so, I have no objection.

MR. SPEAKER:—That is why I sent in invitations for the meeting of leaders of the Parties but unfortunately none turned up It is better that at least now we come to some agreement that we will finish the business before tomorrow evening.

SRI PILLALAMARRI VENKATESWARLU:—We can finish, Sir.

MR. SPEAKER:—Otherwise non-official day will go.

SRI S. VEMAYYA:— అధ్యక్షా ! ఇప్పుడు రైతులు అనేక విధములుగా యిబ్బందిపడుతుంటే వారికి సహాయముచేయుటకు ఏ విధమైనచర్యతీసుకోకుండా పదేపదే పన్నులు betterment tax అని, surcharge అని తరువాత యినాములమీద ఏదో charge అని యీ విధంగావేయడం ఏమాత్రం సమంజసంకాదు. లోగడ Congress Agrarian Committee సూచనలనుగాని, రాఘవేంద్రరావుగారు యిచ్చినటువంటి సూచనలుగాని, మరి Land Revenue Committee యిచ్చినటువంటి రెండు రిపోర్టులలోని విషయములుగాని యీ ప్రభుత్వము ఎంతమాత్రము దృష్టిలో పెట్టుకోకుండా యీ surcharge బిల్లును తీసుకువచ్చింది. ఉదాహరణకు 150 రూపాయలకు తక్కువగా శిస్తు వున్నటువంటి వారిదగ్గరనుంచి surcharge తీసుకొనడం ఎంతమాత్రము సబబుగాదని Land Reforms Committee రిపోర్టులోగాని, రాఘవేంద్రరావు

రిపోర్టులోగాని, Congress Agrarian Committee report లోగాని సూచింపబడింది. అంతేకాక, Agricultural income tax పెట్టమనికూడా చెప్పుతున్నాము. అది ఎందుకు పెట్టకుండాపోయారో నాకు అర్థంకాలేదు. అంతేకాకుండ డబ్బు తగ్గడానికని ఈ Revenue Board ను abolish చేయండని చెప్పియున్నాము. కాని అటువంటి దేమి చేయడంలేదు. ఇక్కడ వచ్చినటువంటి రిపోర్టులో చూచినట్లయితే, ఎక్కువగా డబ్బు కట్టేటువంటివారిదగ్గర ఇంకా ఈ grade ఎక్కువ చేయవలసివుంటుంది. ఇప్పుడు అయిదు వందలవరకే ఒక limit పెట్టి అయిదు వందలు ఆ పైన ఒక విధానాన్ని అవలంబించడం సబబుగాలేదు. వెయ్యి రూపాయలకు ఒక limit పెట్టి అపైన ఇంకా హెచ్చుకట్టేవారికి ఒక విధానాన్ని అవలంబించితే గవర్నమెంటుకు ఎక్కువ ఆదాయమువచ్చేది. అటువంటి విధానాలు యీ కమిటీ రిపోర్టులో సూచింపబడలేదు. అంతమాత్రమేకాకుండా ఈdepartmentను మొట్టమొదట పారిశుభ్రముచేయాలి. ఆ department ను reform చేయకపోతే సరిఅయినటువంటి revenue గాని ఈ surcharge గాని, income tax గాని రావుఅని రాఘవేంద్రరావు రిపోర్టులో పదేపదేచెప్ప బడింది. ఈ వంశపారంపర్యహక్కువల్లకూడా అనేక బాధలు వస్తు న్నాయని, దానిని తొలగించి Revenue Department లో సక్రమమైన విధానాలు అవలంబించినట్లయితే మన గవర్నమెంటు బాగానడుస్తుందని, ఈ విధానాలలో వసూలుచేసుకోడానికి establishment ఖర్చు ఎక్కువగా అవుతుగదని బాధపడవలసిన అవసరంలేదని, దానికికూడా అనేక విధానాలు సూచించబడ్డాయి. ఇవన్నీ తీసుకోకుండానే ఒకేతూరి యీ surcharge తీసుకువచ్చి ఎక్కువ డబ్బు కట్టకలిగేటటువంటివారికిని తక్కువ డబ్బు కట్టకలిగేటటువంటివారికిని అందరికికూడా సమానంగా విధించడం ఎంత మాత్రము సబబుగాలేదు. దీనిని విరమించుకొని ఎక్కువ కట్టేటటువంటి వాళ్లమీద యింకా grade హెచ్చుచేసి క్రింది వాళ్లకు తగ్గించాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

MR. SPEAKER:— గౌరవ సభ్యులకు నాదొక మనవి. మనకు వున్నకాలము ఒక గంట, పది నిమిషములు మాత్రమే. మాట్లాడదలచు కొన్న సభ్యులు 20 మందికి పైగావున్నారు. కనుక యికముందు మాట్లాడేవారు 5 నిమిషములకు పరిమితి తీసుకొంటే అందరికి అవకాశము యిచ్చినట్లవుతుంది.

SR G. RAMI REDDI:—అధ్యక్ష! యీ surcharge విధింపు విషయమై అటు ప్రభుత్వపక్ష సభ్యులుగాని, యిటు ప్రతిపక్ష సభ్యులుగానీ మాట్లాడే ధోరణిచూస్తే, ప్రతివారికిని యిది అసమంజసంగానేవున్నదని విస్పష్టంగా గోచరిస్తున్నది. కాని ఒక విధంగా యీనాడు ప్రభుత్వపక్ష

సభ్యులు చెప్పేటటువంటి విషయాన్నిబట్టిచూస్తే వారి పరిస్థితిగురించి కొంతవరకు విచారకరంగావున్నది. ఎవరుకూడా యిది కేవలం రైతుకు డెబ్బు, రైతుకు విధింపవలసిన పన్ను కాదని చెప్పతూనే, అయినా మనము ఓర్చుకోవాలి అనేవేదాంతం చెప్పతున్నారు. సరిపడనిపని చేసేటప్పుడు ఓర్చుకోవడం అనేపదము వుత్పన్నమేకాదు. ఇప్పుడు మద్యపానము మంచిది కాదనుకొన్నాము. ఆదాయము లేకపోయినా తీసివేశాము. ఆ విధంగానే యీ surcharge విధింపు రైతుకు యితరత్రావేసే పన్నులతోపాటు యిది ఎక్కువ భారము అని తోచేపక్షములో, అదికూడదు అనుకొన్నతరువాత "చూస్తాము, చేస్తాము" అని చెప్పడంలో అర్థంలేదని నేను మనవిచేస్తున్నాను. ఒక గౌరవసభ్యుడు "నేను యిదిసంతోషంతో ఆమోదించడంలేదు, విచారముతో ఆమోదిస్తున్నాను" అని అన్నాడు. ఆమోదానికి విచారము వుండనేవుండకూడదు. ఏదైనా మంచిదనితోస్తే ఆమోదించవలసిందే, లేకపోతే ఆమోదించకుండావుండవలసిందేకాని, విచారిస్తూ ఆమోదించడంఅంటే అది కేవలం ఒక విధమైన అసంబద్ధమైన అశక్తిని సూచిస్తుందేగాని మరేమికాదు. మరొక సభ్యుడు "ఇది తాత్కాలికమే కాబట్టి నాకు విచారకరంగావున్నాకూడా ఆమోదించవలసిందని ప్రార్థిస్తున్నాను" అని అన్నాడు. తాత్కాలికమో లేక శాశ్వతమో, కూడదు అన్నదానిని ఆమోదించడమెందుకు అని నాప్రశ్న. మరొక సభ్యుడు "ప్రతిపక్ష సభ్యులకు మాత్రమే రైతులపైన ఆపేక్షవున్నట్లు ప్రభుత్వ పక్ష సభ్యులకు లేనట్లు భావించేదానికొరకై యీ విధమైనటువంటి వాదనచేస్తున్నారు" అని అన్నాడు. కాని ఒక సరిపడని పనికి ప్రభుత్వ పక్ష సభ్యులు తమ ఆక్షేపణను తమ హృదయాందోళనను సక్రమముగా పైకి చెప్పుకోలేకపోయినప్పుడు వీరైనా సక్రమంగాచెప్పి వారి ఆందోళనను వ్యక్తీకరింపజేస్తూ, అవిధముగా వాళ్లకు తగునైన సహాయముచేసిన వారు అవుతారేగాని వారికి ఏవిధమైనటువంటి అపోహము కలిగించినవారు కారు అని మనవిచేస్తున్నాము. కాని, యీనాడు మన పరిస్థితిచూస్తే, ఏ పన్నువేసినప్పటికిని, ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రైతుమీదనేపడుతూ వున్నది. Sales tax తీసుకొండి. అది కొనేవానిమీదనే పడుతున్నది. అమ్మేవాడేమో ఆ భారీదులోనే sales tax కలిపివేస్తున్నాడు. కనుక భరించేవాడు కొనేవాడైనప్పుడు ఏపన్ను వేసినప్పటికిని అది ప్రత్యక్షంగానో పరోక్షంగానో రైతును బాధిస్తూనేవున్నది. రైతు ఎన్నిటికని భరించగలడు? మనమేమో చెప్పుచున్నాము రైతు రాజ్యాంగానికి పునాది, రైతు భంగపడినట్లయితే రాజ్యమే చలిస్తుంది రైతును చలింపచేయము అని చెప్పతున్నామేకాని, రైతును చలింపజేయడమేగాదు సర్వనాశనంజేసే ప్రయత్నంకూడా జరుగుతూవున్నదని సందేహించవలసియున్నది. ఒకటి కాదు, పెట్టినపేరు పెట్టకుండా పన్నులువేస్తూవుంటే రైతు ఎన్నాళ్లని ఓర్చుకోగలడు. అభివృద్ధి పన్ను అన్నారు, నీటి తీరువ అన్నారు, పైగా

surcharge అంటున్నారు. ఇది తాత్కాలికమే అంటారు. ఇట్టి తాత్కాలికాలు శాశ్వతంగా ఎన్నికాలేదు? ఇది మాత్రము తాత్కాలిక మనే హామి ఎవరుయివ్వగలరు? ఇప్పుడిదియెందుకుచేస్తున్నాము? బడ్జెటు లోటుగావుందని చేస్తున్నాము. అదేకారణంతో బిల్లును మరొకతూరి పొడగించవచ్చు కనుక తాత్కాలికముగాని మరేదైనగాని, రైతు భరింప లేనటువంటి పన్నును విధించడంమాత్రము సబబుగాలేదని మనవి చేస్తున్నాను. తరువాత పంచవర్ష ప్రణాళిక సక్రమంగా జరగడానికి ఆదాయంచేకూర్చుకోవాలని మరొక సభ్యుడు చెప్పాడు. ఆదాయానికికూడా మితమువున్నది. మొదలంట నాశనంచేసి "బొగ్గులకు బోలుమొదలంట బొడపజనదు" అన్నారు. రాజ్యాంగరీత్యా రాజ్యనీతి ఎట్లుండాలంటే "మాల కది పుష్పములు బోలుమాడ్కి" అని రైతుగాని మరెవరుగాని చెడకుండా వుండే పద్ధతిలోవుండాలిగాని బొగ్గులు కావాలని మానులు కాల్చిన పద్ధతిలో వుండకూడదు. భర్త భార్యను పోషించేవాడుకాబట్టి అతడు ఎంత తిట్టినా తన్నినాకూడా కిమ్మనకుండా పడివుండవలెననే వేదాంతము ఎంతసమ్మతంగా వున్నదో ఇప్పుడు ప్రభుత్వమువారు మేము ఏమిచేసినా ఏపన్నువేసినా భరించవలెనని చెప్పడం అంత సమంజసంగా వుంటుందని నా అభిప్రాయము. అయితే అన్నికావాలంటే ఆదాయమేది అని ముఖ్యమంత్రిగారు అడుగుతున్నారు. ఒక్క విషయంలో ఆదాయం చూపవచ్చు. ఈనాడు sales tax వల్ల మనకు $1\frac{1}{2}$ కోట్లు పైగా ఆదాయము వస్తుందని ఒప్పుకొంటున్నాము. అదే సమయంలో నూటికి 30 పాళ్లు కంటే యిది ఎక్కువ వసూలు కావడంలేదని అనేకసార్లు శాసనసభలోనే చెప్పినారు. 30 పాళ్లు $1\frac{1}{2}$ కోట్లు అయినప్పుడు మిగతా 70 కోట్లు పూర్తిగా వసూలు చేసుకొన్నట్లయితే మనకు యింకా రెండింతలు మూడింతలు ఆదాయము చేకూరి మన ఆంధ్ర రాష్ట్రం బడ్జెట్టు లోటు బడ్జెట్టు కాకపోవడమేకాదు మిగులు బడ్జెట్టుగా అవుతుంది. కనుక అనేక పన్నులు విశేషంగావేసి వాటిని సక్రమంగా వసూలుచేయలేకపోయేదానికంటే వేసిన పన్నులు ముఖ్యంగా ఈ sales tax సక్రమంగా వసూలుచేసినట్లయితే రైతుకు బాధలేకుండా యీతర్కవితర్కాలతో పనిలేకుండానే సంపూర్ణంగా మిగులు బడ్జెటును చేసుకోడానికి అవకాశమున్నప్పుడు ఆవిషయమై ప్రభుత్వము ఎందుకు ఆలోచించడంలేదో నాకు అర్థంకావడంలేదు. కాబట్టి యిటువంటి అధికతరమైన పన్నులనువేసి ప్రజలను బాధించే దానికంటే sales tax ను కట్టుదిట్టముగా వసూలుచేసుకొని మన బడెటును సంపూర్తిచేసుకొంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

మరొక విషయం వున్నది. ఈ బిల్లులోని నాల్గవక్లాజులో రైతులే వెళ్లి రెవిన్యూ యిన్స్పెక్టరుకు విషయము చెప్పుకోవలసినట్లుగా వున్నది. ఇప్పటికే కరణములయొక్క వత్తడికి తట్టుకోలేక యీ రైతులు తారుమారు అయి, వారు కట్టుకోవలసిన పన్ను ఎంత అనేది తెలియకుండా వుండడము

వల్ల, అది తెలుసుకోవానికి చాలా కొట్లాటలు జరుగుతున్నవి. దీనికి తోడు ఇదికూడా వచ్చినట్లైతే, యిక యీ రైతుల అగచాట్లు చెప్పనలవికాదు. పైగా పన్ను కాకుండా పెనాల్టిగూడా వుంటున్నది. కాబట్టి కరణములే, యీ పన్ను యింత, పెనాల్టి యింత అని చెప్పే విధముగా యీ క్లాజును మార్చితే బాగుంటుంది. అటువంటి బాధ్యత యీ రైతులమీదనుంచి తొలగించి, యితర విధానాలద్వారా రాష్ట్రముయొక్క ఆదాయమును అభివృద్ధి చేసుకుంటే మంచిదని అంటున్నాను. ప్రజాప్రతినిధులముగా ప్రజలచే ఎన్నికై వచ్చాము. యికముందుకూడ వారివద్దకేపోయి ఓట్లు, ఓట్లు అని అడగవలసిన బాధ్యత మనమీదవున్నది. ఈ విషయముమాత్రము జ్ఞాపకమువుంచుకోవాలి. మరల మనము వారివద్దకే పోవాలిఅనే విషయము గుర్తుంచుకుని, యిటువంటి అపత్కరమైన ప్రయత్నాలు ప్రభుత్వం చేయవద్దని సలహా యిస్తూ, మరోకసారి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, నా ధన్యవాదాలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

SRI RAJA SAGI SURYANARAYANA RAJU:—

అధ్యక్షా, ఈ రోజున మన రెవిన్యూమంత్రిగారు ప్రతిపాదించిన యీ Land Revenue Surcharge Bill ను నేను బలపరుస్తున్నాను, దానికి కారణము ఏమిటి అని నన్ను మనసోదర సభ్యులు ప్రశ్నించవచ్చు నాకు యితర వృత్తులు వుండడమువల్ల నేను దీనిని బలపరచడము లేదు. యితర వృత్తులు చేద్దామని నాకు అసలు ఉద్దేశ్యమేలేదు. అటువంటి సంకల్పము నాకు ఎన్నడూగూడా లేదు. కాని భగవత్సంకల్పములో రేపటి మాట ఏవిధముగా వుండబోతుందో నేను చెప్పలేను గాని యింత వరకు నాకు యితరవృత్తులు చేద్దామనే సంకల్పముమాత్రము నామనస్సులో జొరబడలేదు. నేను ప్రత్యేకంగా వ్యవసాయవృత్తి నవలంబించేవాడిని గనుక మన ప్రభుత్వము రైతులయొక్క యోగక్షేమములు దృష్టిలో పెట్టుకుని, వారి అభివృద్ధికొరకు ప్రభుత్వము తలపెట్టే కార్యక్రమములన్నిగూడ మనము బలపరచవలసిన బాధ్యత మనమీదవున్నది కాబట్టి దీన్ని తప్పని సరిగా నేను బలపరుస్తున్నాను. రాష్ట్రములో నూటికి 80 మంది రైతులోకము వున్నదని అంటున్నారు. దీన్ని అందరూ ఒప్పుకుంటున్నారు. అయితే, యీమిగిలిన 20 మందిమీదకూడ పన్నులు వేయలేదనిగూడ అంటున్నారు. మనకు Socialistic Pattern of Society 1955 వ సంవత్సరము జనవరి నెలలో వచ్చిందని అన్నారు. కమ్యూనిస్టులు దీన్ని అవకాశముగా తీసికొని మాట్లాడుతున్నారు. వారు కాంగ్రెసును వదిలివేసి క్రొత్తగా యిందులోకి వచ్చారు. వారు తీసుకునే అవకాశము ఎటువంటిదని ప్రశ్నవేస్తే, మొన్న బుల్గానిన్, కృశ్చేవ్‌లు మనదేశము రావడముతోటి మనదేశములో కమ్యూనిజమునకు అవకాశముపోయిందని అన్నారు. అందుచేత కమ్యూనిస్టులు కొత్తఎత్తువేసి కాంగ్రెసువారిని పడగొట్టాలని వుద్దేశ్యముతో యీ కొత్త దోవ తొక్కుచున్నారు. అందులో యీరోజు వుదయమున ఆరుగంటలకు

[SRI RAJA SAGI SURYANARAYANA RAJU

రేడియోలోకూడ పంచశీలను మేము అంగీకరించమని చెప్పి రష్యావారు ఒప్పుకుంటూ మన హిందూదేశప్రజలను ఎంతో హృదయపూర్వకముగా అభినందిస్తూ జోహార్లు అర్పించుచూ మాట్లాడారు. దీన్నిబట్టి మన కమ్యూనిస్టులు ఒక క్రొత్త పంథాలోకి మారారు. Socialistic Pattern of Society అంటే ఎక్కువ భూమి వున్నవారికి ఎక్కువ పన్ను, తక్కువ భూమి వున్నవారికి తక్కువపన్ను వేస్తూ, అందరిని సమాన దృష్టిలో చూచి పన్ను విధించేటట్లుగా చేస్తామని చెప్పారు. ఇదే Socialistic Pattern of Society అంటే అర్థము: దీనికోసమే నేను మనవిచేశాను. యిదివరకు ప్రకాశం పంతులుగారి హయాంలో ఎలెక్షన్సు జరుగబోయేముందు పది రూపాయలలోపు శిస్తు కట్టేవారికి పన్నువుండదు అని ప్రకటించారు. ఈ పన్ను తీసివేసే మాట నిజమే. ప్రభుత్వము పడి పోవడము నిజమే. దాన్ని కేంద్ర ప్రభుత్వమువారు అంగీరించకపోవడము కూడ నిజమే. కాంగ్రెసు పార్టీవారు యీ పన్ను తీసివేద్దామని అనుకొన్నారు. కాని ఐక్య కాంగ్రెసు పార్టీవారు మాత్రము దీన్ని ఒప్పుకున్నామని చెప్పలేదు. ఈ విషయమును గురించి మేము ఎన్నోసార్లు చెప్పాము కాని, ఆ సంగతి వినకుండా, మరల అదే కథను ప్రారంభిస్తూ ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నారు. అందుచేత ఆ విధముగా మాట్లాడము భావ్యముకాదు. గత ఎలక్షనులలో కాంగ్రెసు పార్టీవారు అంతకుముందు ఎలెక్షనులోకంటె ఎక్కువ మందే ఎన్నికైనారు. దీనికి కారణము యేమిటో కమ్యూనిస్టులు గ్రహించుకోవాలని అంటున్నాను. కమ్యూనిస్టులు మాట్లాడినప్పుడల్లా వీబిల్లు వచ్చినాగూడా, ప్రజాభిప్రాయము, ప్రజాభిప్రాయము అని మోతలు మోగిస్తూ మాట్లాడుతున్నారు. ప్రజాభిప్రాయముఅంటే, ఏమిటి? ప్రజాప్రతినిధులుగా మనము యీ ఎసెంబ్లిలో ఏదిచెప్పితే, అదే ప్రజాభిప్రాయము. అంతేకాని, ప్రజాభిప్రాయము అంటే గ్రామగ్రామానికి వెళ్లి individual గా opinion పోగుచేయడమా ? అది వీలు అయ్యే పనియేనా ? కాబట్టి మనము యీ అసెంబ్లిలో చెప్పినదె ప్రజాభిప్రాయమని అంటున్నాను. ఈ విషయము నేను ఎన్నోసార్లు యీ ఎసెంబ్లిలో చెప్పాను. సభ్యులందరూకూడ చెబుతూనేవున్నారు కాని కమ్యూనిస్టులు మాత్రము వారి అభిప్రాయము వారి త్రోవ మాన్చుకోలేదు.

ఇంకొక విషయమును గురించి మాట్లాడుతాను. మనమంత్రిగారిని నేను కోరేది ఒక విషయమున్నది. ప్రభుత్వము పన్ను వేస్తేనేగాని, దేశాన్ని అభివృద్ధి చెందించటానికి వీలుకాదని అందరము ఒప్పుకున్నదే. ఆంధ్ర రాష్ట్రము అభివృద్ధి పొందడము సంగతి తెలియనివారికి తెలిసినవారు బోధ చేసి ఆశకలిగిస్తున్నారు. 1952 వ సంవత్సరము జూన్ నెలలో మా నరసీపట్టణమునకు లంక సుందరముగారు వచ్చినప్పుడు మనకు ఆంధ్ర రాష్ట్రము వస్తేనేగాని, మన ఆంధ్ర దేశము అభివృద్ధి చెందదని అన్నారు. ఆంధ్ర రాష్ట్రము వచ్చినతరువాతనే అభివృద్ధి చెందుతాము అన్నమాట నిజమే కాని,

SRI RAJA SAGI SURYANARAYANA RAJU] ఆది వచ్చిన తరువాత పది సంవత్సరములవరకూ మనము చాలా యిబ్బందులకు లోనుకావలసి వస్తుంది అని నేను ఆ రోజుననే చెప్పాను. యిప్పటి పరిస్థితులనుబట్టి, మనకు విశాలాంధ్ర వస్తేనేగాని, మన ఆంధ్రులు అందరికి తెలివితేటలు వృద్ధికానేరవు. విశాలాంధ్ర వచ్చిన తరువాత పది సంవత్సరములవరకూ మనకు యీ యిబ్బందులు యిదేవిధముగా వుంటాయి. అప్పటికి మనకు తెలివితేటలు వృద్ధిచెంది ఉజ్వలస్థితిలోకి వస్తాము. కాని దీన్ని ప్రచారముగా చేయుట మానివేయాలని అంటున్నాను.

Mr. SPEAKER.— విశాలాంధ్రను గురించి చర్చ అయిపోయింది.

SRI RAJA SAGI SURYANARAYANA RAJU.–అదేనండి పన్నుల విషయమే మనవి చేస్తున్నాను. ముఖ్యమైన విషయము రెవిన్యూ మంత్రిగారికి ఒకటి మనవి చేస్తున్నాను ఈ బిల్లులో రైతులే రెవిన్యూ యింస్పెక్టరు వద్దకు వెళ్లి తెలుసుకోవాలి అనేది చాలా అన్యాయమని అంటున్నాను. కారణము ఏమిటంటే. సెంట్రల్ జిల్లాలలో పెద్ద తెలివితేటలుగల వారు బాగా అభివృద్ధికి వచ్చినవారు, రైతులువున్నారు. మా జిల్లాలో పన్ను కట్టుకోటానికి తెలియకపోగా, కట్టిన పన్ను ఎంతో రసీదు చూపించుకోటానికి గూడా తెలివిలేని రైతులు ఉంటున్నారు. అలాంటప్పుడు వారియొక్క పరిస్థితి చాలా దుర్భరముగా వుంటుంది. రైతులైనవారు తమయొక్క శిస్తు ఎంతో తెలియక బాధపడుతున్నారు. కాబట్టి యీ క్లాజును మార్చి రైతులే వెళ్ళి తెలుసుకోవాలి అనే బాధ్యత వారిమీదనుంచి తొలగించి, ప్రభుత్వోద్యోగస్థులమీదనే వుంచవలసిందిగా కోరుతున్నాను.

ఇంతకుముందు మన చంగలరాయనాయుడుగారు Agriculture మంత్రిగారి పదవికి ప్రత్యేకంగా ఒకరిని నియమించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. కాని యీ విషయములో నాకు ఒక అనుమానము భయము కలుగుతున్నది. ఇదివరకువున్న మంత్రివర్గములో Agriculture మినిష్టరు ఎనిమిదవ మినిష్టరు. ఆయనే అప్పుడు రాజీనామా యిచ్చారు. మరల యీ మంత్రివర్గములో అదే ఎనిమిదవ మంత్రి Agriculture మంత్రిగారు కాలధర్మము నొందారు. కాబట్టి యీ ఎనిమిదవ సంఖ్య మంచిదికాదు. ఒకవేళ మంత్రులసంఖ్య పెంచేటట్లైతే, ప్రభుత్వము ఎనిమిది అనే సంఖ్య లేకుండా తొమ్మిదిమందితో సంఖ్యను పెంచమని కోరుతున్నారు. అప్పటికి ఆ ఎనిమిదిమంది అనే సంఖ్య పోతుంది. ఇప్పుడు వున్నవారికి మరొక యిద్దరిని వేస్తే, అప్పటికి తొమ్మిదిమంది అవుతారు. పైగా విశాలాంధ్ర రాబోతున్నది. అందులో మనము ఎంతకాలము వుండబోతామో తెలియదు. మంత్రివర్గము యీ విషయము ఆలోచించవలసిందిగా కోరుతున్నాము.

Mr. SPEAKER–అప్పుడు యింకాపన్నులభారము లావు అవుతుంది.

SRI P. SREERAMULU:—అధ్యక్ష. యీ రోజున మన రెవిన్యూ మంత్రిగారు ప్రతిపాదించిన యీ Land Revenue Surcharge Bill ను అపద్ధర్మముగా నేను బలపరుస్తున్నాను. కారణమేమిటంటే, ఇంతవరకు మన సోదర సభ్యులు చెప్పిన ప్రకారము రైతే దేశానికి వెన్నెముకవంటివాడు అని మనమందరము చెబుతూ ఒప్పుకొంటున్నాము. అటువంటి రైతు పైననే పన్నులు అధికముగా వేయడము, యిదివరకు వున్నవాటినిపెంచి, వారిని పీడించి వసూలు చేయడము న్యాయముకాదని అందరూ చెబుతున్నారు. కాని ప్రస్తుత పరిస్థితులనుబట్టి మన భారతదేశములో వున్న ప్రజలకున్నూ, కొత్తగా ఏర్పడిన మన ఆంధ్ర రాష్ట్రములోని ప్రజలకున్నూ ఎంతో వ్యత్యాసము వున్నదనే విషయము మన ప్రతిపక్ష సభ్యులు మరువ కూడదని నేను వారికి విన్నవిస్తున్నాను. నిజముగా రైతులమీదనే పన్నులు ఎక్కువగావేస్తే బాధపడేవారు ఎవరంటే ఎక్కువ మంది యీ సామాన్య ప్రజలే. సామాన్య ప్రజల తరపున మనము ప్రజాప్రతినిధుల ముగావచ్చి యిక్కడ శాసన సభలో కూర్చుని యున్నాము. ఇదివరకు రైతులమీదవేసిన పన్నును యిప్పుడు అధికంచేయడమంటే వారికి నిజముగా నొప్పికలుగవచ్చు కాని, యీ నాడు యిది ఆపత్కాల ధర్మముగా మన ఆంధ్ర రాష్ట్ర పరిస్థితులనుబట్టి యీ పన్నును అధికము చేయవలసివచ్చింది. దీన్ని రైతాంగము భరించక తప్పదు. ఈ పాటిత్యాగాన్ని తాత్కాలికంగా ఒక సంవత్సరముపాటు రైతాంగము చేయక తప్పదు. మన మందరము ప్రజలచేత ఎన్నుకోబడి, ప్రజా ప్రతినిధులమయిగా యీ సభలోకి వచ్చాము. ఇక్కడ ప్రభుత్వము జరిపే కార్యక్రమములు ప్రజలకు నచ్చజెప్పి ఒప్పించే భాధ్యత మనమీద వున్నదని సోదర సభ్యులందరు గుర్తించాలని మనవి చేస్తున్నాను. అయితే యీ పన్నులు వేయడమనేది, సమర్థిస్తూ మాట్లాడుతూవున్న ఉపన్యాసాలను ప్రతిపక్ష సభ్యులుగాని, ఆ వుపన్యాసాలు వినేశ్రోతలుగాని, బైట గ్రామాలలోవున్న రైతులుగాని ఎవరుకూడా హర్షించరు. నిజమే. వారు నిజముగా దీన్ని విమర్శిస్తారని మనకందరికీ తెలుసు. అయినప్పటికిన్ని, మనకు ఒక బాధ్యత అనేది వున్నది. యీ నాడు ప్రజా ప్రతినిధులుగా వచ్చిన మనము గ్రామాలలో పట్టణములలో రైతులకుగాని యితర వర్గాలకుగాని రైతులకుకావలసిన irrigation సౌకర్యాలు యితర విధములగు వసతులను కలిగించడములేదని ఉపన్యాసాలు చేయడముతప్ప, ప్రభుత్వానికి ఆర్థిక స్తోమతు యిచ్చే విధానాన్ని రూపొందింపజేయడము మన యొక్క విద్యుక్త ధర్మము కాదా? ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయము చేకూర్చడానికి అవకాశములను, విధానాలను సూచించేబదులు, వ్యయాన్ని పెంపొందించే సూచనలుచేస్తూ, యివికావాలి, అవికావాలి, ఆ ప్రాజెక్టులు కావాలి యీ ప్రాజెక్టులుకావాలి అనేమాదిరిగా మాట్లాడుతూ ప్రభుత్వము యిది చేయలేదు, అది చేయలేదు అని నిందారోపణచేయడము కనబడుతున్నది. యిది కేవలము వృధావాదము అని వేరుగా మీకు మనవి చేయనక్కరలేదు,

అయితే యీ బిల్లులో ప్రతిపాదించిన ప్రకారము ఒక రూపాయి శిస్తునుంచి 10 రూపాయలవరకు అని, పది నుంచి నూరు అని, నూరు నుంచి అయిదు వందలు అని, అంతకుపైన ఎంతైనా అనేమాదిరి నిర్ణయించి surcharge ని ప్రభుత్వము వేయదలచారు. కాని నేను ఒక్క సలహా యివ్వదలచాను. ఒక రూపాయినుంచి పది రూపాయలవరకూ యిచ్చేవారికి ఒక అణా పెంచమనిన్నీ, పది నుంచి నూరు వరకూ రెండు అణాలకు పెంచమనిన్నీ యిందులో వున్నవిషయము. అయితే ఏదో ఒక నియమము నిర్ణయించారు. గనుక పది రూపాయలకుమించి ఒక అణా అయినా సదరు మొత్తమునకు రెండు అణాల రేటు చొప్పున చెల్లించమని చెప్పడము సబబుగా వుండదని నా అభిప్రాయము.

ప్రభుత్వానికి నేను చేసే మనవి ఏమిటంటే పది రూపాయలకు మించి నవుడు ఆ limit 10-8-0 వరకు అని స్పష్టమగు నిర్ణయముచేసి రూ 10-8-0 పైన పెరిగినపుడే దానికి రెండు అణాలచొప్పున అని నిర్వచనము చెప్పవలయును. ఇంక నామిత్రుడు నాగిరెడ్డిగారు చెప్పినట్లు ఆదాయము పెంచడానికి అనేక విధములైన మార్గములువున్నవి. ఈ Middle Class మీద వెయ్యకపోతే, ఈ రైతులమీదనే వెయ్యకపోతే రాజాబహుదూరు తుని రాజాగారు, గోపాలరెడ్డిగారు, సాగి సూర్యనారాయణరాజుగార్ల లాంటి వారిమీద ఎందుకు వేయ్యకూడదు అన్నారు. అయితే ఇలాంటివారు వారుఅనుకునే ధనికులు ఎంతమంది మన రాష్ట్రములో ఉన్నారు. వారిమీద ఎన్నిరెట్లు అధికముగా వేస్తే ఆదాయం ఎంత పూడ్చుకొనవచ్చును? ఈ పన్నుల ప్రతిపాదన కేవలము తాత్కాలికమైనది, శాశ్వతమైనదికాదు. ఆంధ్రలో ఈ నాలుగు కోట్ల లోటును భర్తీ చేసుకొనవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నది. అందుకు బాధ్యులమైన మనము, ప్రజా ప్రతినిధులమైన మనము ఆపత్కాల ధర్మముగానైనా అన్ని విషయాలలోను ముందడుగు వేస్తున్న రైతులోకం ఈ పాటి త్యాగాన్ని యీ సంవత్సరానికి అయినా చెయ్యకుండా ఉండరు. చెయ్యమని, ముఖ్యముగా అభివృద్ధికర కార్యక్రమాలమ ప్రత్యేకముగా Second Five-Year Plan అమలుపరచడము కొరకని, మనము నచ్చజెప్పవలసి ఉన్నది. అంటే యీ ఆపత్కాల ధర్మాన్ని మనం నిర్వహించవలసి ఉన్నది. దీనిని నచ్చచెప్పవలసిన బాధ్యతకూడా ఈనాడు ప్రభుత్వ పక్షానికి చెందిన ప్రతినిధులమీద ప్రత్యేకముగా ఎక్కువగా ఉన్నదని మనవి చేస్తున్నాను. అయితే ప్రతిపక్షమువారుకూడా ప్రజలలోకిపోయి అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే, బడ్జటులోటు భర్తీ కావాలంటే ఆదాయం పెంపొందించుకొన వలసి ఉంటుందని నచ్చచెప్పాలి. రైతులపైన, వారు చెప్పే యింకా యితర వర్గాలపైన ఏ మాత్రం పెంచకూడదని ఉపన్యాసాలు యిచ్చి తాము పలుకుబడి సంపాదించడంకోసం ప్రయత్నం చెయ్యకూడదని ప్రతిపక్షం వారికి మనవి చేస్తున్నాను. ఆ రైతు ప్రతినిధులమని చెప్పుకొనడానికి అర్హతలేదు. రైతులుగా నిజముగా మనకు వ్యవసాయ విషయాలలో

అనుభమే ఉంటే మనం శాసన సభ్యులుగా ఇక్కడ కూర్చోమని వెంకట రామరాజుగారు చెప్పేరు. కాని ఆ విషయమును నేనెంతమాత్రము అంగీకరించను. నిజముగా రైతు అంటే కేవలము వ్యవసాయాన్నే చేసికొంటూ రైతుగానే ఉండి ఏ విధమైన ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొనుటకు, ప్రజా ప్రతినిధులుగా ఉండడానికి, శాసన సభలలో ఉండడానికి, అర్హతలేదు అను కొవడముపొరపాటని నాఅభిప్రాయము. యీనాడుమళ్లీ వోట్లకొరకుప్రజలవద్దకు పోవాలనే విషయము గుర్తుంచుకోవాలని రామిరెడ్డిగారు చెప్పేరు రైతులవద్దకు ప్రజల వద్దకు మనము వోట్లకొరకు వెళతామనిచెప్పి, మన బాధ్యతను తెలుసు కొనక రైతు శ్రేయోభివృద్ధికోరే ప్రజాసామాన్యం యావత్తూ యీనాడు రైతులకు నచ్చచెప్పడంలో ఎంతో విశిష్టతఉంది. అంతేకాని ఓట్ల కొరకు వెళ్లుతున్నామని మన ధర్మాన్ని విస్మరించి మనముదానికి భీరువులుగా ఉండ వలసినపని లేదని నా అభిప్రాయము. యీనాడు మనకువున్న ఆర్థిక దుర వస్థ తొలగించుకొనడానికి అందరమూ తోడ్పడవలెను. ప్రభుత్వానికి బలాన్ని ఇచ్చి యీ బిల్లును సభ్యులందరు అపద్ధర్మముగా సమర్థించవలెనని నా నిర్దుష్టమైన అభిప్రాయము.

SRI B. ADINARAYANA:— అధ్యక్ష; యీ నాడు మనగౌరవ నీయులైన మంత్రిగారు తెచ్చిన బిల్లును నేను బలపరచలేకున్నాము. కారణము ఏమిటంటే కంట్రోల్సు పైములో ఎవరైతే ప్రోక్యూరిమెంటు కావాలనప్పుడు ప్రోక్యూరుమెంటు యివ్వకుండా గరిశ రూ 1500 లకు అమ్ముకున్నారో అటువంటి పెద్దరైతులు ఉన్నారు; అనాడు రైతులు అమ్ముకొనడానికి వీలులేక, ధర వచ్చినకూడా, తిండికి సరిపోయిన వారు, తిండిలేని రైతులుకూడావున్నారు. ఆ రైతులేయీనాడు వున్నా రని మనవి చేస్తున్నాను. అట్టి రైతుల విషయములో కించిత్తైనా తారతమ్యము లేకుండా యీ విధముగా పన్నులు విధించడము చాలా విచారకరమైన విషయము మనము ప్రకాశం పంతులుగారి గవర్నమెంటులో రూ10/-లోపు శిస్తు మాఫీ చేస్తామని చెప్పిన పరిస్థితులలో యీనాడు పూర్తిగా మారిపోవడము విచారకరము. పైగా వారిమీద అదనపు పన్నులు వెయ్యడము చాలా విచారకరమైన విషయము. వందలాదిగా తక్కువ ఖర్చుతో చెయ్యవలసిన Minor irrigation పనులు యింతవరకు ఎక్కడా ప్రారంభించలేదు. పెద్ద irrigation works ప్రారంభించేరు సంతోషమే. ఇరిగేషను విషయములో ఎవరూ వ్యతిరేకించలేదు. కాని రైతులకు తక్కువపైములో భూముల ఫల సాయము ఎక్కువ అయ్యేదానికి బదులు తక్కువ ఖర్చుతో వేలకొలది Minor irrigation పనులుచేయిస్తే ఎక్కువ సదుపాయముగా ఉంటుంది. రైతులకు నీరు అందేటట్లుచేసి ఆనాడు పన్నులు విధించితే బాగా ఉంటుంది. ప్రజలయొక్క అభిప్రాయంమీద ప్రజల agreement మీద వీని నుద్ధరిస్తున్నాము, ఇచ్చేము అని చెబుతున్నారు. నిజముగా గ్రామాలకు వెళ్ళి ఇది తెలిపితే ఎవరూకూడా ఏకీభవించలేరు. కారణం, ఇక్కడ

చెప్పిన విషయాలు గ్రామాలలో ప్రజలకు ఏమీ తెలియదు. పేపర్లు చదువు కొనలేరు. ఉదయం మొదలు రాత్రివరకు కష్టపడినా వారి తిండికి కష్టమే. వారు తమకు ఏ బిల్లులు ప్రభుత్వము ప్రవేశపెడుతున్నారో తెలుసు కునే పరిస్థితిలోలేరు అని మనవి చేస్తున్నాను. గ్రామములలో వారికి ఏమి జరుగుతున్నదో తెలియదు. ప్రచారకులు వెళుతున్నారు కాం గ్రెసువారు, కమ్యూనిష్టులు, సోషలిస్టులు ఏమి చెప్పినా వింటున్నారు. నిజ ముగా ఎలక్షను ప్రచారానికి ఈనాడు ప్రభుత్వములో ఉన్న మార్పుకు చాలా తేడా ఉంది. ఇది చాలా విచారకరమైన వార్త. గాంధీగారి సిద్ధాంత రీత్యా భారతదేశం అంతా, ఆంధ్రదేశం అంతా సస్యశ్యామలం చేద్దామని చెప్పిన ప్రభుత్వం సామాన్య జనానికి సరైన మార్గము తీసుకు వద్దామన్న ప్రభుత్వం ఈనాడు అదిఅమలు చెయ్యలేక పోవడము, పైగా యీ పన్నులు వేయడము చాలా విచారకరమైన విషయము. దీని విషయమై ప్రభుత్వం పునరాలో చించి సరైన మార్గానికి వచ్చేటట్లుచేసి కనీసము రూ 5 లు లోపు వరకుపన్ను లేకుండా చెయ్యడము ఎంతైనా అవసరము ఉన్నది.

మునసబు కరణాలు, రైతులు ఎంతకట్టుతారో చెప్పరు. రైతు ఎక్కువ ఇస్తున్నాడో తక్కువ యిస్తున్నాడో తెలియదు. రశీదులులేవు. ఉదహ రణకు గరికివలస అగ్రహారంలో ఏడు సంవత్సరాలనుంచి శిస్తులు కట్టాలని ఈనాడు రైతులమీద పడుతున్నారు. ఆ విషయము ప్రభుత్వానికికూడా చెప్పడం జరిగింది. గాని ప్రజలలో దండోరా వేయించాము, చాలా రోజుల నుంచి చెబుతున్నాం అన్నారు ప్రభుత్వము. ప్రజలు మాకు తెలియదు అంటున్నారు. అసలు విషయం ఏమిటంటే గ్రామాలలో మునసబు కరణాలు చెప్పిన పాపానపోలేదు. ఈ కష్టాలుకాక యీ పన్నులు వేయడం చాలా విచారకరము. ఇది పునరాలోచన చేస్తారని ఆశించుచున్నాను.

SRI S. BRAHMAYYA:— అధ్యక్షా! Surcharge విధింపు బిల్లును నేను హృదయ పూర్వకముగా బలపరుస్తున్నాను. ఈ Statement of objects and reasons లో తెలియపరచిన విషయాలే గాకుండా గౌరవనీయులైన మంత్రులు యీ bill ను ప్రతిపాదిస్తూ విషయాలను అన్నీ కూడా సాకల్యంగా చెప్పారు. అయినప్పటికి కూడా ప్రతి పక్షీయులు, యితర సోదర సభ్యులు దీనిని ప్రతిఘటించడమే కాకుండా యిది ప్రజానీకం అభి ప్రాయానికి పంపించలేదని విమర్శించారు. ప్రజాభిప్రాయానికి పంపించక పోవడమే కాకుండా యిది పంపించి తీరాలి, వాయిదా కూడా వేయాలని కోరారు. ప్రజాభిప్రాయం అంటే ఎటువంటిదో కూడా మనకు తెలిసినటు వంటిదే. పైగా ఈ రైతులనేటటువంటివారు నూటికి 85 మంది వున్నారన్నారు. అది సరైనటువంటిది కాదు. ఎందుచేతనంటే నూటికి 15 మందే రైతులున్నారు. భూమిమీద అధారపడేటటువంటి వారు నూటికి

85 మంది వున్నారంటే బాగుంటుందిగాని రైతులు నూటికి 85 మంది అనే టటువంటి విషయం మాత్రము సరియైనదికాదు. ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి అయిన గోపాలరెడ్డిగారు June నెలలో Budget ప్రతిపాదిస్తూ మన కున్నటుపంటి విషయాలన్నీ కూడా చెప్పారు. వారు Revenue ఖాతాకు 3,66,31,090 రూపాయలు నష్టంవచ్చినట్టు, అలోటు తీర్చడానికి తగినటు వంటి పన్నుల విధానం అవసరంవుంటుందని అనాడేచెప్పారు. వారి సలహా ననుసరించి మనలో మనం సంప్రదించు కొనడమే కాకుండా ప్రజలలో కూడా ముఖ్యంగా రైతులు భూమిశిస్తుపై Surcharge విధిస్తారన్న విషయం ఆలోచించడం మొదలు పెట్టారు. వారు రైతులను కలిశారో లేదో నాకు తెలియదు గాని చాలమంది రైతులు నాతో ముచ్చటించడం జరిగింది. అందులో విద్యావంతులైనవారు విజ్ఞానవంతులైనటువంటి రైతులు కూడా ఆలోచించడం మొదలు పెట్టారు. సర్‌చార్జీ విధించవలసినదే, ఒకప్పుడు యీ ధాన్యం ధరలు యీ విధంగా వుండగా విధించినటువంటి భూమిశిస్తును అదనంగా పెంచినటువంటిది లేదు. ఈ రోజున బస్తా 18 రూపాయలనుంచి 20 రూపాయల వరకు వున్నది. దానిపైన యీ విధంగా Surcharge పన్ను విధించినట్టయితే పొరపాటు ఏమీలేదనిచెప్పి వివేకవంతులు విజ్ఞానవంతులు అయినటువంటి రైతులు వెంటనే ఒప్పుకున్నారు. అంతేకాకుండా బిల్లు ప్రక టింపబడి కేవలం 9 రోజులుమాత్రం అయినదని అందుచేత ప్రజాభిప్రాయం తెలుసుకోవలసిన అవసరం వున్నదన్నారు. ఇది కాదని నేను మనవి చేస్తు న్నాను. ఆరు మాసాల క్రితంగా ప్రజలలో యీ అభిప్రాయం వున్నది. ఇటీవల మొన్న జనవరి 26 వ తేదీన కూడా నేను ఒక బహిరంగ సభలో, 2 వేలమంది సమావేశమైన సభలో ప్రభుత్వం ఎందుచేత భూమి పైన అదనంగా Surcharge విధించబోతుందో ఆ విషయాలు సాకల్యంగా చెప్పాను. వారికి ఎట్టి అభ్యంతరం లేకపోయింది. కాబట్టి దీనిని ఒక మిషగా పెట్టి ప్రతిదీ కూడా ప్రతిఘటించాలనే టటువంటి అభిప్రాయంతో విమర్శిం చడం ప్రతిఘటించడం తప్పితే కేవలం ప్రజాభిప్రాయానికి పంపించాల్సిన అవసరంగాని రైతుల అందోళన మాటగాని వాస్తవమైన విషయంకాదని నేను మనవి చేస్తున్నాను. మరొక విషయం కూడా గుర్తించుకోవాలి. ఇప్పుడు రైతులు ఎన్నెన్నో త్యాగాలు చేస్తున్నారు. అది సభ్యులైనటువంటివారు గమ నించవలసిన అవసరం వుంటుంది. ప్రతి అభివృద్ధికరమైన కార్యక్రమానికి కూడా రైతులు ముందంజ వేస్తున్నారు. పట్టణాలలోనేగాకుండా పల్లెలలో కూడా నేడు నిర్మాణం జరుగుతున్నటువంటి ఉన్నత విద్యా పాఠశాలలు మొదలైనటువంటి వాటన్నింటికి రైతులు ఎక్కువగా విరాళాలు యిస్తున్నారు అనేదికూడా గుర్తుంచుకోవాలి. ఇటీవల జనవరి 4 వ తేదీన విజయవాడ లయోలా కాలేజి భవన నిర్మాణం ప్రారంభోత్సవం సందర్భములో అక్కడ Principal గారు "The tillers of the soil have contributed their mite to raise the Institution" అని చెప్పారు. దీనిని బట్టి దున్నేటటువంటి ప్రతి రైతు కూడా ముందుకువచ్చి యీ విద్యాలయ

భవన నిర్మాణానికి ఏ విధంగా ధారాళంగా విరాళాలు యిస్తున్నారో గుర్తుంచుకోవాలి. కేవలం Party Propaganda కోసం విమర్శించడం సరియైనది కాదని మనవిచేస్తున్నాను. ఇంకా కొంతమంది సోదరులు రైతులమీదే వేస్తున్నారని, బీద ప్రజానీకంమీద వేస్తున్నారని పట్టణాలలో వున్నవారిమీద ఎట్టి పన్నులు విధింపబడంలేదు, వారికే అన్ని సదుపాయాలు, సౌకర్యాలు, కలుగుతున్నవన్నారు. అది సరైనటువంటిది కాదు. పట్టణంలో వున్నటువంటి వారు ప్రతివారు కూడా ఎన్నిరకాల Taxes యిస్తున్నారో పట్టణాలలోనివసిస్తున్నటువంటి ప్రతి పౌరునికి తెలిసిన విషయమే. Property taxes, Education taxes, Drainage taxes, Water taxes, యివేకాకుండా ప్రతి దానికి Licence, Cycle వుంటే Licence, కారుంటే Licence, చిన్న కారుంటే Licence, సంవత్సరానికి 120 రూపాయలు చెల్లించవలసివస్తుంది. ఇదే కాకుండా ఏ మాత్రం వ్యాపారం చేసుకున్నా Sales tax, Income tax వాటిపైన Surcharge లు యిన్ని రకాల పన్నులు కడుతూవుంటే పట్టణ పౌరులు చెల్లించడంలేదని అనడంలో అర్థంలేదు. ఒక ఉదాహరణ చెబుతున్నాను. పట్టణంలో వీదో గగనచుంబితహర్మ్యాలున్నాయి. వారు హాయిగా అనుభవిస్తున్నారు, వీటిమీద వేయడంలేదు అంటున్నారు. ఉదాహరణకు 40 వేల రూపాయలతో ఒక భవన నిర్మాణం చేశారు అనుకోండి. దానిని అద్దెకు యిచ్చాడనుకోండి. నెలకు వంద రూపాయల చొప్పున సంవత్సరానికి 1200 రూపాయలు–దానిమీద Tax 350 రూపాయలుంటుంది. పోతే మిగిలింది 850 రూపాయలు. ఇక మరమ్మత్తులకుగాని తక్కిన ఖర్చులకుగాని మినహాయిస్తే దానిమీద 2 Percent కూడా వడ్డీరేటు రాలేదు. ఆదే కనుక 40 వేల రూపాయల పెట్టుబడితో ఒక రైతు 8 ఎకరాలను ఎకరానికి 5 వేలు యిచ్చి కొన్నట్టయితే దానిమీద వచ్చే ఆదాయం ఏ వంద బస్తాల ధాన్యం అయితే 1700 రూపాయలకు అమ్మితే 200 రూపాయలు మాత్రమే ప్రభుత్వంకు శిస్తు చెల్లించాలి. ఇంక ఖర్చులకు 500 రూపాయలు తీసేయండి. 1000 రూపాయలు నికరాదాయం వున్నదన్నమాట. ఈ విధంగా రైతు ఆదాయం కనిపిస్తుంది. ఐతే రైతు ఆదాయాన్ని విమర్శించడానికి చెప్పడంలేదు. మొదట్లో యీ బిల్లుపైన నేను మాట్లాడాలనే ఉద్దేశ్యంలేదు. కాని చాలా మంది మాట్లాడుతూ పట్టణాలలో వున్నటువంటివారు పన్నులు చెల్లించడంలేదని అన్ని సదుపాయాలు వారు పొందుతున్నారని యీ విధంగా వారు చెప్పడం నేను పట్టణవాసినైఉండి కూర్చోవడం నాయొక్క విద్యుక్త ధర్మంకాదని మాట్లాడడానికి ఉద్యుక్తుడనై వచ్చాను. ముఖ్యంగా ఏమిచేసినప్పటికీ అభివృద్ధికరమైన పనులకు ద్వితీయ పంచవర్ష ప్రణాళికను దృష్టిలో ఉంచుకొని యీ పన్నులు వేయడం జరిగిందని గమనించవలసిన అవసరం వుంటుంది. ఈ అవకాశాన్నిచ్చినందుకు మీకు నమస్కారములు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను.

SRI V. KURMAYYA:— అధ్యక్ష! ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. శాసన సభ్యులు వేరువేరు ఉద్దేశ్యములను యీ చట్టం విషయంలో తెలియచేశారు. Surcharge గురించిన యీ Bill ఏ ఉద్దేశ్యంతో తెచ్చారో విచారిస్తున్నాను. అది తెలుసుకోవలసిన బాధ్యత మన అందరిపైన వున్నది. ఈ మాట్లాడి నటువంటి శాసనసభ్యులందరూ మాట్లాడిన తరువాత నాకు బోధ పడిం దేమిటంటే ప్రతివారుకూడా దేశాన్ని సంఘాన్ని, దృష్టిలో పెట్టుకోకుండా ఎవరికి నచ్చినటువంటి ఉద్దేశ్యాలు ఎవరికి affect అవుతాయో అటు వంటి ఉద్దేశ్యాలతో మాట్లాడినట్టుగా నాకు బోధపడింది. ఎందుచేతనంటే, శాసన సభలో వున్నటువంటి member లలో నూటికి 90 మంది రైతులు అనేటటువంటిది వాస్తవం. ఈ Surcharge Bill ను oppose చేయ డంలో కూడా వారి వారి భూములమీద surcharge ఎక్కువగా వుంటుం దనే భావంతోటే oppose చేస్తూ మాట్లాడుతున్నారు గాని వేరే విధంగా కాదు. ఈ పన్ను దేశాభివృద్ధికి తగివుండేదా లేదా అనే విషయం మాట్లాడడం లేదు. కాని ముఖ్యంగా యీ Bill తెచ్చినటువంటి మంత్రివర్గం గోపాలరెడ్డిగారు, చంద్రమౌళిగారు, సంజీవరెడ్డిగారు, వీరందరూకూడా రైతు కుటుంబాలలో పుట్టి పెరిగి, రైతులకు హక్కులు సంపాదించడానికి ఎంతో త్యాగంచేసి వాటిని సంపాదించిన వీరులే. అటు వంటివారు యింత ధైర్యంగా రైతులమీద యీ bill తెచ్చి నందుకు సంతోషిస్తున్నాను. ఎందుచేతనంటే లక్ష్మణదాసుగారు చెప్పి నట్టుగా రైతు బిడ్డలు యీ చట్టం ముందు తీసుకురావడం రాబోయే చట్టాలకు — ఎక్కువ taxes వేసి ప్రభుత్వాని కున్నటువంటి Budget లోటు తీర్చడానికి చేసుకునేటటువంటి చట్టాలను సూచిస్తున్నదని నేను పూర్తిగా ఆమోదిస్తున్నాను. దీనికి 70% ప్రజాభిప్రాయం వున్నదని చెబుతున్నాను. ఎందుచేతనంటే బ్రహ్మయ్యగారు చెబుతూ ఆసలు పట్టా దార్లు ఎంతమంది ఉన్నారు? Harijans, tribal communities వీరందరిని తీసేస్తే 70% ఉన్నారు. మిగిలినటువంటి వారు 30% వున్నారు. 70% లో కొంతమంది పట్టాదార్లున్నారు. లేరని నేను చెప్పను. Composite Madras Government లో 100 ఎకరాలపైన ఎంత మంది ఉన్నారని లెక్క వేసినది. 5 గురి కంటె ఎక్కువ లేదు. సరే 5 ఎకరాలకంటె ఎక్కువ వున్నవారు 60 % వున్నట్టుగా తేలినది. దానిని బట్టి పన్నులు వేసేటప్పుడు రూపాయి దగ్గరనుంచి వేయడం చాలాసుబే. నిజముగా Socialistic Pattern of Society కి ప్రభుత్వం తీర్మానం చేసి Welfare State లో ప్రజలందరికి తిండి బట్ట కలుగజేయాలంటే పన్నులు వేయక తప్పదు. నిజముగా ధైర్యముతోటి నేను చెబుతున్నాను. ప్రభుత్వానికి యింకా వున్నటువంటి రాబోయే 11 కోట్ల deficit ను పూడ్చు కోవానికి యింకా చట్టం తీసుకురావాలి. ఇది తాత్కాలికంగా ఒక Faslis

మాత్రమే అన్నాను. ఈ ఆరు నెలలు మాత్రమేగాక, యింకా Consolidated Bill తీసుకునివచ్చి 11 కోట్ల రూపాయలు పూడ్చుకోడానికి తెచ్చి దేశ సౌభాగ్యం చేకూర్చాలి.

ఐతే యింత డబ్బు ఎవరిస్తారని అడుగుతున్నాను. ప్రాజెక్టులు కట్టుతున్నారు. ప్రాజెక్టులు ఎవరికొరకు? రోడ్లు వేస్తున్నారు ఎవరి కొరకు? Hospitals కట్టుతున్నారు. ఇవన్నీ ఎవరికొరకు? అంతా ప్రజలకొరకే. ప్రతివారుకూడా అనుభవిస్తున్నారు. ప్రాజెక్టులు కట్టితే వడ్ల ఉత్పత్తి ఎక్కువైతే వడ్ల ధరలు పడిపోతాయని రమణయ్యగారు చెప్పారు. నిజమే తగ్గిపోవాలనికూడా మాకోర్కె. ఐతే ఎందుకు తగ్గిపోవాలి? రైతు కొనేటటువంటి వస్తువుల ధరలుకూడా తగ్గిపోవాలి. ప్రతివాడు క్షేమముగా వుండాలి. మన దేశములో తిండి లేనటువంటివానిని గుడ్డలేనటువంటి వానిని లేకుండ చేయాలంటే ఇంకా ఎక్కువ పన్నులు వేయాలి. లేకపోతే ఉద్యోగ సిబ్బందిని తగ్గించుకోవాలి. తగ్గించుకోడానికి వీలులేదు. Welfare State లో ఎప్పుడుకూడా ఉద్యోగాల సంఖ్య పెరుగుతూనే వుంటుంది. ఇంకా ఎక్కువ డిపార్టుమెంట్లు వస్తాయి గనుక మనము పన్నులు వేసుకోవడం చాలా అవసరము. ఈ రోజున ప్రజాభిప్రాయము తీసుకొన్నట్లతే 100 కి 60 మంది దీనికి అనుకూలముగా వుంటారు. రైతు బిడ్డలమని మనము మాట్లాడుతున్నాము. భూమి దున్నేవాండ్లు రైతులు. ఎంతమంది భూమి దున్నేవాండ్లు యీ శాసన సభలో వున్నారో ఒక్కసారి ఆలోచించండి. భూమి దున్నేవాడే ప్రపంచానికంతా తిండి పెట్టుతున్నాడు. ఐతే వానికి యీరోజు తిండి లేదు. Agricultural labourer కు ఎక్కడ తిండివుంది? వాని పెండ్లాము ఊడ్పు ఊడుస్తుంది. వాడు కోతలు కోస్తాడు. వాని కొడుకు పశువుల మేపుతూవుంటాడు. ఈ భూస్వామి అనే రైతుకు absentee Landlords కు భేదము ఈ రోజు గ్రామాలకెళ్ళి చూడండి. మాల మాదిగెపల్లెలు చూడండి. ఊరిలోనుంచి మాలపల్లెకు వెళ్లడానికి త్రోవ లేదు. Welfare State అని మన Constitution లో పెట్టుకొన్నా మనకు పన్నులు లేకుండా ఇవంతా జరుగుతుందా? ఎట్ల సాధ్యమౌతుంది? మన దేశంలో అందరూ సురక్షితముగా వుండాలి. మహానుభావుడు మన నాయకుడు ప్రపంచ విఖ్యాతిచెందిన జవహరిలాల్ నెహ్రూగారు ఏదో plan వేస్తున్నారు. నాలుగువేల 8 వందల కోట్ల రూపాయల plan వేశారు. మన plan లో రెండవ పంచవర్ష ప్రణాళికకు రెండు వందల 40 కోట్లు వేస్తే 115 కోట్లు వచ్చింది. ఎందుచేత వచ్చింది? మనము 50% యిచ్చుకోలేనందున అది వచ్చింది. పన్ను ప్రతివాడు చెల్లిస్తూనే వున్నాడు. కోటీశ్వరుని దగ్గరనుంచి అఖగకు అడుక్కొనేవాడు కూడా బట్టకొంటేనో ధాన్యము కొంటేనో లేక పొగాకు కొనుక్కుంటేనో ఏదోవిధంగా పన్ను చెల్లిస్తున్నాడు. ఐతే Capacity ని బట్టి ఎవరు ఎంత పన్ను చెల్లించగలరనే విషయం ముఖ్యంగా ఆలోచించుకోవలసి

యున్నది. కాబట్టి యీ Graded Taxation చాలా ముఖ్యము. ఇంకా ఎక్కువ వేసుకోవాలో తక్కువ వేసుకోవాలో మనము ఆలోచించుకొని Socialistic Pattern of Society క్రింద మనము ఏమి చేయాలో ఆలోచించుకోవాలి. ఇప్పుడు ఇక్కడ మాట్లాడినవారుకూడా పన్నులు వేస్తే రైతులకు నష్టము వస్తుందంటున్నారు. అసలు నష్టమువస్తే రైతులు భూమిని ఎందుకు వుంచుకోవాలి? నిజముగా ఎవడైతే భూమిని దున్ని, తానుతిని, యితరులకు పెడతాడో వాడే రైతు. అందుచేత యీ బిల్లును మనస్ఫూర్తిగా మీరందరూకూడా even opposition Party వారు కూడా ఏకగ్రీవముగా బలపర్చాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

SRI C. V. SURYANARAYANA RAJU:- అధ్యక్ష! ఈ బిల్లును గురించి మాట్లాడే అవసరము ఏర్పడింది కాబట్టి నేను తమను time కోరవలసి వచ్చింది. Land Reforms Committee వారు కాని, సుబ్రహ్మణ్యం కమిటీవారు కాని విశాఖ జిల్లాలో settlement చేసినపుడు ప్రత్యేకంగా తరమువారీ లెక్కలు తీసుకొని water rate వేసి ఉన్నారు. కాని యీ మధ్యన "New taxation proposals" అని ఒక పుస్తకములో విశాఖ జిల్లాలోని తీరువా జాస్తి అని వ్రాసి వుంచారు Water tax అంటే తీరువా జాస్తి, ఫస్లీ జాస్తి యీ రెండు కూడా land tax లో కలిసి పోతాయని చెప్పారు. దానివల్ల మా జిల్లాలో చాలా నష్టము వచ్చింది. మా జిల్లాలోనే కాదు up land Taluks ఉన్న ప్రతి జిల్లాలో కూడా అది వర్తిస్తుందని చెప్పి Land Reforms Committee వారి report లో వున్నది. రెండవ crop ఎక్కడ grow చేసినా సరే ఫస్లీ జాస్తి యిచ్చుకోవలసియున్నది. కాని కొన్ని జిల్లాలలో రెండవ crop పెట్టడమేకాని అది పూర్తిగా పండడము లేదు. అందువల్ల ఫస్లీ జాస్తి తగ్గించివేస్తే బాగుంటుందేమో అని చెప్పి నేను భావిస్తున్నాను. తరువాత declaration ఇచ్చే విషయం చాలా ప్రమాదకరంగా కనిపిస్తుంది. Declaration 15 రోజులలో యివ్వాలని ఆంధ్ర గజెట్‌లో publish చేస్తారని అన్నారు. ఆంధ్ర Gazette లో publish చేస్తే సామాన్య రైతుకు చేరదు. సామాన్య రైతులు చూచుకోలేరు. కాబట్టి ఒక నెల రోజులైనా time యిచ్చి ప్రతి జిల్లా గజెట్‌లో publish చేయించి రైతులకు తెలియజేసే పద్ధతికూడా ఒకటి పెట్టమని చెప్పుతున్నాను. Declaration చేయనపుడు వేయి రూపాయలవరకూ జరిమానా విధించవచ్చునని చెప్పి వుంది. అదికూడా ప్రభుత్వమువారి దృష్టికి నేను తీసుకొస్తున్నాను. రైతు ఏ ఫిర్కాలో ఉన్నప్పటికిని తన తాలూకు యావత్తు భూమి తెలియపర్చమన్నారు. అయితే ఇప్పుడు విధించే పన్ను " surcharge on land revenue " కాబట్టి రైతు చెల్లిస్తున్న మొత్తం శిస్తు వివరాలు తెలియజేస్తే surcharge ఎంత విధించవచ్చునో తెలుసుకోవచ్చును. రద్దు చేయబడిన జమీందారీ ప్రాంతాలలో survey కాలేదు. ఎంత భూమి వుందో రైతుకు తెలియదు. పన్ను యెంతో తప్ప

SRI C. V. SURYANARAYANA RAJU]
భూమి యెంత వుందో తెలియదు. unsettled areas లో acerage యివ్వమంటే చాల కష్టమైపోతుంది. పన్ను మీదనే surcharge వేస్తారు. పన్నులు ఎక్కడెక్కడ వేస్తారో అక్కడ పన్ను statement యిస్తే సరిపోతుంది. అందుచేత unsetteled areas లో పన్నులు ఎంతెంత చెల్లిస్తున్నారో తెలియపరచవలయుననే నిబంధన ఏర్పాటు చేయవలెనని కోరుతున్నాను. Government areas లో వున్న ఇనామ్ గ్రామాలలో water rate రైతు ఇచ్చుకుంటాడు. ఇనామ్ పన్నును ఇనామ్‌దారుడు ఇదివరకే ఇచ్చుకుంటున్నాడు. ఇపుడు whole inam గ్రామాలు abolish అయిన తర్వాత గవర్నమెంటువారు water rate రైతుదగ్గర వసూలు చేయమని చెప్పారు.

MR. SPEAKER:—Land ఏదో specify చేయమన్నారు. పన్ను ఎంతో కూడా చెప్పమన్నారు. Declaration లో సర్వే నంబరు కాని, extent కాని, యివ్వమని కోరలేదు.

SRI C. V. SURYANARAYANA RAJU:— అందుచేత land revenue మీద surcharge వేస్తున్నపుడు land revenue తెలియజేస్తే సరిపోతుందేమోనని ఉద్దేశ్యపడుతున్నాను. ఇది కాకుండా ఇంకొక suggestion కూడా వుంది. finances ఎక్కువ చేసుకోవాలని, Finances ఎక్కువ చేస్తేనెకాని రాష్ట్రములోని పరిపాలన సాగదని చెపుతున్నారు. ప్రతిదానికి కూడా పన్ను వేస్తామంటున్నారు. కాని ఖర్చులు తగ్గించటానికి మాత్రము ఆలోచించలేదు. P. W. Schedules లో 10% తగ్గిస్తే మీరు కోటి రూపాయలు ఖర్చు తగ్గించుకోగలరు. Revenue లో నుంచి 10 కోట్ల రూపాయలు మనము యీ works క్రింద ఖర్చు పెట్టుతున్నాము. అందులో 10% మీరు తగ్గించేలాగైతే ఒక కోటి రూపాయలు మనము మిగుల్చుకోగలమని సలహా యిస్తూ యింతటితో నేను విరమిస్తున్నాను.

SRI B. V. SIVAIAH:—అధ్యక్ష! ప్రస్తుతం విధించనున్న భూమిశిస్తు surcharge ప్రత్యేకంగా మెట్ట రైతులకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టుంటుందని చెప్పడానికి సందేహం లేకుండావున్నది. కాని కొంత మంది సభ్యులు ఆపత్ ధర్మంగా ఇది ఒక్క సంవత్సరానికి మాత్రమే వుంటుందని, అందువల్ల ఆమోదించాలని, ప్రభుత్వం నుంచికూడా ఆ విధంగా హామి వున్నదని చెప్పుతున్నారు. కాని యీ బిల్లుయొక్క objects and reasons లో Pending finalisation of measures for raising additional land revenue it is necessary to undertake an Ad hoc measure" అనిచెప్పి ఉన్నారు: Land revenue పెంచడానికి యింకేమో కొత్త కొత్త పద్ధతులున్నాయి. దానికి ముందుగా తాత్కాలికముగా యీ బిల్లు తీసుకొనివచ్చినామని చెబుతున్నారు. ఈ బిల్లు ఒక సంవత్సరం మాత్రమే వుండేదికాదు, ఈ సంవత్సరం

surcharge రూపంలో వుంటుంది. వచ్చే సంవత్సరములో ఒక cess రూపంలోనే ప్లానింగు ఫండు రూపంలోనే వుంటుందని వూహించుకోవడానికే మాత్రం తావు కనబడుతూవున్నది. ఇటువంటి చట్టం Madras రాష్ట్రంలో చేశారు. మరి యితర రాష్ట్రాలలో చేశారు. మనం చేసుకోవటంలో తప్పే ముందంటున్నారు. మద్రాసు రాష్ట్రంలో ల్యాండు రెవిన్యూపై surcharge 250 రూపాయలు అంతకుపై మించిన పన్ను చెల్లించే వాళ్లకు మాత్రమే వుంది. అంతేకాక uniform rate ను కూడా విధించారు. రూపాయకు బేడ చొప్పున వారు surcharge విధించారు. స్థానికంగా వుండే పంచాయితీలు, డిస్ట్రిక్టుబోర్డులు అభివృద్ధికార్యక్రమాలు అమలుపరచడానికి కావలసిన డబ్బు సమకూర్చు నిమిత్తం సెస్సులు పెంచడం జరిగింది. కాని మన ప్రభుత్వం భూములన్ని అమ్ముకొనేటప్పుడు విధించే Stamp duty ని పెంచారు స్థానిక సంస్థలకు యిచ్చేటటువంటి డబ్బు తగ్గించారు. ఎన్ని పన్నులు విధించినా రైతుపైననే భరించలేనంత భారం వేయడం జరుగుతున్నది. మనకున్న ఆదాయంలో హెచ్చు భాగం Sales Tax రూపేణా వస్తుందని అనుకుంటున్నారు. Sales Tax కట్టేది పట్టణాలలో నుండేవారు మాత్రమే కాదు, వ్యాపారస్తులు మాత్రమేకాదు, కొనుగోలు చేయుచున్నటువంటి రైతాంగమే హెచ్చు భాగం కట్టుతున్నది. తినడానికి తిండి కొనుకున్నా, కట్టడానికి గుడ్డ కొనుకున్నా ఆఖరికి కర్రు మొదలైనవి కొనుకున్నా గూడా పన్ను కట్టేది రైతే. అయితే రైతు చెల్లిస్తున్న పన్నును వసూలు చేస్తున్నవాళ్లే ఎగగొట్టుతున్నారు. కొంత భాగము మాత్రమే వస్తుంది ప్రభుత్వానికి. ఈ రీతిగా రైతు అన్ని రకములైన పన్నులు direct and indirect taxes చెల్లిస్తున్నాడు. రైతు తన తాహతుకు మించిన పన్నును యెప్పుడూ కట్టుతూనే వున్నాడు. రైతు చేతుల్లో నాల్గు డబ్బులు యెక్కువ వుంటే హెచ్చుగా మార్కెటుకు వెళ్ళుతుంటాడు. హెచ్చుగా మార్కెటుకు వెళ్లినప్పుడు హెచ్చుగా Sales Tax రూపంలో ప్రభుత్వానికి కట్టుతూనే వున్నాడు. దీనికి తోడు భూమి పన్ను కేవలం direct tax గా అతని మీదే పడుతున్నది. ప్రతి చిన్న రైతూ ప్రభుత్వానికి శిస్తు చెల్లిస్తున్నాడు. భవనాల్లో వుండి, యెంతో సుఖం అనుభవిస్తున్న వారిమీద, పన్ను తక్కువగా వుండి, బురదలో యెండలో పడి వ్యవసాయం చేసుకొంటూ కష్టించి పనిచేసుకొనేటటువంటి 10 రూపాయలు, 20 రూపాయలు శిస్తు కట్టేటటువంటి రైతుమీదనే యీ పన్ను వెయ్యాలని చెప్పటం అంత ధర్మంగాలేదు. కాబట్టి యీ ప్రపోజల్సును మాత్రం హృదయపూర్వకంగా ఆమోదించలేక పోతున్నామని మనవి చేస్తున్నాను.

ఈ Land revenue collections విషయంలో కూడా రైతులు చాలా కష్ట నష్టాలకు లోనుగావలసి వస్తోంది. తనకున్న భూమి విస్తీర్ణం మెంతో కట్టవలసిన శిస్తు ఎంతో కూడా తెలియని పరిస్థితులు నేడున్నవి. గ్రామోద్యోగుల యిష్టప్రకారమే శిస్తులు చెలించవలసి వస్తున్నది. అదేవిధంగా యీ

సర్‌చార్జినీ కూడా వసూలు చెయ్యడానికి వారికి అధికారం యీయబడింది. 10 వ క్లాజు చాలా విశేష అధికారాలు రెవిన్యూవారికి యిస్తున్నదని నేను మనవి చేస్తున్నాను. యీ బిల్లులో ఆ క్లాజు వుండవలసినటువంటి అవసరంలేదు. లెక్కలు తేల్చకుండా, ఆ రైతుకు యెంత భూముందో చెప్పకుండా, యెంత శిస్తు కట్టాలో తేల్చకుండా, మేము చెప్పవలసిన అవసరం లేదని గ్రామాధికారులు, తతిమ్మా రెవిన్యూ అధికారులు అంటుంటే వారియొక్క మాటకు విలువ యివ్వడానికి, యిష్టం వచ్చినప్పుడు ఎంతైనా surcharge విధించడానికి అధికారం యివ్వటానికి 10 వ క్లాజు పెట్టివున్నారే గానీ నిజంగా యీ సర్‌చార్జిని సక్రమముగా వసూలు చేయడాన్నికి ఉది యే మాత్రం అవసరం లేదు. అందువలన యీ బిల్లులో వున్న direct taxation విధానాన్ని హృదయపూర్వకంగా ఒప్పుకోలేనని చెప్పుతున్నాను.

SRI P. RAMACHARLU:— అధ్యక్ష! ఈ బిల్లును గురించి ఇరుపక్షములవారి వాదము విన్నతర్వాత ఏది యుక్తము ఏదికాదను సంశయావస్థలో పడినాము. నేను చిన్న రైతును. అదనపు పన్నులన్న ఎవ్వరును సహింపరు. వాస్తవమునకు ఆహారధాన్యము పండించు రైతులకు పన్నే ఉండగూడదు. ఆస్ట్రేలియావంటి దేశములలో రైతులు వ్యవసాయము చేయు భూములకు పన్నులేదట. ఇప్పుడుకాకున్న ముందుకైనా, ఆంధ్ర ప్రభుత్వము రైతులమీద పన్ను పూర్తిగా తీసివేయగలదని భావించుచున్నాను. అందుకొరకు ఒక పదియేండ్ల కార్యక్రమమును వారు వేసికొందురని కోరుచున్నాను.

మొదట ఆహారపదార్థములు పండు భూములమీద పన్ను తీసివేసి తర్వాత క్రమక్రమముగా తక్కిన భూములమీద తొలగించదగును. కాని ఇప్పుడు జరుగవలసిన కార్యక్రమమెంతోయున్నది. మన గవర్నమెంటు ఋణముతో పుట్టినది. ఎక్కువ ఋణములు చేసినచో దివాలా గవర్నమెంటు అగును. దానికి తర్వాత అప్పుగూడ ఇయ్యరు. ఇండియా గవర్నమెంటు పంచవర్ష ప్రణాళికకు ఈయదలచిన విరాళము మన ఆర్థిక సౌష్ఠవముమీద నాధారపడియున్నది.

పన్నులు వద్దని, ఏ అభివృద్ధి పనులను వద్దని ప్రజలనలేరు. ప్రజల వాంఛితములు నానాటికి హెచ్చగుచున్నవి. ప్రతి గ్రామమునకు రోడ్డు ఎలెక్ట్రిసిటి, బడి, ఆస్పత్రి యివన్నియు కావలెను. కాని ధనములేనిదే ఈ పనులు సాగవు. కావున మనము యిన్నియు గవర్నమెంటును కోరినప్పుడు గవర్నమెంటు కోరిన ధనమును మనమియ్యకతప్పదు.

పూర్వమున యిక్ష్వాకుల కాలమునుండి మనరాజులు రైతు పండించు ధాన్యములో ఆరింట ఒక భాగమును పన్నుక్రింద వసూలు చేయుచుండిరి.

బ్రిటీషు గవర్నమెంటు అది తీసివేసి నగదుగా పన్ను చెల్లించు శాసనము చేసినది. పంటల ఖరీదు చాల తక్కువగానున్నప్పుడు ఈ పన్నును రొక్కముగా చెల్లింపలేక ప్రజలు బాధపడిరి.

ఇప్పుడు పంటలకు మంచి ధరలేవున్నవి. ఒకప్పుడు వేరుశెనగ మణుగు ఎనిమిదణాలు అమ్మినది. ఇప్పుడు మూడు నాలుగు రూపాయల వరకువున్నది. ఆ విధగమునే మూడు రూపాయలకు ధాన్యపు బస్తా ఉన్న రోజులు పోయి నేడు పది పండ్రెండువరకు వచ్చినవి. కాని ఆ దామాషాలో పన్ను హెచ్చలేదు. బ్రిటీషువారు ముప్పదివీండ్లకొకసారి రీసెటిల్మెంటుచేసి రూపాయకు మూడణాలవంతున పన్ను హెచ్చుచేయుచుండిరి. ఇప్పుడది లేదు.

అంతేకాక రెవిన్యూ మంత్రిగారు అదనపు పన్ను ఈ ఏడాదికి మాత్రమే నవి అనుచున్నారు. అట్లని బిల్లులోనేవున్నది. ఈ మాత్రము మనము సహకరించకున్నయెడల పనులుసాగవు. ప్రభుత్వము ఏమియుచేయలేకపోవును. కావున ఈ బిల్లును అందరును ఆమోదింపవేడుచున్నాను.

SRI G. BAPAIAH:— అధ్యక్ష! నేను నా నియోజకవర్గపు ప్రజలయొక్క సమ్మతంతో యీ బిల్లును యథాతథంగా బలపరుస్తున్నాను. వారు నాకీసమాచారం చెప్పేటప్పుడు ఇంకాకొన్ని విషయములుకూడా ప్రభుత్వానికి తెలియపరచవలసినదిగా నేను కోరినాను. "బీదలు, భాగ్యవంతులనే విచక్షణ మీరేంపెట్టుకోనవుసరంలేదు. పన్నుకట్టనివాడు దివాణాకు దొంగ అవుతాడు. కనుక మా భాగం మేము చెల్లించవలసిందే. మా ప్రభుత్వాన్ని మేము పోషించుకోవాల్సిందే. మేము నిర్మించుకొన్న ప్రభుత్వం గనుక దానికి డబ్బు అవసరం, అందుకనే మేము ప్రకాశం ప్రభుత్వం పన్నులు తీసివేస్తామనంటే యేదో దివాలా తీస్తుంది ప్రభుత్వం అని చెప్పి మిమ్ములను పంపించడం జరిగింది. కనుక మీరు దయచేసి మేము చెల్లించగలంతవరకుపన్నువేసి అడబ్బునుమాత్రంమాకు సద్వినియోగపరచవలసిందని" నాకు instructions యిచ్చారు. మాకు మేము నిర్మించుకొన్నప్పటికీ యీ ప్రభుత్వంలో మా కోరికప్రకారం పనులు జరగడంలేదని కూడా కొంత బాధవున్నది. ప్రభుత్వానికి మేమేదైనా అర్జీలు యిచ్చుకొన్నప్పటికీ 3 సంవత్సరాలకుగూడా అవును, కాదు అని endorsement రావటంలేదు. కాబట్టి ప్రజలు పంపుకొనే దరఖాస్తులకు వెనువెంటనే సమాధానాలు వచ్చేటట్లు చేయవలెనని కోరుతున్నాను.

దేశంలో లంచగొండితనము విపరీతంగా పెరిగిపోతున్నది. ఉదా॥ సబురిజిస్ట్రారు ఆఫీసులో మామూళ్లు చెల్లించుకుంటేనేగాని ఏ విధమైన రిజిస్టర్లు కావడము లేదు. 4 వేల రూపాలయకుకొన్నా రెండువేల రూపాయలకు తగ్గించుకుని మామూళ్లు ఇస్తే రిజిష్టరు చేస్తున్నారు. మేము stamp లు తగ్గించుకొని ఆయనకు మామూళ్లు ఇచ్చి ఏదోవిధముగా మా

documents ను register చేయించుకుంటున్నాము. Ritfees ను ఇస్తున్నారు కనుక అక్కడ పన్నులు మేము పెంచమంటే పెంచుతాముగా అని అంటున్నారు. కాని అవి సబురిజిస్ట్రారు గారికి పోకుండా ప్రభుత్వానికి పొయే మార్గము చూడవలసిందని, మాచేత నిర్మింపబడినటువంటి ప్రభుత్వము చక్కగా ఉండాలని మేము ఆశిస్తున్నాము. ప్రజలు కాంగ్రెసు వారిని 140 మందిని ఎన్నుకొని ఇక్కడకు పంపించారు. మేమంతాకూడా కాంగ్రెసుపార్టీకి బద్ధులై ఉండాలని కూడా ఆజ్ఞాపనవున్నది. నేనుకూడా కాంగ్రెసుపార్టీకి బద్ధుడనై, నన్ను ఎన్నుకొన్న వోటర్ల కోరికలను చెల్లించగలందులకై ప్రభుత్వము న్యాయసమ్మతంగా, చట్టసమ్మతంగా వ్యవహరించడానికి తగినంత కృషిచేయాలని విన్నవిస్తూ ఇందులో నేను భాగస్వామిని గనుక ఈ బిల్లును గట్టిగా బలపరస్తూ విరమిస్తున్నాను.

SRI K. SUBBA RAO:— .అధ్యక్ష, రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సర్‌చార్జి బిల్లును నేను సంపూర్ణముగా ఆమోదిస్తూ బలపరుస్తున్నాను. ఈ విషయం కొంతమందికి ఆశ్చర్యకరంగా వుండవచ్చును. పన్నులు తీసివేయమంటే దేశంలో సంతోషపడేవారు ఎవరూ లేరు. బీదవాడి పేరుచెప్పి పన్నులు తీసివేస్తామంటే ప్రజలంతా వారిపరంగానే వుంటారనే భావం ఒకటి దేశంలో ఏర్పడింది. కాని, ఏ రైతు అయినా కూడా వారి మర్యాదకు లోటు రాకుండా ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తున్నాడా అంటే, పన్నులేనివాడు ప్రభుత్వములో పనికిరాడని ప్రతి రైతూ భావిస్తుంటాడు. అంతకంటే ఎక్కువగా ఈ పన్నుల చరిత్ర చాలా గొప్పది. దీనిని మనము ప్రతి దినము చూస్తూ పోతే 18 పర్వముల భారతమంత అవుతుంది. ఈ భారతంలో ప్రత్యక్ష పన్నులు, పరోక్షపు పన్నులు అని వున్నాయి. పరోక్షపు పన్నులలో ఎప్పటికప్పుడు తాత్కాలికంగా లాభము పొందే వీళ్లు వున్నాయి. సర్వసాధారణముగా ప్రజలు యావన్మందీకూడా ప్రభుత్వానికి అంకితమైనపుడు, ప్రభుత్వం యొక్క బాగోగులను గమనిస్తూ, ప్రభుత్వాన్ని ప్రజాహితంగా ప్రజలయొక్క యోగక్షేమములకు, ప్రజలయొక్క అభివృద్ధికిగాను వారుకూడా కొంత భాగదారులుగా వుండాలనే నమ్మికతోనే వున్నారు. బాపయ్యగారు చెప్పినట్లు నేనుకూడా ధైర్యంగా చెబుతున్నాను, ప్రతిచోటకూడా మేము 10 రూపాయలపన్ను తీసివేయడం న్యాయమా అనిఅడిగితే, అదిమంచిదికాదు, దానినిమీరంతా ఒప్పుకోవలసిన పనిలేదు. ఈ 10 రూపాయలు మరల రైతుకు ఏవిధముగా అయినా ఖర్చు పెట్టేదానికిగాను ప్రత్యేకించినట్లయితే చాలా సంతోషంగా వుంటుందని చెప్పినవారే ఎక్కువమంది కనపడ్డారుగాని, ప్రభుత్వంవారు పన్ను తీసివేస్తాము అంటే సంతోషపడుతున్నామని చెప్పేవారు ఎవరూ కనిపించడము లేదు. ఇప్పుడు ప్రతిపక్షంవారుకూడా ఈ పన్నుల సిద్ధాంతాన్ని ఒప్పుకున్నారుకాని, పెద్దవారిమీద పన్ను వేయాలని చెబుతున్నారు. పెద్దవారిమీదనే పన్ను వేయడం అనే సిద్ధాంతం ప్రభుత్వంలో లేదు. అందరుకూడా సమాన భాగస్వాములే. చేసేవారికి చేసినంత, అనుభవించే

వారికి అనుభవించినంత, కావలసినవారికి కావలసినంత, ఆ విధముగా 100 రూపాయలు ఖర్చు పెట్టేవాడు ఒక వ్యాపారం చేస్తే 100 రూపాయలు సేల్సు టాక్సు కట్టుతున్నాడు. 10 రూపాయలు ఖర్చుపెట్టేవాడు 10 రూపాయలు కట్టుతున్నాడు. 100 రూపాయలు ఖర్చు పెట్టేవాడు 10 రూపాయలకు సేల్సుటాక్సు కట్టడంలేదు. ఇంకా లెక్కలనుబట్టి చూచినట్లయితే 1 నుంచి 10, 10 నుంచి 20 వరకు సర్‌చార్జి $2\frac{1}{8}$ లక్షలమంది మాత్రమే ఇవ్వబోతున్నారు. ఇంకా $5\frac{1}{2}$ లక్షలమంది $14\frac{1}{2}$ లక్షల రూపాయలు 1 నుంచి 100 వరకు, 100 నుంచి 500 వరకు కట్టేవాళ్లు, 20 వేలమంది, $6\frac{1}{2}$ లక్షల వరకు కట్టేవాళ్లు వున్నారు. వీరందరికీకాక, 630 మంది మాత్రమే 2 లక్షల 25 వేల రూపాయలు ఇవ్వబోతున్నారు. ఇవన్నీ కలిపి నాకు తెలిసిన లెక్క ప్రకారం చూస్తే 11 లక్షల మంది మేము యిచ్చే పన్నును తగ్గించమని చెబుతున్నారు. 10 రూపాయలు కట్టేవారు 10 అణాలు యిస్తే, వారివద్దనుంచి దానిని ఎందుకు వసూలు చేస్తున్నామో మీరంతా ఆలోచించాలి. ఆంధ్ర రాష్ట్రము వచ్చిన తరువాత ఆంధ్ర ప్రజల సుఖోన్నతి, సుఖసౌభాగ్యానికి కావలసినటువంటి కార్యక్రమము వేయడానికి 10 అణాలు నేను ఏ రైతు దగ్గర తీసుకుంటానో వారికి 10 రూపాయలకు పైగా మళ్ళీ ఆ గ్రామానికి యిచ్చేదానికి, ఆ రైతుకే కావలసినటువంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి యిస్తున్నారుగాని, లేక ఆ 10 అణాలు తీసుకొని వేరేదానికి ఖర్చు పెట్టాలన్నది, లేదు! అంతా కూడా ఏ ప్రభుత్వం అయినా, ఏ ప్రజా ప్రభుత్వం అయినా, మల్లె చెట్టుకు నీరు పోస్తే పూలు పూసినప్పుడు వాటిని సర్వ ప్రజలకు పంచిపెట్టే విధానముచేత, ఏ చెట్టుకు ఎంత నీరు కావలయునో అంత నీరు పోసి వారల దగ్గర అంత సేకరించాలని, 10 మందికి ఖర్చు పెట్టే విధానంలో వున్నది. ఇది రాజ్య సిద్ధాంతము. ఇందులో 10 రూపాయల లోపువాళ్ళను విడిచిపెట్టడం అంటే అది ధర్మము కాదు. అట్లా చేస్తే మేము వారిని ఉద్ధరించినట్లు అవుతాము అనేది ఒకటి వున్నది. నేనూ కరణాన్నే, నాకు లెక్కలు బాగా తెలుసు. 10 రూపాయలు శిస్తు చెల్లించే వారే మొట్టమొదటగా సర్కారు రుసుము చెల్లిస్తారు. పెద్దమనుష్యులు అయినటువంటి పెద్దలే ఇంకా కొంత కాలము ఆగి యిద్దాములే అని వాయిదాలు వేస్తూఉంటారు. కాబట్టి చిన్న రైతులకు 10 రూపాయలలోపు వుండేవారికి 10 అణాలు వేస్తాము. పైన వుండేవారికి పైన వేస్తాము అయినా యిది తాత్కాలికమే అని చెప్పారు కనుక, ఈ తాత్కాలికమైన బిల్లును అందరూ సమర్థించాలని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

SRI K. PUNNIAH:— అధ్యక్షా! మన రెవిన్యూ మంత్రి గారు ప్రతిపాదించినటువంటి ఈ బిల్లును నేను సంపూర్ణముగా బలపరుస్తున్నాను. Socialistic Pattern of Society కావాలని కోరినటువంటి ప్రతిపక్ష సభ్యులు ఎందుకు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారో నాకు అర్థముకావడములేదు. వారు అసలు Socialistic Pattern of Society కావాలంటున్నారా? లేదా?

అనిఇప్పుడు సందేహపడవలసివస్తుంది. మన అందరికంటే ముందు రెవిన్యూ మంత్రిగారు ఈ బిల్లును ప్రతిపాదించడము నిజముగా సోషలిస్టు సమాజ నిర్మాణానికి దోహదము మాత్రమేకాకుండా అప్పుడే ప్రాతిపదికకూడా వేస్తున్నాము అన్నమాట. కనుక ఈ విషయంలో ప్రతి పక్ష సభ్యులుకూడా గట్టి పట్టుదల పట్టకుండా ఈ బిల్లును సమర్థించమని నేను కోరుతున్నాను.

ఇక ఈ 4వ clause లో ఉన్న విషయముచూస్తే రెవిన్యూ ఇనస్పెక్టర్లకు అల్లరులు చేసేందుకు ఎక్కువగా అవకాశము యిస్తున్నది. అందుచేత యీ విషయమును ప్రభుత్వమువారు ఆలోచించి ఇటువంటి అల్లరులకు కారణ భూతంగా లేనటువంటి పద్ధతిలో rules, regulations లో సరియైనఅవకాశాలుయివ్వాలని మాత్రము నేను కోరుతూ, ఈ బిల్లును సంహర్షముగా బలపరుస్తున్నాను.

SRI E. NAGAYYA:— అధ్యక్షా! మన ప్రభుత్వమువారు ప్రతిపాదించిన బిల్లు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టినట్లుగా కనబడుతున్నది. కాని విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలవారిని దృష్టిలోపెట్టుకొని ఈ సర్‌చార్జి బిల్లు ప్రవేశపెట్టినట్లుగా కన్పించడములేదు.

విశాఖపట్టణములో 50 ఎకరాల భూమిఉండే ఆసామికి దానివల్ల గ్రాసము వెళ్లక, ఏ కంపెనీలలోనయినా కూలి పని చేసుకొని బ్రతుకవలసిన పరిస్థితులలో రూపాయికి 2 అణాలు చొప్పున యీ సర్‌చార్జి వేసినట్లయితే వారి గతి ఏమికావాలో నాకు అర్థము కాకుండాఉన్నది. ఆ రెండు జిల్లాలలో 100 కి 75 వంతులు ఆన్నిమెరక భూములే. పూర్వం ఎప్పుడో విజయనగరం ఎస్టేటు వారువేసిన ఒక ఎకరము భూములకు రేట్లను ప్రభుత్వమువారు తగ్గిస్తామని చెప్పి, ఇప్పుడు $2\frac{1}{2}$ రూపాయలు వసూలు చేస్తున్నారు. ఒక ఎకరం భూమి మీదవచ్చేది 10 రూపాయలు అయితేదాంట్లోవారు ఎడ్లు ఏమికొనుక్కుంటారు, భార్య, బిడ్డలకు గుడ్డలు ఏమి కొనుక్కుంటారు, పెండ్లిళ్లు ఏమి చేస్తారు?

అంతేకాకుండా ఇప్పుడు గవర్నమెంటువారు ప్రతిపాదించిన బిల్లు చాలా బాగానే వున్నది. పన్ను వేయవలసిన అవసరము లేకుండాలేదు. పన్ను అవసరమే. గవర్నమెంటును నిలబెట్టుకోవలసిందే. అయితే ఏ ప్రాంతములో యీ surcharge విధించాలి, ఏ ప్రాంతములో విధించకూడదు అనే విచక్షణ లేకుండావేసినదానికి మాత్రము నేను చాలా విచారిస్తున్నాను. ఇప్పుడు యీ బీద రైతులమీద పన్నులు అధికంగా వున్నవి గాని గవర్నమెంటుకు వచ్చే కొన్ని రాబడులు లేకుండా చేశారు. పూర్వము మహాత్మా గాంధీ గారు వుండే రోజులలో ఉప్పు సత్యాగ్రహము చేశారు. ఎందుకు చేశారు? రెండు మణుగుల ఐస్తాకు రూ 2-8-0 లు duty ఉండేది. దానికి యింక ఏదో ఒక tax 0-8-0 వేసి, మొత్తము మూడు రూపాయలు అయ్యేది. అణాకు

శేరు ఉప్పు కొనుక్కోవడం కష్టమవుతుందని, కానికే అమ్మాలనే ఉద్దేశంతో ఆ tax abolish చేశారు. అది abolish చేసిన తరువాత యిప్పుడు దాని వల్ల benefit అయ్యేవారు, 5 వందలు, 6 వందలు కలిగి ఒక Capital చేతిలో వుంటున్నది. ఈ రోజున రెండు మణుగుల ఖరీదు రూ 7-8-0. ఉన్నది. కనుక చిన్నరైతులమీద taxation వెయ్యడం పెద్ద capitalists కు taxation లేకుండా చెయ్యడం ఎంత మాత్రము భావ్యంగాలేదని నేను మనవి చేస్తున్నాను.

SRI SHEIK MOULA SAHEB:—అధ్యక్షా! ఈనాడు మన రెవిన్యూ మంత్రిగారు ప్రతిపాదించిన surcharge బిల్లును నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. కాని యిప్పటివరకు శాసనసభలో జరిగిన చర్చలలో గౌరవనీయ సభ్యులు నిజంగా ప్రతిదానికి విమర్శించినారే గాని ప్రభుత్వము యిప్పటివరకు చేసినటువంటి అభివృద్ధి ప్రణాళికను గురించి ఒకసారైనా వారు అభినందించలేదని నాకు విచారకరంగా వున్నది. ఉమ్మడి రాష్ట్రంలో వున్నప్పుడు మనకు యీ లోటు వున్నదని గ్రహించే, యీ లోటును భర్తీ చేసుకొని ఆంధ్ర రాష్ట్రము యొక్క అభివృద్ధిని త్వరలో చూడగలమని, భావికర్తవ్యమును మనము ప్రపంచానికి చాటిస్తామని చెప్పిన మహాశయులే ఈనాడు దీనికి అటంకంగా వీర్పడినారు. దేశంలో వున్నటువంటి ప్రభుత్వాలు అన్నికూడా మనలను ధాన్యం తూర్చారుపట్టినట్టు పడుతూంటే లజ్జ అయినా కలుకదేమోనని విచారకరంగా వున్నది. లోటు తీర్చడానికి యిది ఒక పెద్ద విషయం కాదు. దీనికి ఒక పెద్ద విద్యగాని, డిగ్రీలుగాని అవసరంలేదు. ఈ దేశములో యీలోటు అనేది ఉన్నది, యీ revenue లోటు ఒక సంవత్సరంలో తీరి, యిక ప్రతి సంవత్సరం 4 కోట్లు రూపాయలు అధనంగా వస్తుందని నిరూపించి, ఆంధ్ర రాష్ట్రముయొక్క భవిష్యత్తు ఏ రకంగావుంటుంది అని మనము ఒకసారి ప్రపంచానికి చాటించవలసిందని నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అయితే యింకొక చిన్న మనవికూడా వున్నది. ఇప్పుడు బీద రైతులమీద, వెనుకబడిన ప్రాంతాలలో వున్న రైతులమీద, నిస్సారమైనటువంటి భూములమీద, ఏ నీటి అభివృద్ధి పనులు లేనటువంటి ప్రాంతాలపై హెచ్చు పన్నులు పడేది నిజమే. కాని ఏ ప్రభుత్వమైనా ఏ తప్పయినాచేసినప్పుడు ఒకే పర్యాయము ముందుగానే దాన్ని దిద్దుకోలేదు. ఈ శిస్తులు వేయడంలో, ముందు ఏనాడో వందలాది సంవత్సరములక్రిందట ధాన్యమునకు ధరలు తక్కువగావున్నప్పుడు అక్కడ సారవంతమైన భూములు వున్నప్పటికీ, అన్ని విధాల నీటి సౌకర్యాలు వున్నప్పటికి ఆ కాలంలో వున్న ధరలనుబట్టి అప్పుడు settlement వారు ఏదో ఒక భూమితరం, శిస్తు, తీరువా, భూమిపన్ను కలిపి నిర్ణయించారు. నిజంగా యీనాడు అటువంటి సారవంతమైన మాగాణి భూములలో విధించినటువంటి శిస్తు చూస్తే, ఎకరం ఒకటింటికి అరు రూపాయల చిల్లర చొప్పున వున్నది. వాటిమీద వేయవలసినటువంటిది వేయకుండా అవి అట్లనే కప్పబడి

వున్నవి. కాని దరిమిలా కొన్నికొన్ని జిల్లాలలో అప్పుడు వున్న విపరీతమైనటువంటి పరిస్థితులలో ధరలు పెరిగిపోవడంవల్ల అప్పుడు వున్నటువంటి Settlement Officers అనాటి ధరలనుబట్టి యీ పన్నులు నిర్ణయించడం జరిగింది. అది చూస్తే, నిజంగా ఎందుకూ పనికిమాలినటువంటి, పశువులకు మేతకూడ పెరగనటువంటి బీడు ప్రదేశాలకు మాగాణి భూములకంటె హెచ్చు తరము శిస్తు పడ్డదని మన ప్రభుత్వం ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. ఏనాడో ఇప్పుడు తీసుకువచ్చిన పన్నులన్నీ వేయవలసిందే. పన్నులు వేయకుండా ప్రభుత్వము యెట్లా నడుస్తుంది? అయితే ఎన్నికలలో మాత్రము ఏ శాసనసభ్యుడు కూడ మేము పన్నులు తీసివేస్తామని గాని, మేము స్వలాభాల ద్వారా ఆస్తులుగాని, భూములుగాని పంచియిస్తామని చెప్పివుండరని నేను అనుకొంటాను. నామటుకు నేను మీకు కావలసినటువంటి నీటి అభివృద్ధులు, మున్ముందు భవిష్యత్తులో ఏనాడూ కలగనటువంటి సౌకర్యాలు చేకూర్చడానికి శాసనసభలో నా శక్తికొలది పాటుపడతానని చెప్పాను. కాబట్టి యీ పన్నుల విషయంలో ప్రజలకు నేను సంతృప్తికరంగా చెప్పగలనని పూర్తిగా విశ్వాసంవున్నది. అందువల్ల యీ land revenue అనేది యిప్పుడు సర్దుబాటు చేయడానికి వ్యవధిలేదు. తరువాత ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు మనము ఇండియా ప్రభుత్వాన్ని అప్పు అడుగవలసియున్నది. అటువంటప్పుడు మనము ఏదో విధంగా యీ లోటును భర్తీచేయక ప్రభుత్వాన్ని నిగ్రహింపజాలనప్పుడు వారు యిచ్చేటటువంటి అప్పు యెట్లు తీరుస్తారనే సందేహం వారికి కూడ కలుగవచ్చు. కనుక అటువంటి సందేహాలు కలుగజేయకుండా మనము యీ లోటును భర్తీ చేసుకొని ఇండియా ప్రభుత్వానికి ధైర్యసాహసములు చేకూర్చి, యింకా మనకు అప్పు యిచ్చే అవకాశాన్నికూడ మనము కలుగజేసుకొనవలసిన విధి వున్నది. మనము ఒక ప్రక్క లోటు లోటు అంటూ, మరో ప్రక్క భాషారాష్ట్రాలు అంటూ యితర సోదరులను కూడా మనలోకి రమ్మని పదేపదే చెప్పతున్నాము. అటువంటప్పుడు, లోటు వున్నటువంటి మనము వచ్చేవారికి కూడా ధైర్య సాహసములు కలుగజేయడానికి యీ surcharge అనేది ఒక పునాది కాబట్టి అందరూ ఏకగ్రీవంగా దీనిని అంగీకరించవలెనని మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా గాని మనలో వున్నటువంటి హృదయాలను మార్చుకోవలసిన అవసరమున్నది. అయితే, ఆంధ్రులకు మొట్టమొదటనుంచి మన తెలివికి తగినట్లు మన వెనుక ఒకరిని నిందించడం అనే ఆచారం అనాదిగా వుంటున్నది. ఇది కొత్తది కాదు. ఇప్పటికైనా గాని యీ ఆచారాలు సర్దుకొని ఐకమత్యంగా పని చేస్తామని మనవి చేస్తున్నాను. ఈ పన్నుల విషయంలో, యీ పన్ను ఒక్క రైతే యెక్కువ భారం వహిస్తున్నారని పదేపదే చెప్పతున్నారు. రైతులు కాదు యిది భరించేది. ఈనాడు నిజానికి రూపాయి కూలి చేసుకొనేవాడు కూడా యీ పన్ను భారంలో భాగస్వామిగా వున్నాడు. ఇప్పుడు sales tax వున్నదనుకోండి. అది యిప్పుడు పడేదంతాకూడ రోజుకు రూపాయ సంపాదించుకొని బజారుకు పోయేవానిమీదే పడుతుంది. వాడే యెక్కువ కొనుగోలు చేస్తున్నాడు. భాగ్య

వంతులు ఎప్పుడూ సంవత్సరం భత్యమూ, రెండు సంవత్సరాల భత్యమూ ఇంట్లో వుంచుకొంటారు. ఇంకా అమ్ముకోడానికి కూడ బజారుకు పంపు తారు. అటువంటి భాగ్యవంతుల మీద యీ sales tax ఎప్పుడూ పడడం లేదు. Sales tax చెల్లించేవాళ్లంతా బీద ప్రజలే. బీద ప్రజల నుంచే ప్రభుత్వానికి యీనాడు ఎక్కువ డబ్బు వస్తుందని మాత్రము నేను చెప్పుచున్నాను. నిజంగా బీదవాడుకూడ ప్రభుత్వానికి యెంతో సహాయంచేస్తు న్నాడు. కాని బీదవాళ్ళే త్యాగము చేయనివ్వండి. బీదవాళ్ళే కష్టాలకు ఓర్చు కొని ముందుకు రానివ్వండి. అప్పుడైనా, యిక ముందైనా సారవంతమైన భూములుగల భాగ్యవంతులు తమ హృదయాలు మార్చుకొని ముందుకు వస్తారని ఆశిస్తున్నాను. ఇప్పుడు కొన్నిచోట్ల పనికిమాలిన మెట్టభూములకు ఎకరానికి 15 రూపాయల చొప్పున తరముశిస్తు, భూమిశిస్తు ఉంటూంటే దీనికి ఈనాడు betterment tax వేశాము. ఇది జమీందారీ విధానంలో కంటె జాస్తీగావున్నది. అయినప్పటికీ మనము అంతకంటె యెక్కువ మేలుచేస్తే దేశము ఇంకా బాగుపడుతుంది. ఆ విధంగానైనా వాళ్ళ హృదయాలు మార్చు కొంటారని ఆశిస్తున్నాము. కనుక యీ సారవంతమైన మాగాణి భూములకు ఎకరానికి యెంత వేయాలి అనేది కూడ ప్రభుత్వము ఒకసారి దృష్టిలో పెట్టు కోవాలి. మెట్టభూములపైన వేసేదానికంటె రెండింతలు వాటిపైన వేయాలి. రెండవది కొద్ది వర్షము వచ్చినప్పటికినీ స్వల్ప ఖరీదుతో ఎక్కువ ఆదాయం ఇచ్చేటటువంటి భూములు కొన్ని వున్నాయి. అవి నల్లరేగడి భూములు. ఆ భూములలో యీనాడు ఎక్కువ ఆదాయాన్ని యిచ్చేటటువంటి పంటలు పండుతున్నాయి. అటువంటప్పుడు వాటితో సమానంగా పనికిమాలిన మెట్టకు కూడ యీనాడు శిస్తు నిర్ణయించారు. అటువంటి భూములకు ఎన్ని రెట్లు శిస్తు పెరగాలో చూడండి. ఇటువంటి భూమి రాష్ట్రం మొత్తంమీద సగం భాగం వున్నది. ఈ సగం భూమిమీద శిస్తు పెంచినట్లైతే, యిప్పుడు వచ్చే land revenue నాలుగు కోట్లు గాక, ఇంక అంత అనగా ఎనిమిది కోట్ల రూపాయలు వస్తుంది. సంవత్సరంలో యీ లోటుఅంతా తీరి, రెండవ సంవ త్సరం నాలుగు కోట్లు land revenue వల్ల అదనంగా చేకూరుతుందని నేను గంటాపథంగా చెప్పుతున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు అధ్యక్షుల వారికి నా హృదయపూర్వక వందనములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

MR. SPEAKER:—The House will now rise and meet at 1 p.m. to-morrow.

The House then adjourned.

APPENDIX.

Vide Starred Question No 341 *at page* 38

List of the names of places referred to in the answer to clause (*c*) of Starred Question No 476, dated 25th December 1955 by Sri N. C. Seshadri, M L A.

1. Tirupathi.
2. Chandraguri
3. Tiruttani.
4. Kalahasti.
5. Somapalayam
6. Visakhapatnam.
7. Simhachalam.
8. Vijayawada.
9. Nagarjunakonda.
10. Amaravathi.
11. Ettipotala Waterfalls.
12. Srisailam.
13. Mahanandi.
14. Ahobilam.
15. Lepakshi.
16. Penukonda.